
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

సంపుటి [illegible] | సంచిక 103
బుధవారం | 7 ఫిబ్రవరి 2018 | విజయవాడ | పేజీలు 12+12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, మాఘ మాసం, బహుళ పక్ష తిథి : సప్తమి మ.12.33, స్వాతి మ.3.56, వర్జ్యం రా.9.52 నుంచి 11.33 వరకు, రాహుకాలం: మ.12.00 నుంచి 1.30 వరకు; దుర్ముహూర్తం: ఉ.13.36 నుంచి 12.24 వరకు, సూర్యోదయం : ఉ.6.50 గం; సూర్యాస్తమయం: సా. 6.10 గం.

కుప్పకూలిన ప్రపంచ స్టాక్ మార్కెట్లు



1200 పాయింట్లకు పైగా పడిపోయి కాస్త రికవరీ అయిన సెన్సెక్స్

- రూ. 3 లక్షల కోట్లు నష్టపోయిన బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాప్
- అమెరికా మార్కెట్లో బ్లడ్ బాత్
- నిద్రలేని రాత్రులను మిగిల్చిన డౌజోన్స్
- రూ. 7.32 లక్షల కోట్లను నష్టపోయిన టాప్ 500 బిలియనీర్లు
- వారెన్ బఫెట్ నష్టం రూ. 32 వేల కోట్లు, జుకెర్ బర్గ్ నష్టం రూ. 23 వేల కోట్లు
- మార్కెట్లు మరింతగా నష్టపోతాయంటున్న నిపుణులు
- వరుసగా ఆరో రోజు కొనసాగిన డౌన్ ట్రెండ్



న్యూయార్క్ / ముంబై: గత శుక్రవారం విడుదలైన అమెరికా జాబ్స్‌డేటా మార్కెట్ ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీయగా, ఆ ప్రభావం ప్రపంచ స్టాక్ మార్కెట్లపై పడింది. 2009 తర్వాత అమెరికాలో వేతనాలు వేగంగా పెరిగిపోతున్నాయని, ద్రవ్యోల్బణం పెరిగిపోయే ప్రమాదం ఉందని నివేదికలు రావడంతో నాస్‌డాక్, డౌజోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ ఘోరంగా దిగజారాయి. ఆ ప్రభావం భారత మార్కెట్లపైనా కనిపించింది. సెషన్ ఆరంభంలోనే సెన్సెక్స్ 1200 పాయింట్లకు పైగా పడిపోయింది. ఆపైన కాస్తంత తేరుకున్నా నష్టాలు మాత్రం తప్పలేదు. ఇప్పటికే కేంద్ర బడ్జెట్ ప్రభావంతో బేర్ మంటున్న భారతీయ స్టాక్ మార్కెట్లపై, అమెరికా మార్కెట్ల ప్రతికూల ప్రభావం పడటంతో... ఈ రోజు సెన్సెక్స్, నిఫ్టీలు భారీగా పతనమయ్యాయి. దీంతో మార్కెట్ల నష్టాల పరంపరం ఆరోరోజు కూడా కొనసాగింది. ఒకానొక సమయంలో 1200 పాయింట్లకు పైగా సెన్సెక్స్ పతనమయింది. 2015 ఆగస్టు తర్వాత ఇంట్రాడేలో సెన్సెక్స్ ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. ఆ తర్వాత క్రమంగా వుంజుకున్న మార్కెట్లు చివరకు నష్టాలను తగ్గించుకున్నాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 561 పాయింట్లు నష్టపోయి 34,196 వద్ద స్థిరపడింది. నిఫ్టీ

మిగతా 6లో

ఇండియా - చైనా పోటీ క్షిపణులు



11లో

- అగ్ని-1 విజయవంతం
- స్వదేశీ పరిజ్ఞానంతో భారత్ తయారుచేసిన ఖండాంతర క్షిపణి
- 700 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను చేరుకోగల క్షిపణి
- పోటీ ప్రయోగం చేసిన చైనా
- వాతావరణం ఆవల ఖండాంతర క్షిపణి కూల్చివేసిన చైనా
- క్షిపణిని పంపి రక్షణ క్షిపణి సాయంతో కూల్చివేత



చూస్తామంటే ఇక కుదరదు

- విభజన హామీలపై ఇంకెంత కాలం నాన్చుడు ధోరణి?
- అమీ తుమీ తేల్చుకుని రండి
- బడ్జెట్ సమావేశాలపై ఒత్తిడి పెంచండి
- తెలుగుదేశం ఎంపీలకు చంద్రబాబు దిశా నిర్దేశం
- కేంద్ర మంత్రులతో మాట్లాడాలని ఆదేశాలు

(అమరావతి, సూర్య ప్రతినిధి) : గతంలో తన ఢిల్లీ పర్యటనలో ప్రధాని వద్ద ప్రస్తావించిన సమస్యలతో పాటు బడ్జెట్‌లో ఏపీకి కేటాయి ంపులు లేకపోవటంపై ప్రధానికి వివరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ప్రధాని తమకు సమయం కేటాయించారని రాష్ట్ర తెలుగుదేశం ఎంపీలు ముఖ్యమంత్రి చంద్రబాబు దష్టికి తీసుకెళ్లారు. ఎంపీలంతా ప్రధాని వద్దకు వెళ్లకుండా ఐదుగురు సభ్యుల బందం మాత్రమే వెళ్లి కలవాలని, మిగిలిన వాళ్లు పార్లమెంట్‌లో నిరసన తెలపాలని సీఎం సూచించారు. చేస్తాం, చూస్తామంటే ప్రజలకు సంతప్తి కలగదని, ఆ స్థాయి దాటిపోయిందని సీఎం అభిప్రాయపడ్డారు. హామీలు కాదు కావాల్సింది, చేతలు, స్పష్టమైన కార్యాచరణ కావాలన్న చంద్రబాబు సభ్యులందరూ సభకు

మిగతా 6లో

ఉంటారో... పోతారో
నిర్ణయం మీదే

- విభజన హామీలపై ఎటూ తేల్చని ప్రధాని
- చంద్రబాబుతో తాను మాట్లాడతానని వెల్లడి
- అన్ని విషయాలు పరిష్కరిస్తాం
- ఆందోళన విరమించండి
- సుజనాచౌదరితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ
- ఆందోళన విరమణ అంశం తన చేతుల్లో లేదన్న సుజనా
- ఏపీ విభజన చట్టం హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం: కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ
- ఈఏపీల ద్వారా ప్రత్యేక హోదా లోటును భర్తీ చేస్తాం
- ఈఏపీలకు నాబార్డు నిధులు కేటాయించాలని చంద్రబాబు కోరారు
- అలా చేయాలంటే సమస్య
- ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చిస్తున్నాం: రాజ్యసభలో జైట్లీ
- ఏపీ అంశం సున్నితమైంది
- కేంద్ర మంత్రి మంత్రి అనంతకుమార్ వెల్లడి



(న్యూఢిల్లీ నుంచి సూర్య ప్రతినిధి) : విభజన సమస్యలు పరిష్కరించడంలో కొనసాగుతున్న ఆలస్యంతో పాటు కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కి జరిగిన అన్యాయాన్ని కేంద్రమంత్రి సుజనాచౌదరి ప్రధానమంత్రి నరేంద్రమోడీ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి ప్రధాని స్పందిస్తూ తాను అన్ని విషయాలు సీఎం చంద్రబాబుతో మాట్లాడతానని, ఇప్పటికిప్పుడు ఏమీ చెప్పలేమని అన్నట్లు సమాచారం. దీంతో టీడీపీ. బీజేపీల మధ్య మరింత దూరం పెరిగే

మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

ఇదీ మనీ బిల్లే

కేవీపీ బిల్లు ఆర్థిక బిల్లేనంటూ తిరస్కరించిన రాజ్యసభ

- ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీపై కేవీపీ పెట్టిన బిల్లుపై రాజ్యసభ స్పందన
- గతంలోనే కేవీపీ ప్రత్యేక హోదాపై మనీ బిల్లు అంటూ స్పందన
- కేంద్ర వైఖరిపై కేవీపీ తీవ్ర ఆగ్రహం
- ఇదేం తీరు అని మండిపాటు



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ః ఏపీకి ప్రత్యేక హోదాపై కాంగ్రెస్ సీనియర్‌నేత, రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రరావు ప్రవేశపెట్టిన ప్రైవేటు మెంబర్ బిల్లును ఎలా మనీ బిల్లుగా పేర్కొందో అలా ఇప్పుడు ఏపీకి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీకి చట్టబద్ధత కోరుతూ ఆయన పెట్టిన మరో ప్రైవేటు బిల్లును కూడా మనీ బిల్లుగా రాజ్యసభ పేర్కొంది. ఇలా రాజ్యసభ మనీ బిల్లుగా పేర్కొనడంపై కేవీపీ రామచంద్రరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేంద్ర ఇలా స్పందించడం సరికాదని రాజ్యసభలోనూ ఆయన గళమెత్తారు. ఇదిలావుంటే గతంలో ఏపీలో ప్రత్యేక హోదా అంశం కనుమరుగయ్యే తరుణంలో ప్రైవేటు మెంబర్ బిల్లును రాజ్యసభలో కేవీపీ ప్రవేశపెట్టి రాష్ట్రంలో

మిగతా 6లో

రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేస్తాం

- సీఐఐ సదస్సులో నారా లోకేష్
- రాష్ట్రానికి పెట్టుబడులతో రావాలని వినతి
- పలువురు ప్రారిశ్రామికవేత్తలతో సమావేశాలు



(వెలగపూడి, సూర్య ప్రతినిధి) : సిఐఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ అండ్ పార్టనర్ షిప్ రోడ్ల షోలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఇన్ న్యూయార్క్ సందీప్ చక్రవర్తి, యూఎస్-ఇండియా బిజినెస్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ అమీ హరియాని, సిఐఐ-ఐబిఎఫ్ అండ్ రెసిడెంట్ డైరెక్టర్ జేమ్స్ షాపారియో. పలువురు పారిశ్రామిక వేత్తలు, పలు కంపెనీల సిఈఓలు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరవున ఐటీ సెక్రెటరీ విజయానంద్, ఐటీ సలహాదారు జేపి చౌదరి, ఏపి ఎన్ఆర్టి ప్రెసిడెంట్ రవి వేమూరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత అనేక సమస్యలు ఎదుర్కొన్నామన్నారు. టెక్నాలజీ అనుసంధానంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి అని లక్ష్యంగా పెట్టుకున్నామని, కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తరువాత లక్ష్యాలు పెట్టుకొని పనిచేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ 2022 నాటికి దేశంలో అభివృద్ధి చెందిన మొదటి మూడు రాష్ట్రాల్లో ఒక్కటి గానూ, 2029 దేశంలో నెంబర్ వన్ స్థానంలోనూ, 2050కి ప్రపంచంతోనూ పోటీ పడాలి అని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామని వివరించారు. 15 శాతం వద్ధి సాధించాలని

మిగతా 6లో

అంతే ఇంతే!



న్యాయం కోసం కాంగ్రెస్‌ను గెలిపిస్తాడేమో సార్ !

నిరుద్యోగ భృతిపై నిలదీయండి

- ప్రజా సంకల్పయాత్రలో నిరుద్యోగులకు వైఎస్ జగన్ పిలుపు
- నిరుద్యోగ భృతి కింద ఒకోక్కరికి బాబు రూ. 90 వేలు బకాయిపడ్డారు
- నేనొస్తే రైతన్నలకు వడ్డీ లేని రుణాలు
- ఎలాంటి నాయకుడు కావాలో అలోచించండి
- ఎన్నికలప్పుడు మాత్రమే చంద్రబాబుకు ప్రజలు గుర్తుకు వస్తారు
- రూ. 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి
- సంగంలో జగన్



(సంగం నుంచి సూర్య పొలిటికల్ బ్యూరో ప్రత్యేకే ప్రతినిధి) : నిరుద్యోగులకు ఇస్తామన్న భృతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని నిలదీయాలని రాష్ట్రంలోని యువతను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ కోరారు. చంద్రబాబు ఎక్కడా కనిపించినా మాకివ్వాల్సిన రూ. 90 వేలు ఎప్పుడు ఇస్తావని ప్రశ్నించాలని చెప్పారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలోని సంగం గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. వైఎస్ఆర్ కాంగ్రెస్

మిగతా 6లో

సుప్రీంకోర్టా? చేపల మార్కెట్టా?

- న్యాయవాదులపై సుప్రీం ఆగ్రహం
- లోయ మృతి కేసు విచారణ సందర్భంగా వాదోపవాదాలు
- ఇద్దరు సీనియర్ లాయర్ల మధ్య వాగ్వాదంపై కోర్టు ఆగ్రహం
- కేసు విచారణ 9కి వాయిదా



11లో

మా దేశంలో పరిస్థితి చక్కదిద్దండి



11లో

- మాల్దీవుల్లో ముదిరిన సంక్షోభం
- రెండు వారాలపాటు ఎమర్జెన్సీ
- సుప్రీం న్యాయమూర్తుల అరెస్ట్!
- భారత్ జోక్యం చేసుకోవాలి: మాల్దీవ్స్ మాజీ అధ్యక్షుడు
- రాయబారులను, మిలటరీని పంపాలని వినతి

పొత్తులకింకా సమయం ఉంది


హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణ జేఏసీ చైర్మన్ కోదండరాం మాకు ప్రత్యర్థి కాదని, అలాగే ఆయన కాంగ్రెస్ ఏజెంట్ కాదని ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి ఆర్సీ కుంతియా స్పష్టం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణాలో టీఆర్ఎస్‌తో పోరాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చునన్న ఆయన, పొత్తులకు ఇంకా చాలా సమయం ఉందని చెప్పారు. పొత్తుల గురించి పీసీసీ అధ్యక్షుడు స్పందిస్తారని తెలిపారు. కోదండరాం గొప్ప వ్యక్తి అని, ఆయన అంటే కాంగ్రెస్ పార్టీకి గౌరవం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కోదండరాం పాత్ర ఎంతో కీలకపాత్ర పోషించారాన్నరు. గుజరాత్ మాదిరి అన్ని వర్గాలను కలుపుకుని వెళతామన్న కుంతియా, కేసీఆర్ వ్యతిరేక శక్తులను ఏకం చేస్తామని చెప్పారు. కేసీఆర్ వ్యతిరేక శక్తులతో ఉత్తమ్ మాట్లాడుతున్నారని తెలిపారు. కేసీఆర్‌ను ఓడించేందుకు కాంగ్రెస్‌తో కలిసి రావాలని, త్వరలో నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పాదయాత్రలు చేస్తామని, జూన్ రెండవ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. దానికి కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా హాజరవుతారని చెప్పారు. ఈ వారం టీఆర్ఎస్, టీడీపీ నుంచి పలువురు ముఖ్యులు కాంగ్రెస్‌లో చేరతారని, బీజేపీ నేత నాగం జనార్దన్ రెడ్డిని పార్టీలో చేర్చుకోవద్దని ఎవరూ ఫిర్యాదు చేయలేదని కుంతియా తెలిపారు. స్థానిక నేతలతో మాట్లాడిన తర్వాతనే ఇతర పార్టీ నేతలను చేర్చుకుంటున్నామని చెప్పారు. గల్ఫ్ ఎన్నారైలకు కాంగ్రెస్ భరోసా కల్పిస్తుందని వివరించారు. ఈ నెల 12 నుంచి కాంగ్రెస్ బృందం కువైట్‌లో పర్యటిస్తుందని, గల్ఫ్‌లో క్షమాభిక్ష (ఆమ్నెస్టీ)పథకంలో ముప్పై వేల మంది భారతీయ కార్మికులు దేశానికి రావడానికి ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ బాధ్యత తీసుకుని, బాధిత కార్మికులకు ఫ్రీ టికెట్ లు అందించాలని కోరారు. గల్ఫ్ ఎన్నారైల భాదలు రాష్ట్ర ప్రభుత్వానికి కనబడటం లేదని ఆయన విమర్శించారు. కువైట్‌కు ప్రత్యేక అధికార బృందాన్ని పంపించి, ఎన్నారై పాలసీ ప్రకటించాలని కుంతియా డిమాండ్ చేశారు.

గొలుసుకట్టు చెరువులకు పూర్వవైభవం

- వందేళ్లలో మూడోసారి పొంగిన గణపసముద్రం
- ఘనపురంలో నీటి ఊట
- మూడు దశాబ్దాల తర్వాత అలుగు పారిన గణపసముద్రం
- వలస ప్రాంతంలో కృష్ణా గల గలలు
- పాలమూరు సీనురివర్స్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: దాదాపు మూడు దశాబ్దాల తర్వాత సముద్రం పొంగి పొర్లింది. పెద్ద చెరువులను తెలంగాణ ప్రజలు సముద్రంగా పిలుచుకునే ఆనవాయితీ ఉన్నది.వనపర్తి జిల్లా గణప సముద్రంపొంగి పొర్లుతున్నది.ఈ చెరువు మిగతా చెరువుల వలె పొంగితే వింత కాదు.కానీ వందేళ్ళ లో మూడోసారి మత్తడి దుంకడమే గణపసముద్రం విశేషం.ఇప్పుడు ఫిబ్రవరిలో ఎండాకాలం ముఖద్వారం దగ్గర ఈ అద్భుతం ఆవిష్కృతమైంది. ఘనపురం మండలం పూర్వ పాలమూరు జిల్లాలో కరవు,దుర్భిక్షం,వలసలకు నెలవైన ప్రాంతం.సప్తసముద్రాలున్నా చుక్క నీటిబొట్టుకు ఘనపురం అల్లాడిపోయింది.గత పాలకవర్గాల నిర్లక్ష్యం,అలసత్వం వల్ల గణపసముద్రం పూర్తిగా పూడుకుపోయింది.కల్వకుర్తి ప్రాజెక్టు నుంచి మొదటిసారి ఘనపురం బ్రాంచ్ కెనాల్ కు సాగునీటిని విడుదల చేయడంతో గణపసముద్రం అలుగుపారుతున్నది.మిషన్ కాకతీయ 2 దశ కింద గణప సముద్రం ఫీడర్ చానల్ మరమ్మతులు చేపట్టి, పూడిక తొలగించి దాన్ని పునరుద్ధరించడం వల్ల ఈ విజయం సాధ్యమైంది.కరెంటు, మోటార్లు లేకుండానే క్రష్ణా జలాలు పొలాల్లో ప్రవహిస్తున్నవి. చాలా కాలం తర్వాత, నీటి కోసం చూసి చూసి కళ్ళు కాయలు కాసిన తర్వాత రైతుల కళ్ళ నుంచి మంగళవారం ఆనంద భాష్పాలు రాలినవి.గణపసముద్రం మత్తడి దుంకడం అనే విషయం రైతులు కలలో కూడా ఊహించనిదని రాష్ట్ర ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజనరెడ్డి అన్నారు.కల్వకుర్తి పనులను వేగంగా పూర్తి చేయడానికి రేయింబవళ్ళు కృషి చేస్తూ గణపురం బ్రాంచ్ కెనాల్ కు నీటి విడులపై చొరవ తీసుకున్న ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావుకు నిరంజనరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.గణపసముద్రం చెరువు నిండడంతో ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలసంపద కూడా అనూహ్యంగా పెరిగింది.దీంతో గణపసముద్రం పరిసరాల్లో పాతాళగంగ ఉబికి వస్తున్నది.నీళ్ళు ఊటలా పెల్లుబుకుతున్నవి.నిన్న మొన్నటివరకు దాదవు 600 మీటర్లకు పైగా భూతల్లిని తొలచినా బోర్లలో నీళ్ళు వచ్చేవి కాదు.గణపసముద్రం పరిసర ప్రాంతాలలోని దాదాపు 200 బోర్లు రీ చార్జ్ అయ్యాయి.గణపసముద్రం చెరువు దిగువ భాగాన ఉన్న ప్రాంతాల్లో 10 మీటర్లు తవ్వకుండానే భూగర్భ జల సంపద లభిస్తున్నట్టు గ్రౌండ్ వాటర్ డిపార్ట్ మెంటు అధికారులు తెలియజేశారు.వనపర్తి నియోజకవర్గంలో 2016 2017 లో 74 చెరువులను మిషన్ కాకతీయ మొదటి దశ కింద చేపట్టి కల్వకుర్తి లిఫ్ట్ ద్వారా నింపి 12, 399 ఎకరాలకు సాగునీరందించారు.2017 2018లో 246 చెరువులను మిషన్ కాకతీయ రెండో దశ కింద చేపట్టి 22,539 ఎకరాలకు సాగునీరందించారు.మిషన్ కాకతీయ కార్యక్రమం కారణంగానే చెరువులు నింపడం, చెరువులు నిండిన కారణంగా చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భజల సంపద పెరగడం తో ఘనపురం మండలంలో రైతాంగం ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.వనపర్తిలోని రంగ సముద్రం, గోపాల సముద్రం,శంకరమ్మ సముద్రం, మహబూపాల సముద్రం, రాయసముదర్రం, కృాఎష్ణసముద్రం, వీరసముద్రం వంటి ఏడు సముద్రాలున్నాయి. వీటి పరిధిలో దాదావు 10 వేల ఎకరాలుకు సాగు నీరు అందేది. 600 ఎకరాలకు నీరు అందేలా కృాఎష్ణసముద్రం చెరువును నిర్మించారు. కొత్తకోటలో ఉన్న ఈ చెరువును బీమాలో చేర్చారు. బీమా నుండి వచ్చే నీటిని ముందుగా శంకర సముద్రంలో నింపి తర్వాత కృాఎష్ణసముద్రాన్ని నింవుతారు. దీంతో సంకిరెడ్డిపల్లి, రాయనిపేట గ్రామాలతో పాటు 10 గ్రామాలకు తాగు, సాగు నీరందుతోంది. సప్తసముద్రాల్లో మరొకటి రంగ సముద్రం. ఇది పెబ్బేరు మండలంలోని శ్రీరంగాపూర్లో ఉంది. దీని ఆయకట్టు దాదావు 3000 ఎకరాలకు సాగు నీరు అందించేది. వనపర్తి సంస్థానాదీశుల కాలంలో కొల్లాపూర్ సురభీ వంశస్తులు దీన్ని నిర్మించారు. కాగా ఈ చెరువును బీమాకు లింకు చేయడంతో 20 వేల ఎకరాలకు సాగునీరు, 15 గ్రామాలకు తాగునీరు అందుతోంది. కొత్తకోట మండలంలోని కానాయిపల్లి దగ్గర ఉండే



శంకరసముద్రాన్ని 160 ఏళ్ల కిందట శంకరమ్మ పాలనలో నిర్మించారు. ఈ చెరువు కింద 2,700 ఎకరాల ఆయకట్టు ఉంది. దీన్ని గతంలో జలయజ్ఞంలో భాగంగా బీమా ద్వారా నీరందేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం పనులు పూర్తైతే దాదావు 40 వేల ఎకరాలకు సాగు నీరు అందే అవకాశాలు ఉన్నాయి. ఈ మూడు చెరువులు మినహా ఇస్తే మిగితా నాలుగు సముద్రాలు వాటి ఉనికిని కోల్పోతున్నాయి. వీరసముద్రం, రాయసముదర్రం, మహబూపాల్ సముద్రం, గోపాల్ సముద్రాలు అంతరించిపోయే స్థితిలో ఉన్నాయి. కొత్తకోట మండలం రాయణిపేట గ్రామం పక్కనే రాయసముదర్రాన్ని వనపర్తి సంస్థానాదీశుల కాలంలో నిర్మించారు. ఈ చెరువు ద్వారా 1200 ఎకరాల ఆయకట్టుకు నీరందేది. గతంలో చెరువు నిర్వహణను నిర్లక్ష్యం చేసిన కారణంగా అది పూర్తిగా దెబ్బతిన్నది. మహబూపాల్ సముద్రం చెరువును వనపర్తి రాజు రాజారామేశ్వరరావు వంశీయులు నిర్మించారు. గతంలో 400 ఎకరాలకు నీరందేది. ప్రస్తుతం జూరాల నీటితో చెరువును నింవుతున్నారు. ఈ చెరువును పూర్తి స్థాయిలో నింపితే దాదావు 10 వేల ఎకరాలకు సాగు నీరు అందే అవకాశాలు ఉన్నాయి. పెబ్బేరు మండలంలో వీర సముద్రం చెరువు ఉంది. ఈ చెరువు గతంలో వెయ్యి ఎకరాలకు సాగు నీరందించేది. అయితే నేడు వంద ఎకరాలకూ సాగు నీరందించలేని పరిస్థితిలో ఉంది. పెద్దమందడిలో ఉండే గోపాలసముద్రం వెయ్యి ఎకరాలకు సాగు నీరు అందేది. ఇప్పుడు కాల్వలు పూడుకుపోయి శిఖం అన్యాక్రాంతం అయ్యింది. చెరువు నిండుగా ఉంటే, పొలం పచ్చగా ఉంటుంది. పొలం పచ్చగా ఉంటే బతుకు బంగారుమవుతుంది. తెలంగాణ సర్కార్ అవలంబిస్తున్న పంథా కూడా ఇదే. తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడిన తర్వాత, రాజరికంలో కొనసాగినప్పుడైనా ఇక్కడ చెరువు నీటి మీద ఆధారపడే వ్యవసాయం జరిగేది. మనుషులు, పశుపక్ష్యాదుల తాగునీటి అవసరాలను కూడా ఆ చెరువే తీర్చేది.ఆంధ్రప్రదేశ్ ఏర్పడక ముందు తెలంగాణలో ఉన్న చెరువులు నిండుగా, రైతు గుండెకు ధైర్యంగా ఉండేవి. కానీ ఆ తర్వాత తెలంగాణ చెరువులు సర్వ నాశనం అయినవి. ఒక్క చెరువు బాగుపడితే కొన్ని వందల బతుకులు బాగుపడతాయన్న అనుభవం పూర్వ పాలమూరు జిల్లాలో కన్పిస్తున్నది. ఆ చెరువు మీద ఆధారపడి వ్యవసాయం చేసే రైతన్న బాగుపడతాడు. ఆ చెరువును నమ్ముకున్న రజక, బెస్త, ముదిరాజులకు జీవన బృతికి దొరకుతుంది. పశు పక్ష్యాదులకు నీళ్లు, పంట పొలాలు బీళ్లుగా మారకుండా ఓ ఊరి చెరువు కాపాడుతుంది. ఒక ఊరి నుంచి మరో ఊరికి, ఒక చెరువునుంచి మరో చెరువుకి నీరు ప్రవహించే గొలుసు కట్టు చెరువుల నిర్మాణం కూడా తెలంగాణలో అనాదిగా ఉన్న వ్యవస్థ. ప్రత్యేక రాష్ట్ర సాధన జరుగుతున్న క్రమంలోనే నాటి ఉద్యమ నేత, ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు తెలంగాణకు మణిహారమైన గొలుసుకట్టు చెరువులను అభివృద్ధిపర్చాలని తలపెట్టారు. స్వరాష్ట్రంలో చెరువుల పునరుద్దరణ చేస్తామని ముందుగానే ఆయన ప్రకటించారు. ముఖ్యమంత్రి ఒక విజన్ తో, ధృడ దీక్షా, పట్టుదలతో ముందుకెళుతుండటంతో, ఆ శాఖ మంత్రి హరీష్ రావు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఒక్కొక్క చెరువుకు ప్రాణం పోస్తూ, నడ్డి విరిగిపోయిన తెలంగాణ నీటిపారుదల రంగాన్ని గాడిలో పెడుతున్నారు. ఏడాదికి 25 శాతం చెరువుల చొప్పున మిషన్ కాకతీయ కింద అభివృద్ధిపరుస్తూ, నాలుగేళ్లలో మొత్తం చెరువులకు పూర్వవైభవం తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. గొలుసుకట్టు చెరువులు అంటే మొదటగా గుర్తొచ్చేది వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఉండే సప్తసముద్రాలు. వనపర్తిని కేంద్రంగా చేసుకుని పరిపాలనను సాగించిన సంస్థానాల రాజులు ఈ చెరువులను నిర్మించారు. అంతటి ప్రాముఖ్యతను కలిగి ఉన్న ఈ చెరువులకు గతంలో ఆదరణ కరువైంది. ఈ చెరువులను చూసేవారు లేకపోవడంతో ఆయకట్టు పూర్తిగా బీడు భూములుగా మారింది. తూములుధ్వంసమయ్యాయి.వేలాది ఎకరాలకు నీరు అందించిన ఈసప్తసముద్రాలు గతంలో ఆయకట్టు రైతులకు సిరులు కురిపించేవి. మిషన్ కాకతీయ కార్యక్రమం తో పాటు పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నందున చెరువుల పరిధిలోని ఆయకట్టు రైతులు పంటలకు నీళ్లు అందించే సంకల్పం నేరవేరుతున్నది.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఈ సముద్రాలకు మహర్ధశ వచ్చిందని రైతులు సంబరపడుతున్నారు.

నెరవేరని విభజన హామీలు

సీపీఐ నేత కె. రామకృష్ణ



ప్రకాశం, మేజర్‌న్యూస్: ఇంతవరకూ కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన ఏ ఒక్క విభజన హామీని కూడా నెరవేర్చలేదని, చేతకాని దద్దమ్మలైన ఎంపీల వల్లే కేంద్రం నుండి రాష్ట్రం ఏమి సాధించుకోలేకపోతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. మంగళవారం ఒంగోలులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఐదు కోట్ల ప్రజలు నిరసిస్తున్నారన్నారు. మన ఎంపీలు ఢిల్లీలో గాంధీజీ బొమ్మ ముందు నిలబడి ఫోటోలకు ఫోజులివ్వడానికి తప్ప వారి వల్ల ఒరిగిందేమి లేదంటూ ఆయన మండిపడ్డారు. ప్రజల్లో ఆగ్రహం వచ్చినప్పుడల్లా దానిపై నీళ్లు చల్లటం తప్ప ఇక్కడి నాయకులు మరో పని చేయటం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మరుగుదొడ్లు కట్టుకోమని శ్రీకాకుళం వెళ్లి ధర్నా చేస్తాననటం కాదు దమ్ము ధైర్యం ఉంటే ఢిల్లీ వెళ్లి మోదీ ఇంటి ముందు ధర్నా చేయాలని రామకృష్ణ అన్నారు. రాష్ట్రంలో డబ్బులు లేవంటూనే రెండు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ఎలా ప్రవేశ పెడుతున్నారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అరచేతిలో వైకుంఠం చూపిస్తూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారని, రాష్ట్రానికి ఇద్దరు నాయుడులు అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో మా ఎజెండాకు తగ్గట్లుగా కలిసి వచ్చే పార్టీలతో వామపక్ష పార్టీల పొత్తు ఉంటుందని ఆయన తేల్చిచెప్పారు. బీజేపీ నేత సోము వీర్రాజుకు చంద్రబాబును తిట్టటం తప్ప మరో ఎజెండా లేదని, రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అన్ని వర్గాలు ఒకే తాటిపైకి వస్తున్నాయన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన కోసం ఎనిమిదవ తేదీన చేపట్టబోయే బంద్‌కు అన్ని వర్గాలు మద్దతు ఇస్తున్నాయి, కేంద్రం మెడలు వంచేందుకు రాష్ట్ర ప్రయోజనాల కోసం టీడీపీ కూడా స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనాలని రామకృష్ణ అన్నారు

టీడీపీకి వ్యతిరేకంగా బీజేపీ భారీ ర్యాలీ

గుంటూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి వాస్తవాలు మాట్లాడితే ఎదురుదాడి చేస్తారా, ప్రశ్నిస్తే సహించలేరా, మిత్రధర్మం అంటే ఇదేనా అని టీడీపీని బీజేపీ నాయకులు ప్రశ్నించారు. టీడీపీకి వ్యతిరేకంగా గుంటూరులో బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజుపై టీడీపీ నాయకులు చేసిన విమర్శలను ఖండించారు. టీడీపీ వైఖరికి నిరసగా ప్లకార్డులు ప్రదర్శించారు. ఇదిలావుంటే చంద్రబాబు అవినీతిలో కూరుకుపోయారని వీర్రాజు ఆరోపించడంతో ఆయనపై టీడీపీ నాయకులు ఎదురుదాడికి దిగిన విషయం తెలిసిందే. మా పార్టీ మద్దతుతో ఎమ్మెల్సీగా గెలిచి మమ్మల్నే విమర్శిస్తావా అంటూ ఆందోళనలు చేస్తున్నారు. సీఎం చంద్రబాబుపై విమర్శలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. సోమవారం విజయవాడలోని టీడీపీ జిల్లా కార్యాలయం ఎదురుగా సోము వీర్రాజు ఫ్లెక్సీని మహిళల చేత చెప్పులతో కొట్టించిన అనంతరం దహనం చేశారు. ఇదిలావుంటే తనను ఇబ్బంది పెట్టేందుకు కొన్ని దుష్టశక్తులు పనిచేస్తున్నాయని సోము వీర్రాజు ఆరోపించారు. ఏపీలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చిస్తున్న నిధులన్నీ కేంద్రం ఇచ్చినవేనని, అలాంటప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో ఎందుకు పెట్టడం లేదని ఆయన ప్రశ్నించారు.

ఔదార్యాన్ని చాటుకున్న ఎంపీ కవిత

యువతి వివాహానికి 3 లక్షల ఆర్థికసహాయం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, టీఆర్ఎస్ ఎంపీ కల్వకుంట్ల కవిత తన ఔదార్యాన్ని మరోసారి చాటుకున్నారు. సర్పంచ్ పదవిలో ఉండి ప్రమాదవశాత్తు మృతి చెందిన మోచి బాలరాజు కుటుంబానికి ఆమె అండగా నిలిచారు. పెద్దదిక్కును కోల్పోయిన ఆ కుటుంబానికి ఎంపీ కవిత అన్నీ తానే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. దివంగత సర్పంచ్ కుమార్తె భారతి పెళ్లికి కవిత తనవంతుగా ఆర్థిక సాయంచేశారు. నిజామాబాద్ జిల్లాలోని బినోల గ్రామ టీఆర్ఎస్ సర్పంచ్ మోచి బాలరాజు ప్రమాదవశాత్తు మురికి కాల్వలో పడి 2016, మార్చి 12న మృతి చెందారు. మోచి బాలరాజు అంత్యక్రియలకయిన ఖర్చును భరించిన కవిత, ఆయన కుమార్తె భారతికి నిజామాబాద్ జిల్లాలో ఇరిగేషన్ శాఖలో ఔట్ సోర్సింగ్ కింద జాబ్ ఉద్యోగాన్ని ఇప్పించారు. భారతి వివాహం మార్చి నెలలో ఉండటంతో పెళ్లి ఖర్చుల కోసమని కవిత రూ. 3 లక్షల నగదును అందజేసి మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఎంపీ కవితకు తమ కుటుంబం రుణపడి ఉంటుందని భారతి, ఆమె తల్లి చెప్పారు.

వాగ్వాదానికి దిగిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ

ఎమ్మెల్యేగురంట్ల బుచ్చయ్య చౌదరి , ఎమ్మెల్సీఆదిరెడ్డి అప్పారావు

రాజమహేంద్రవరం,సూర్యబ్యూరో: ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావులు మంగళవారం వాగ్వాదానికి దిగారు. ఒకరి సవాల్‌కు మరొకరు ప్రతి సవాల్ విసురుకున్నారు. అంతేగాక ఒకరినొకరు దూషించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ తన జేబులో ఉన్నారంటూ ఆదిరెడ్డి ప్రచారం చేసుకుంటున్నాడని ఆరోపించారు. అయితేదీనికిస్పందించినఎమ్మెల్సీఆదిరెడిమాట్లాడుతూఅనవసర ప్రచారాలు చేసుకోనే ఖర్మ తనకు లేదన్నారు.

ప్రభుత్వ విద్య పటిష్టతకు టీఆర్ఎస్ సర్కార్ చర్యలు

- త్వరలోనే 1551 ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ
- స్కూల్ ప్రారంభోత్సవం నాటికి విధుల్లో చేరనున్న అధ్యాపకులు
- వర్సిటీల్లో మౌలిక వసతుల కల్పనకు 420 కోట్లు మంజూరు
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : జూన్ 12 పాఠశాలలు ప్రారంభం నాటికి కొత్త టీచర్లు విధుల్లో చేరతారని విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి తెలిపారు. విద్యాశాఖలో ఉన్న ఖాళీల భర్తీ ప్రక్రియను ఇప్పటికే చేపట్టినట్లు చెప్పారు. 8792 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి పరీక్షల షెడ్యూల్ కూడా వచ్చినట్లు, అతి త్వరలోనే పరీక్షల నిర్వహణ జరగనున్నట్లు ఆ వెనువెంటనే ఫలితాలను ప్రకటించనున్నట్లు కడియం శ్రీహరి వెల్లడించారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో గల ఎస్.ఆర్.ఎన్.కె. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ 20వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రభుత్వ విద్యను, యూనివర్సిటీలను పటిష్టం చేస్తుందన్నారు. విశ్వవిద్యాలయాల్లో 1551 అధ్యాపక పోస్టులను భర్తీ చేసేందుకు సీఎం కేసీఆర్ ఇప్పటికే ఆమోదం తెలిపినట్లు చెప్పారు. అదేవిధంగా వర్సిటీల్లో మౌలిక వసతుల కల్పన కోసం 420 కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చడంలో విద్యాశాఖ పాత్ర కీలకమైందని అభిప్రాయపడ్డారు. ఉచిత విద్య అందిస్తే సరిపోదు నాణ్యమైన విద్య అందించాలని భావించి సీఎం కేసీఆర్ గత మూడేళ్లలో రాష్ట్రంలో 540 గురుకులాలు మంజూరు చేశారన్నారు. తెలంగాణ రాకముందు 296 గురుకులాలు ఉంటే ఇప్పుడు అవి ఇప్పుడు 840కి పెరిగాయన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యలో భాగంగా నేడు 5వ తరగతి నుంచి డిగ్రీ వరకు రెసిడెన్షియల్ కాలేజీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం కల్పించిన ఈ వసతులన్నింటినీ అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలకు వెళ్లాలని మంత్రి ఆకాంక్షించారు. విదేశాల్లో విద్యనభ్యసించేందుకు సైతం ప్రభుత్వం రూ. 20 లక్షలను ఇస్తున్నట్లు తెలిపారు. ఎస్.ఆర్.ఎన్.కె. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అభివృద్ధికి రూ. 10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పీజీ బ్లాక్ నిర్మాణం కోసం, అదేవిధంగా కోచింగ్ సెంటర్ ఈ నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గాడితప్పిన తెలంగాణ విద్యావ్యవస్థను సరైన దారిలో పెడుతున్న అనుభవజ్ఞుడైన వ్యక్తి మంత్రి కడియం శ్రీహరి అని కొనియాడారు. 1996లో నాడు సోషల్ వెల్ఫేర్ మంత్రిగా ఉన్నప్పుడు అడగగానే బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌ను మంజూరు చేశారన్నారు. వెనుకబడిన ప్రాంతాల విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం విద్యాసంస్థలను నెలకొల్పుతున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే బాన్సువాడలో మైనారిటీ బాలిక గురుకుల పాఠశాల, కోటగిరిలో మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల, బీర్కూర్‌లో బీసీ రెసిడెన్షియల్ స్కూల్‌ను స్థాపించుకున్నట్లు చెప్పారు. గతంలో మెస్‌చార్జీలు పెంచాలని ధర్నాలు జరిగేవని, ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రతీ గురుకుల విద్యార్థిపై లక్షా 25 వేల రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. అతి తక్కువ సమయంలోనే దేశంలో అత్యధిక రెసిడెన్షియల్ విద్యాలయాలను స్థాపించిన రాష్ట్రంగా తెలంగాణ



దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసించిన వారిలో అత్యధికులు మంచి ఉన్నత స్థానాల్లో ఉన్నారని, కాలేజీ అభ్యున్నతికి వారు కృషి చేయాలన్నారు. ఈ కళాశాల నుండి పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే విద్యార్థులు ముఖ్యంగా గ్రూప్స్, సివిల్స్‌లో పోటీ పడటానికి అవసరమైన కోచింగ్‌ను కళాశాలలోనే ఇవ్వాలని సూచించారు. అందుకయ్యే ఖర్చును తాను వ్యక్తిగతంగా భరిస్తానని మంత్రి పోచారం వెల్లడించారు. ఈకార్యక్రమంలో జెడ్పీ ఛైర్మన్ దఫేదార్ రాజు, జిల్లా కలెక్టర్ యన్. సత్యనారాయణ పాల్గొన్నారు.

బస్సుయాత్ర ద్వారా ప్రజల్లోకి కాంగ్రెస్

- ఫిబ్రవరి నెలఖారు నుంచి బస్సుయాత్ర
- అధిష్టానం గ్రీన్‌సిగ్నల్
- బడ్జెట్ సమావేశాల తరువాత రెండవదశ యాత్ర
- బస్సుయాత్ర ద్వారా క్యాడర్‌లో జోష్ పెరిగే ఛాన్స్




హైదరాబాద్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్‌పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపేందుకు త్వరలోనే రాష్ట్ర వ్యాప్త బస్సుయాత్ర చేపట్టాలని కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయించింది. ఈమేరకు అధిష్టానం కూడా గ్రీన్‌సిగ్నలిచ్చింది. పార్టీ నేతలంతా ఐక్యంగా బస్సుయాత్రలో పాల్గొనేవిధంగా టీ–పీసీసీ నాయకత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. ఈనెలఖారు నుంచి రాష్ట్ర వ్యాప్త బస్సుయాత్ర చేపట్టాలని నిర్ణయించిన టీ–పీసీసీ నాయకత్వం, ఈమేరకు రూట్‌మ్యాప్ సిద్ధం చేసే పనిలో నిమగ్నమయింది. రాష్ట్రంలో రెండు రోజులు పర్యటించి పార్టీ నేతల అభిప్రాయాలు తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి కుంతియా, పార్టీ నేతలంతా బస్సుయాత్రలో పాల్గొనాలని సూచించారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో నైరాశ్యం నెలకొన్నదని, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహన్ని నింపేందుకు బస్సుయాత్ర దోహదపడుతుందని పార్టీ నేతలటున్నారు. రెండుసార్లు అధికారాన్ని కోల్పోయి, నిస్తేజంగా మారిన పార్టీ క్యాడర్‌లో పునరుత్తేజాన్ని నింపేందుకు గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసిన విషయాన్ని ఈసందర్భంగా కాంగ్రెస్‌నేతలు గుర్తు చేస్తున్నారు. వైఎస్ పాదయాత్ర చలువ వల్లే కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వచ్చిందనేది నిర్వివాదాంశమని ఆపార్టీ నేతలు పలుమార్లు బహటంగానే చెప్పుకొచ్చారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించి అధికారంలోకి రావాలంటే, టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాల్సిన అవసరముందని, దానికి పార్టీ నేతలంతా ఐక్యంగా బస్సుయాత్ర చేయాలని నిర్ణయించడం స్వాగతించాల్సిన విషయమని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే మరోసారి తమదే అధికారమని టీఆర్ఎస్ చెబుతున్న తరుణంలో పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపేందుకు బస్సుయాత్ర దోహదపడుతుందంటున్నారు.

రెండు దశలుగా బస్సుయాత్ర : రాష్ట్ర వ్యాప్తంగా రెండు దశలుగా కాంగ్రెస్ నేతలు బస్సుయాత్ర చేయాలని నిర్ణయించారు. తొలుత ఈనెలఖారులో రాష్ట్ర వ్యాప్త బస్సుయాత్ర నిర్వహించి, అనంతరం మార్చిలో జరిగే బడ్జెట్ సమావేశాలకు హాజరుకావాలని భావిస్తున్నారు. బడ్జెట్ సమావేశాల అనంతరం పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలంతా మరోమారు బస్సుయాత్ర చేపట్టాలని భావిస్తున్నారు. బస్సుయాత్ర ద్వారా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలను చుట్టముట్టి, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తూర్పారబట్టాలని నిర్ణయించారు. ప్రధానంగా రైతాంగ సమస్యలను ప్రస్తావించాలని కాంగ్రెస్‌నేతలు భావిస్తున్నారు. మద్దతుధర లభించక రైతులెదుర్కొంటున్న ఇబ్బందులు, రుణమాఫీ వడ్డీని మాఫీ చేశామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నా, వడ్డీ మాఫీ కానీ విషయాన్ని ప్రధానంగా ప్రస్తావించడం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలను ఆకట్టుకోవాలని భావిస్తున్నారు. అలాగే రైతు ఆత్మహత్యలు, ప్రభుత్వ పథకాల్లో జరుగుతున్న అవినీతి, నిరుద్యోగుల సమస్యలు, ఉద్యోగాల భర్తీలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరిని ఎండగట్టాలని నిర్ణయించారు.

ఐక్యంగా ప్రజల్లోకి... : బస్సుయాత్ర ద్వారా నాయకులంతా కలిసి ఐక్యంగా ప్రజల్లోకి వెళ్లాలని టీ–పీసీసీ నాయకత్వం నిర్ణయించింది. తమమధ్యనున్న విభేదాలను పక్కనపెట్టి ఐక్యంగా ప్రజల్లోకి వెళ్లడం ద్వారా క్యాడర్‌లో జోష్ పెంచవచ్చునని, ప్రజలకు తామంతా ఐక్యంగా ఉన్నామన్న సంకేతాలను పంపవచ్చునని భావిస్తున్నారు. 2014 ఎన్నికల్లో పార్టీ నేతల మధ్య సమన్వయలేమి వల్లనే అధికారానికి దూరమైయ్యామని భావిస్తోన్న కాంగ్రెస్ అగ్రనేతలంతా, ఈసారి ఐక్యంగా పనిచేయకపోతే నిండ మునిగిపోతామన్న భావనలో ఉన్నట్లు తెలుస్తోంది. తొలుత ఉత్తమ్ నాయకత్వాన్ని వ్యతిరేకించిన నేతలు సైతం, ఆయన్ని రెండవసారి అధ్యక్షునిగా నియమించిన తరువాత కలిసిపోయేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. బస్సుయాత్రలో పార్టీ నేతలతో పాటు, ప్రజాప్రతినిధులు కూడా విధిగా హాజరయితేనే ప్రయోజనముంటుందని, లేకపోతే అభాసుపాలవుతామని భావిస్తున్న కాంగ్రెస్‌నేతలు, అధికారపార్టీని ధీటుగా ఎదుర్కొనేందుకు ఐక్యతమంత్రాన్ని జపించాలని నిర్ణయించారు.

పార్లమెంట్ వద్ద వైసీపీ ఎంపీల ఆందోళన



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: విభజన చట్టంలోని పెండింగ్ అంశాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా వైసీపీ ఎంపీలు మంగళవారం ఉదయం పార్లమెంట్ గేట్–1 వద్ద ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కావాలంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఏపీకి ప్రత్యేక హోదాతో పాటు పోలవరం ప్రాజెక్ట్, విశాఖకు రైల్వే జోన్ ఏర్పాటు చేయాలంటూ నినాదాలు చేశారు. కడప స్టీల్ ప్లాంట్, దుగరాజపట్నం పోర్టుతో పాటు పోలవరం ప్రాజెక్టును 2019 కల్లా పూర్తి చేయాలంటూ డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి, లోక్‌సభ ఎంపీలు మిథున్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, వరప్రసాద్, వైఎస్ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. అంతకు ముందు ఢిల్లీలోని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి నివాసంలో వైసీపీ ఎంపీలు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఏపీ విభజన చట్టంలోని హామీల అమలుపై కేంద్రంపై ఒత్తిడి తెచ్చేవ్యూహంపై చర్చించినట్లు తెలుస్తోంది. మరోవైపు లోక్‌సభలో ఎంపీ వైవీ సుబ్బారెడ్డి వాయిదా తీర్మానం నోటీసు ఇవ్వగా, రాజ్యసభలో ఎంపీ విజయసాయి రెడ్డి కాలింగ్ అటెన్షన్ నోటీసులు ఇచ్చారు.

భార్య ఆరోగ్యం కోసమే చిన్నారి బలి!

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: నగరంలోని ఉప్పల్ చిలుకానగర్‌లో కలకలం రేపిన చిన్నారి నరబలి కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. ఇంటి యజమాని క్యాబ్ డ్రైవర్ రాజశేఖరే ప్రధాన నిందితుడని పోలీసులు తెలిపారు. భార్య శ్రీలత ఆరోగ్యం మెరుగ పడటం కోసమే ఓ పాపను తీసుకొచ్చి బలిచ్చినట్లు సమాచారం. కరీంనగర్‌లోని ఓ తండా నుండి పాపను తీసుకొచ్చినట్లు పోలీసుల విచారణలో ప్రధాన నిందితుడు రాజశేఖర్ వెల్లడించాడు. పూర్తి విచారణ అనంతరం అరెస్టయిన అయిదుగురు నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

అసలేం జరిగిందంటే.. : ఉప్పల్ సర్కిల్ చిలుకానగర్ డివిజన్ లో నివసించే రాజశేఖర్ (35) క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. గత గురువారం ఉదయం ఆయన అత్త బాలలక్ష్మి ఉతికిన బట్టలు ఆరేసేందుకు డాబాపైకి వెళ్లగా ఓ చిన్నారి తల కనబడటంతో వచ్చి కుటుంబీకులకు చెప్పారు. డాబాపైకి వెళ్లి చూసిన రాజశేఖర్ ఉప్పల్ పోలీసులకు సమాచారమిచ్చారు. కేసు నమోదు చేసిన పోలీసులు రాజశేఖర్ చెబుతున్న విషయాలపై అనుమానం రావడంతో అదుపులోకి తీసుకొని విచారించగా నరబలి విషయం బయటపడింది. స్థానికంగా ఉంటున్న మెకానిక్ నరహరి ఇంటిలో క్షుద్ర పూజలు జరిగినట్లు గుర్తించారు. ఈ కేసులో రాజశేఖర్‌తో పాటు నరహరి, అతని కుమారుడు రంజిత్, పూజారి, పాపను విక్రయించిన బ్రోకర్ ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రాజశేఖర్ భార్య శ్రీలత ఆరోగ్యం మెరుగు పడేందుకు గ్రహణ సమయంలో పూజలు చేసి చిన్నారిని బలిచ్చినట్లు పోలీసులు భావిస్తున్నారు. చిన్నారి తల దొరికినా.. మృతదేహం (మొండెం) మాత్రం ఇంకా లభించలేదు.

విద్యార్థుల దీక్షకు ఉత్తమ్ సంఘీభావం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ స్టడీ సర్కిల్ వద్ద దీక్షలు చేస్తున్న విద్యార్థులకు టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సంఘీభావాన్ని ప్రకటించారు. స్టడీ సర్కిళ్ల వద్ద దీక్ష చేస్తున్న విద్యార్థులో కలిసి కూర్చుని ఆయన కొద్దిసేపు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ స్టడీ సర్కిళ్ల పేరిట జరుగుతున్న మోసాలపై విద్యార్థులు చేస్తున్న పోరాటానికి తమ మద్దతు ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం ప్రోత్సహకాలు అందించి వారిని ఉన్నత ఉద్యోగులుగా తీర్చి దిద్దాల్సింది పోయి, ఆ నిధులలో కూడా అక్రమాలకు పాల్పడుతోందని ఆయన

జూన్ నాటికి తొలి దశ టి-వర్క్స్ సిద్ధం

- టి ఫైబర్ టెక్నాలజీ మరో రెండు వారాల్లో పూర్తి
- ఈ- హెల్త్, ఈ- ఎడ్యుకేషన్, ఈ- గవర్నెనెన్స్ రంగాల్లో టి ఫైబర్
- ప్రాజెక్టు ద్వారా రానున్న మార్పులను తెలుసుకోవచ్చు
- వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్కుపైన మంత్రి సమీక్ష
- డ్రైపోర్టుల, గ్రీన్ ఇండస్ట్రియల్ యంయస్ యంఈ పార్కు
- జహీరాబాద్ నిమ్జ్, మెగా ఫుడ్ పార్కు, సీడ్ పార్కుల పురోగతిపైన సమీక్ష
- మంత్రి కెటి రామారావు సమీక్ష సమావేశం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః పరిశ్రమల శాఖతోపాటు, ఐటి శాఖ పరిధిలో కొనసాగుతున్న పలు కార్యక్రమాలను మంత్రి కెటి రామారావు మంగళవారంనాడు బషీర్ బాగ్ లోని టియస్ ఐఐసి కార్యాలయంలో అయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఐటి శాఖ పరిధిలోని టి- ఫైబర్, టి- వర్క్స్, టి క్లౌడ్ వంటి కార్యక్రమాల పురోగతిని మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. టి ఫైబర్ అధ్యర్యంలో చేపడుతున్న టెక్నాలజీ డెమాస్ట్రేషన్ నెట్ వర్క్ మరో రెండు వారాల్లో పూర్తి అవుతుందని అధికారులు మంత్రికి తెలిపారు. మహేశ్వరంలోని 4 నాలుగు గ్రామాల్లో ఈ నెట్వర్క్ పనులు కొనసాగుతున్నాయని, ఇవి పూర్తయితే ఈ హెల్త్, ఈ ఎడ్యుకేషన్, ఈ గవర్నెనెన్స్ రంగాల్లో టి ఫైబర్ ప్రాజెక్టు ద్వారా రానున్న మార్పులను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. ఇంటింటికి ఇంటర్నెట్ ద్వారా కలిగే ప్రయోజనాలను రానున్న వరల్డ్ ఐటి కాంగ్రెస్ సదస్సులో ఈ నెట్ వర్క్ ద్వారా ప్రదర్శిస్తామని మంత్రి తెలిపారు. వచ్చే వారం ఈ నెట్ వర్క్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఐటి శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్ ను అదేశించారు. టి- వర్క్స్, డిజైన్లకు తుది అమోదం లభించిందన్నారు. ఈ డిజైన్లను మేరకు టి వర్క్స్ మొదటి దశ జూన్ నాటికి పూర్తి అవుతుందని మంత్రి తెలిపారు. టి-క్లౌడ్ ఏర్పాటు కోసం ఐటి శాఖ చేపడుతున్న పనిని మంత్రి సమీక్షించారు. టి క్లౌడ్ ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ఇలాంటి కార్యక్రమం చేపట్టిన దేశాలు, లేదా రాష్ట్రాలుంటే వాటి అనుభవాలను అధ్యయనం చేయాలని మంత్రి అదేశించారు.

టియస్ యఐఐసి చేపడుతున్న పలు కార్యక్రమాలను సైతం మంత్రి ఈ సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్కు పైన మంత్రి సమీక్షించారు. ఇప్పటికే పార్కుకు పర్యావరణ శాఖానుమతులు లభించాయని అధికారులు తెలిపారు. పార్కు లే అవుట్ పూర్తి అయిందని, పలు రోడ్లు, నీటి సౌకర్యాల తాలుకు నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని తెలిపారు. నీటి సౌకర్యం అందించేందుకు అవసరం అయిన 50 కోట్ల నిధులు ఇప్పటికే మంజూరీ అయ్యాయని తెలిపారు. మెగా టెక్స్ టైల్ పార్కులో అవసరం అయిన ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు రెవెన్యూ శాఖ 20 ఎకరాల స్థలాన్ని కోరినట్లు మంత్రికి అధికారులు తెలిపారు. పార్కు పనులు వేగంగా పూర్తి చేయాలని, ఇప్పటికే పార్కులలో పెట్టుబడులకు అంగీకరించిన కంపెనీల పనులు క్షేత్ర స్థాయిలో పారంభం అయ్యేలా చూడాలన్నారు. కంపెనీలతో కలసి పనిచేస్తున్నామని, టెక్స్ టైల్ పార్కు పనులు సకాలం పూర్తి అవుతాయని అధికారులు మంత్రి తెలిపారు. పార్కు పనులను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు స్థానిక ఎమ్మెల్యే ధర్మారెడ్డి సహకారం తీసుకోవాలని మంత్రి టియస్ ఐఐసి అధికారులకు అదేశాలు జారీ చేశారు.

డ్రైపోర్టుల ఏర్పాటుపైన మంత్రి సమీక్షించారు. వీటి ఏర్పాటు కోసం ఇంతకు ముందు గుర్తించిన భువనగిరి, జహీరాబాద్, జడ్జర్ల లాంటి ప్రాంతాలతోపాటు రాష్ట్రానికి నలు వైపుల ఉన్న మరిన్ని ప్రాంతాలను పరిశీలించాలన్నారు. టియస్ ఐఐసి చేపట్టిన మెడికల్ డివైసెస్ పార్కు పురోగతి పైన సమీక్షించిన మంత్రి ఇప్పటికే అక్కడ 9 కంపెనీలకు అమనుమతులు ఇచ్చామన్నారు. దీంతోపాటు దండు మల్కారంలోని గ్రీన్ ఇండస్ట్రియల్ యంయస్ యంఈ పార్కు, జహీరాబాద్ నిమ్జ్, మెగా ఫుడ్ పార్కు, సీడ్ పార్కుల పనుల పురోగతిని మంత్రి అడిగి తెల్సుకున్నారు. ఈ సమావేశంలో టీఎస్ఐఐసీ ఛైర్మన్ రాజమల్లు, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్, టియస్ ఐఐసి యండి నర్సింహా రెడ్డి, టి ఫైబర్ యండి సుజయ్ కారంపూరి, పరిశ్రమలు, ఐటి శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఏపీలో అసలు ముఖ్యమంత్రి ఉన్నారా?

వైసీపీ నేత బొత్స



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే సీఎం చంద్రబాబు నాయుడు అండం "గ్రౌండ్‌లో ఉంటారా అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత బొత్స సత్యనారాయణ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో అసలు ముఖ్యమంత్రి ఉన్నారా, అని ఆయన ప్రశ్నించారు. బొత్స మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టి నాలుగు రోజులు అవుతున్నా ముఖ్యమంత్రి ఎందుకు ఢిల్లీలో పోరాటం చేయడం లేదని నిలదీశారు. ప్రజల ముందుకు చంద్రబాబు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. పార్లమెంటులో టీడీపీ ఎంపీలు నిరసన తెలువుతున్నారని, వారు మాటల్లో కాదు చేతల్లో చూపించాలని బొత్స సూచించారు. నాలుగేళ్లు బీజేపీతో సహవాసం చేసి రాష్ట్రానికి ఏం మేలు చేశారని బొత్స ప్రశ్నించారు. బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు అడిగిన ప్రశ్నలపై చంద్రబాబు కావాలంటే స్వయంగా సీబీఐ విచారణ జరిపించుకోవాలన్నారు. చంద్రబాబు తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని మండిపడ్డారు. విభజన హామీల విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజీపడే ప్రసక్తే లేదని, రాష్ట్రానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని బొత్స స్పష్టం చేశారు.

ఏపీపైన, సీఎంపైన ప్రధాని మోడీ కక్ష

- ★ ఏపీకి జరిగిన అన్యాయంపై ఎంత పోరాడినా మార్పు రాదు
- ★ అన్నింటికీ సంయమనం అంటే ఎట్లా? :
- ★ అనంతపురం ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి



ఢిల్లీ,సూర్యబ్యూరో: ఏపీపైన, సీఎం చంద్రబాబుపైన ప్రధాని నరేంద్ర మోదీ కక్ష కట్టారని టీడీపీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం సూర్యబ్యూరోతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీల అమలు విషయంలో, కేంద్ర బడ్జెట్ లో ఏపీకి అన్యాయం జరగడంపై మేము ప్రయత్నం చేస్తున్నామని ప్రజలకు చెప్పుకోవడానికే తప్ప, చివరకు ఎటువంటి ఫలితాలు రావు. రాజకీయ నాయకులు అంత సున్నితమైన వాళ్లయితే, మన బతుకులు ఇలా ఎందుకు ఉంటాయి? కేంద్ర బడ్జెట్ లో ఏపీకి అన్యాయం చేశారనే విషయం చాలా స్పష్టంగా అందరికీ కనబడుతోంది. ఇది ఒక రకమైన కక్ష సాధింపు చర్యలేమోనని నాకు అనిపిస్తోంది. ఈ కక్ష సాధింపు చర్యలు మా నాయకత్వంపైనా? లేక రాష్ట్రంపైనా? నాకు అర్థం కావట్లేదు. పిల్లవాడు మాట విననప్పుడు ఒకసారి చెబుతాం, రెండు సార్లు చెబుతాం. మా ముఖ్యమంత్రిగారు చాలా బాధ్యత గల వ్యక్తి కనుక, ఆ రకంగా ఆలోచన చేస్తున్నారు. బీజేపీపై ప్రజల్లో ఏ రకమైన ఏహ్యాభావం ఉందనే విషయాన్ని మనం నిరూపించాల్సిన అవసరం ఉందని మా ముఖ్యమంత్రికి ఎప్పుడో చెప్పా.. నా సలహా ఇచ్చా. అన్నింటికీ సంయమనం..సంయమనం అంటే ఎట్లా? అని చెప్పుకొచ్చారు.

ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలి

నిరుద్యోగ చైతన్యయాత్ర ప్రారంభించిన ఉత్తమ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఖాళీలను టీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు భర్తీ చేయడం లేదని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను టీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. గత నాలుగేళ్లలో పది శాతం ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేకపోయిందన్నారు. నాలుగేళ్లలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క డీఎస్సీని కూడా ఎందుకు నిర్వహించలేదో నిరుద్యోగ యువతకు వివరించాలని డిమాండ్ చేశారు. మంగళవారం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్‌కుమార్‌యాదవ్ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన నిరుద్యోగ చైతన్యయాత్రను ఉత్తమ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌లా వట్టి మాటలు తాము చెప్పబోమని ఉత్తమ్ అన్నారు. నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, సూటు-బూటు ధరించి మంత్రి కేటీఆర్ విదేశాల్లో విహారయాత్రలు చేస్తున్నారని ఉత్తమ్ విరుచుకుపడ్డారు. 49 రోజుల పాటు నిరుద్యోగ చైతన్యయాత్ర రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుందన్నారు. ఈయాత్ర ద్వారా నిరుద్యోగుల్లో చైతన్యం తీసుకువస్తామన్న ఆయన, ప్రభుత్వతీరును యువతకు వివరిస్తామని చెప్పుకొచ్చారు. రానున్నా ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్న ఉత్తమ్, అధికారంలోకి రాగానే లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చిన కేసీఆర్, ఈనాలుగేళ్లలో ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వాహక అధ్యక్షులు మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపీలు అంజన్ కుమార్ యాదవ్, పొన్నం ప్రభాకర్, యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ యువజన కాంగ్రెస్ ఇంచార్జి బి వి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామానికో ఆధార్ నమోదు కేంద్రం?

- ఆధార్ నమోదు ఇక సులువు!
- ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదుకు వీలు
- ఆధార్ రిజిస్టార్‌గా రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాష్ట్రంలో ఆధార్ నమోదు మరింత సులభతరం కానుంది. ఇకపై ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలన్నీ ఆధార్ నమోదు సెంటర్లుగా మారనున్నాయి. ప్రస్తుతం మీసేవ కేంద్రాల ద్వారా ఆధార్ నమోదు చేస్తున్నప్పటికీ... గ్రామ స్థాయిలో ఈ కేంద్రాలు లేకపోవడంతో పల్లె ప్రజలంతా మండల కేంద్రాలు, సమీప టౌన్‌లకు వెళ్లి ఆధార్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి వస్తోంది. అలాగే చంటిపిల్లల ఆధార్ నమోదు తల్లిదండ్రులకు ఇబ్బందికరంగా మారుతోంది. మరోపక్క ఆధార్ నమోదు కోసం రుసుము, రవాణా ఖర్చులు సామాన్యులకు భారంగా మారాయి. ఈ పరిస్థితిని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులకే ఆధార్ నమోదు బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖకు ఆధార్ రిజిస్ట్రార్‌గా అధికారాలు ఇవ్వాలని భావిస్తోంది. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో ఉన్న ఐసీడీఎస్ (సమగ్ర శిశు అభివృద్ధి ప్రాజెక్టు)లను ఆధార్ నమోదు ఏజెన్సీలుగా అభివృద్ధి చేయనుంది. ఈ ఏజెన్సీల పర్యవేక్షణలో ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలు ఆధార్ నమోదు బాధ్యతలు నిర్వహిస్తాయి.

ప్రస్తుతం గ్రామానికి ఒకటి : రాష్ట్రంలో 149 ఐసీడీఎస్ ప్రాజెక్టులున్నాయి. ఇందులో 99 ప్రాజెక్టులు గ్రామీణ ప్రాంతాల్లో ఉండగా, 25 ప్రాజెక్టులు పట్టణాల్లో, మరో 25 ప్రాజెక్టులు ఐటీడీఏ పరిధిలో ఉన్నాయి. వీటి పరిధిలో 35,700 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. గ్రామ విస్తీర్ణం, జనాభా సంఖ్యకు అనుగుణంగా వీటిని ఏర్పాటు చేశారు. మేజర్ పంచాయతీల్లో 8 నుంచి 10 కేంద్రాలుండగా... చిన్న గ్రామాల్లో ఒక్కో కేంద్రం చొప్పున కొనసాగుతున్నాయి. తాజాగా ఐసీడీఎస్ పరిధిలోని సీడీపీవో(శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి)కు ఆధార్ ఏజెన్సీ బాధ్యతలు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రాష్ట్ర వ్యాప్తంగా 149 ఆధార్ ఏజెన్సీలు కొత్తగా ఏర్పాటు కానున్నాయి. ఒక్కో ఏజెన్సీ పరిధిలో ఎంత సంఖ్యలో ఆపరేటర్లను ఏర్పాటు చేయాలనే అంశంపైన ఆ శాఖ సమాలోచనలు చేస్తోంది. ప్రస్తుతానికి ప్రతి గ్రామానికి ఒక కేంద్రం నిర్వహిస్తే సరిపోతుందని భావిస్తున్న ఆ శాఖ... ఆమేరకు ప్రణాళికలు రూపొందిస్తోంది. ప్రతి కేంద్రానికి ఒక ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కిట్ ఇవ్వనున్నారు.

పథకాల అమలులో పారదర్శకత..: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ఆధార్ కీలకంగా మారింది. వృాఏద్ధులకు ఇచ్చే ఆసరా పింఛన్లు మొదలు శిశువుల కోసం అమలు చేస్తున్న బాలామృాఎతం పథకానికి కూడా ఆధార్‌ను తప్పనిసరి చేసింది. శిశువుల పౌష్టికాహార పథకాల్లో ఆధార్ సంఖ్య తప్పనిసరిగా కావాల్సి ఉన్నప్పటికీ చిన్నపిల్లలకు కార్డుల జారీలో ఎదురవుతున్న సమస్యల దృష్ట్యా వాటికి మినహాయింపు ఇస్తోంది. తాజాగా అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోనే ఆధార్ కార్డుల జారీ ప్రక్రియ మొదలుపెడితే ఇలాంటి ఇబ్బందులుండవని అధికారులు భావిస్తున్నారు. దీంతో కేంద్రానికి వచ్చే పిల్లలకు వెనువెంటనే ఆధార్ నమోదు చేపట్టి కార్డులు జారీ చేస్తే పథకాల అమలు పారదర్శంగా ఉంటుందని చెబుతున్నారు.

బడుగుల అభివృద్ధికే సాధికారిక కమిటీ

టీ-పీసీసీ బీసీ సాధికారిక కమిటీ చైర్మన్ నాగయ్య, కన్వీనర్ మహేశ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బడుగుల సంక్షేమ, రాజకీయ అభివృద్ధికి టీ-పీసీసీ బీసీ సాధికారిక కమిటీ పనిచేస్తుందని కమిటీ చైర్మన్ టి.నాగయ్య, కన్వీనర్ మహేశ్ కుమార్ గౌడ్ లు అన్నారు ఇది ఎవరికీ వ్యతిరేకం కాదని ఈ కమిటీ కాంగ్రెస్ పార్టీ ప్రగతిశీల ఆలోచనలకు అద్దం పడుతుందని చెప్పారు. మంగళవారం గాంధీభవన్‌లో నాగయ్య అధ్యక్షతన బీసీ సాధికారిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎఐసిసి ఇంచార్జ్ ఆర్.సి కుంటియా, కార్య నిర్వాహక అద్యక్షులు భట్టి విక్రమార్క, మాజీ ఎం.పి పొన్నం ప్రభాకర్, అంజన్ కుమార్ యాదవ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దాసోజు శ్రవన్, లక్ష్మన్ గౌడ్, మాజీ ఎం.ఎల్.ఎ బిక్షమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ ఎస్ ప్రభుత్వం బీసీలకు గొర్రెలు, బర్రెలు, చేపలంటూ సంక్షేమ పథకాల పేరిట వారిని విద్యకు దూరం చేసే కుట్ర చేస్తుందని విమర్శించారు. సంక్షేమ పథకాలో పేరిట మోసం చేస్తుందని ధ్వజమెత్తారు. గొర్రెలు, చేపలు, బర్రెల పథకాలు కొత్తవి కావన్నారు. ఈ పథకాల ద్వారా బి.సిలకు తానే న్యాయం చేస్తున్నట్టు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రచారం చేసుకుంటున్నారని ఉత్తమ్ మండిపడ్డారు. గొర్రెల పథకం వల్ల తెలంగాణలో 20 వేల కోట్ల సంపద ఉత్పత్తి అవుతుందని గతంలో కేసిఆర్ చెప్పారని గొర్రెల పథకంలో రీ సైక్లింగ్ పేరుతో పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారని ఆరోపించారు. చేప పిల్లలను చెరువులలో, ప్రాజెక్టులలో వేసే పథకాలలో అవినీతి జరుగుతుందని ఆయన అన్నారు. ఈ విషయాలపై సాధికారిక కమిటీ లోతుగా అధ్యయనం చేయాలని, అలాగే రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ ఎలాంటి పథకాలు అమలు చేస్తే న్యాయం జరుగుతుందో కూడా నివేదిక అందజేయాలని ఆయన సూచించారు. ఫిబ్రవరి ఒకటవ తేదీ నుంచి 90 రోజుల్లో నివేదిక అందజేస్తే తదనుకుగునంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఆ పథకాలను చేర్చుతామని వివరించారు.

కేంద్రం చేతిలో బాబు... గందరగోళంలో పవన్

సీపీఐ నేత కె.నారాయణ



చెన్నై, మేజర్‌న్యూస్: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై సీపీఐ సీనియర్ నేత నారాయణ మండిపడ్డారు. ఇద్దరూ రాష్ట్రాన్ని అధోగతి పాలుజేసేందుకు యత్నిస్తున్నారని ఆయన చెబుతున్నారు. మంగళవారం చెన్నైలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు. "చంద్రబాబు జుట్టు కేంద్రం చేతిలో ఉంది. బీజేపీకి మద్దతు ఇచ్చినంత కాలం ఆయన బయటే ఉంటారు. ఒకవేళ వ్యతిరేకిస్తే అవినీతి వ్యవహారాల్లో చంద్రబాబు జైలుకి వెళ్లాల్సి వస్తుంది. అందుకే ఆ ధైర్యం చేయట్లేదు." అని నారాయణ తెలిపారు. ఇక జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌పై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. రాజకీయాలపై స్పష్టమైన అవగాహన లేకపోవట ప్రస్తుత పరిణామాలు అర్థం కాక పవన్ తీవ్ర గందరగోళంలో ఉన్నాడు అని ఆయన చెప్పారు. ఏపీలో చంద్రబాబు తెలంగాణలో కేసీఆర్‌ల భజన చేస్తూ పవన్ పబ్బం గడుపుకొంటున్నాడని నారాయణ ధ్వజమెత్తారు.

సీఎస్‌ను కలిసిన ఆర్టీసీ ఎండీ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శైలేంద్రకుమార్ జోషిని టీఎస్ ఆర్టీసీ ఎండీ జీవీ రమణారావు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం మధ్యాహ్నం సచివాలయంలోని సీఎస్ ఛాంబర్‌లో జోషికి ఎండీ రమణారావు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ సంస్థ పురోభివృద్ధికోసం తీసుకుంటున్న చర్యల విషయంలో ప్రభుతవ తరపున సీఎస్ సహకారం తప్పనిసరిగా ఉంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. జోషి అంచెలంచెలుగా ఎదిగి కీలక బాధ్యతలు చేపట్టడం ముదాహం అని కొనియాడారు. ఎండీతో పాటు సీనియర్ పబ్లిక్ రిలేషన్స్ మేనేజర్, ట్రాన్స్‌పోర్ట్ అకాడమీ, జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్, జాతీయ మాజీ వాలీబాల్ క్రీడాకారుడు జి.కిరణ్‌రెడ్డి కూడా జోషికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

కేంద్రంపై దూకుడు పెంచుతున్న వైసీపీ

- బడ్జెట్‌లో ఏపీకి అన్యాయంపై పార్లమెంటు వేదికగా దూకుడు
- పార్లమెంటులో తీవ్ర నిరసన
- అధికార పక్షం కంటే తానే ఏపీకి బాసట అంటూ ప్రజల్లో నమ్మకం కలిగించే ప్రయత్నం
- ఇరకాటంలో టీడీపీ?
- ఏపీ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడకూదని వైసీపీ నాయకత్వం నిర్ణయం?
- కేంద్రం దిగొచ్చే వరకు అదే పంథాలో పోవాలని నిర్ణయం



(ఏపీ-పొలిటికల్‌బ్యూరో): గతంలో ఏపీకి ప్రత్యేక హోదాపై యువభేరీలతో హోరెత్తించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు తాజాగా కేంద్రం బడ్జెట్‌లో ఏపీకి అన్యాయం చేయడంతో కేంద్రంపై దూకుడు పెంచింది. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార టీడీపీతో సహా అన్ని ప్రతిపక్షాలు కేంద్ర వైఖరిని తప్పుపట్టినా పార్లమెంటు వేదికగా మాత్రం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తన తీవ్ర నిరసనను తెలిపి కేంద్రం దృష్టి ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశానుసారం పార్లమెంటులో వైసీపీ ఎంపీలు వ్యూహాత్మకంగా ముందుకు కదులుతున్నట్లు తెలుస్తోంది. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తే బీజేపీతో కలిసేందుకు సిద్ధమని గతంతో వైసీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో బడ్జెట్‌లో ఏపీకి కేంద్రం చేసిన అన్యాయంపైనా కూడా వైసీపీ మౌనందాల్చుతుందా అన్న అనుమానాలు తొలుత వ్యక్తమయ్యాయి. కానీ ఏపీ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడకూడదన్న భావనలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయంపై పోరాడేందుకు బడ్జెట్ ప్రవేశపెట్టిన నాటినుంచే ప్రారంభించింది. బడ్జెట్ ప్రవేశపెటిన సమయంలోనే ఏపీకి జరిగిన అన్యాయంపై తమ పార్టీ తీవ్రంగా స్పందించిన విషయాన్ని వైసీపీ సీనియర్ నేతలు ప్రస్తావిస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలోనే బీజేపీతో తమ పార్టీ కలవాలని నిర్ణయించిందే తప్పా తమ రాజకీయ అవసరాలు ఏమీ లేవని వారు పేర్కొంటున్నారు. రాష్ట్రవిభజన అనంతరం తీవ్ర సంక్షోభంలో ఉన్న ఏపీకి ప్రత్యేక హోదా ఎంతో అవసరమని వారు గుర్తుచేశారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తే బీజేపీతో కలిసేందుకు తమకు అభ్యంతరంలేదని మాత్రమే తమ పార్టీ అధినేత వై.ఎస్.జగన్ చెప్పారని వైసీపీ నేతలు గుర్తుచేస్తున్నారు.

ఇక దూకుడే..? : బడ్జెట్‌లో ఏపీకి అన్యాయం చేయడంపై తొలి రోజు నుంచి గళమెత్తిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆ పథంను మున్ముందుకూడా కొనసాగించాలని నిర్ణయం తీసుకొన్నట్లు సమాచారం. అందులో భాగంగానే ఈ పార్లమెంటు బడ్జెట్ సమావేశాలలోనే కేంద్రంపై ఒత్తిడి పంచాలని ఆ పార్టీ యోచిస్తోంది. ఇందులో భాగంగానే కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు పార్లమెంటు వేదికగా పోరుబాట కొనసాగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ విషయమై కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ రాజ్యసభలో ప్రకటన చేసినా వైసీపీ ఎంపీలు ఏ మాత్రం వెనక్కు తగ్గలేదు. స్పష్టమైన హామీ వస్తేనే తాము వెనక్కుతగ్గుతామన్న సంకేతాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు తమ నిరసన ద్వార వ్యక్తంచేశారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై ఆందోళన కొనసాగించాలని వైసీపీ నాయకత్వం నిర్ణయించినట్లు సమాచారం. రాజ్యసభలో అరుణ్ జైట్లీ చేసిన ప్రకటనలో కొత్త విషయం లేదని వైసీపీ ఎంపీలు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. గతంలో చెప్పినవాటినే జైట్లీ మళ్లీ చెప్పారని తెలిపారు. రాష్ట్రానికి న్యాయం జరిగేవరకు తాము వెనక్కితగ్గబోమని వైసీపీ ఎంపీలు తేల్చిచెప్పారు. పార్లమెంటు లోపల, బయట తమ ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. ఇద్దంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సూచనల మేరకే చేస్తున్నట్లు సమాచారం.

పార్లమెంటులో అధికార టీడీపీ కంటే రెట్టింపు నిరసన

పార్లమెంటు సమావేశాలను వేదికగా చేసుకొని బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయంపై గళ్లమెత్తాలని యోచిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అందుకు అనుగుణంగానే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా నినాదాలతో లోక్‌సభ గళమెత్తారు. విభజన హామీలు అమలు చేయాలంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు సభలో ఆందోళనకు దిగారు. వెల్‌లోకి దూసుకు వెళ్లి మరీ నిరసన తెలిపారు. సుమారు మూడు గంటల నుంచి ఎంపీలు తమ ఆందోళన కొనసాగించారు. విభజన హామీలపై స్పష్టమైన ప్రకటన వచ్చేవరకూ తమ ఆందోళన కొనసాగుతుందని ఎంపీలు స్పష్టం చేశారు. ఇలా పార్లమెంటు వేదికగా, ప్రజా క్షేత్రంలోనూ వెళ్లి ఆందోళనలు కొనసాగించాలని వైసీపీ నాయకత్వం సమాలోచనలు చేస్తోంది.

సూర్య
హైదరాబాద్
బుధవారం
7 ఫిబ్రవరి 2018
4
సంపాదకీయం
editpage@suryaa.com

"రాజకీయాలకు వేదికలుగా మారిపోయిన లోక్‌సభ, రాజ్యసభ సమావేశాలు ప్రజలకు అవసరమైన అంశాలను చర్చించకుండానే ముగిసిపోతున్నాయి. బడ్జెట్ సమావేశాలు కూడా ఇదే కోవలోకి వచ్చేస్తున్నాయి. బడ్జెట్ ప్రతిపాదనలను కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ పార్లమెంట్ ముందుకు తీసుకు వచ్చిన తరువాత సంక్షోభం నెలకొంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఓ వైపు ఎన్డీయే భాగస్వామ్య టీడీపీ, మరోవైపు కాంగ్రెస్, వైకాపా తదితర పార్టీలు నిరసనలు తెలుపుతుంటే, కనీసం ఏ ఒక్క చర్చ కూడా సాగకుండానే ఈ సమావేశాల సమయం పూర్తిగా వృధా అయిపోతున్నది. మంగళవారం నాడు రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానాన్ని ఆమోదించాల్సివున్నా, దానిపై కూడా చర్చ సాగలేదు. ఒక అంచనా ప్రకారం రాజ్యసభలో 91 శాతం సమావేశాల సమయం వృధా అవుతున్నది. అదే విధంగా లోక్‌సభలో 54 శాతం సమయం ఎలాంటి చర్చ లేకుండా ముగిసిపోతున్నది. భారతీయ జనతా పార్టీకి లోక్‌సభలో తిరుగులేని మెజారిటీ ఉన్నా విపక్షాలు చేసే గొడవతో ఏ కార్యక్రమం ముందుకు సాగడం లేదు."

పార్లమెంట్‌లో ఈ పరిస్థితి ఇంకెన్నాళ్లు?

రాజకీయాలకు వేదికలుగా మారిపోయిన లోక్‌సభ, రాజ్యసభ సమావేశాలు ప్రజలకు అవసరమైన అంశాలను చర్చించకుండానే ముగిసిపోతున్నాయి. బడ్జెట్ సమావేశాలు కూడా ఇదే కోవలోకి వచ్చేస్తున్నాయి. బడ్జెట్ ప్రతిపాదనలను కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ పార్లమెంట్ ముందుకు తీసుకు వచ్చిన తరువాత సంక్షోభం నెలకొంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఓ వైపు ఎన్డీయే భాగస్వామ్య టీడీపీ, మరోవైపు కాంగ్రెస్, వైకాపా తదితర పార్టీలు నిరసనలు తెలుపుతుంటే, కనీసం ఏ ఒక్క చర్చ కూడా సాగకుండానే ఈ సమావేశాల సమయం పూర్తిగా వృధా అయిపోతున్నది. మంగళవారం నాడు రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానాన్ని ఆమోదించాల్సివున్నా, దానిపై కూడా చర్చ సాగలేదు. ఒక అంచనా ప్రకారం రాజ్యసభలో 91 శాతం సమావేశాల సమయం వృధా అవుతున్నది. అదే విధంగా లోక్‌సభలో 54 శాతం సమయం ఎలాంటి చర్చ లేకుండా ముగిసిపోతున్నది. భారతీయ జనతా పార్టీకి లోక్‌సభలో తిరుగులేని మెజారిటీ ఉన్నా విపక్షాలు చేసే గొడవతో ఏ కార్యక్రమం ముందుకు సాగడం లేదు. రాజ్యసభలో మెజారిటీలేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి కూడా ఇదే పరిస్థితి. గత సమావేశాల్లో సుమారు 3 వేల గంటల సమయాన్ని నష్టపోయామని, అందువల్ల పార్లమెంటు సమావేశాలు సాఫీగా జరిగేలా మార్గదర్శకాలు జారీ చేయాలని ఫౌండేషన్ ఫర్ రిస్టోరేషన్ ఆఫ్ నేషనల్ వ్యాల్యూస్ అనే స్వచ్ఛంద సంస్థ ఒక ప్రజాప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టులో దాఖలు చేసింది. పార్లమెంటు సమావేశాలు అంతరాయం లేకుండా నిర్వహించే విధంగా ఆదేశాలివ్వాలని వారు సుప్రీంకోర్టును కోరిన పరిస్థితి చూశాం. వారు కోరిన విధంగా సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వలేదు కానీ విజ్ఞత గల పార్లమెంటు సభ్యులే దీనిపై ఆలోచించుకోవాలని, ప్రజాభిష్టానికి అనుగుణంగా మెలగాల్సిన బాధ్యత వారిపై ఉంటుందని సుప్రీంకోర్టు చెప్పింది. అసలు ఇలాంటి ప్రజాప్రయోజనాల వ్యాజ్యం దాఖలు కావడమే చట్టసభలు జరుగుతున్న తీరుపట్ల ప్రజలు ఆక్షేపణగా భావించాలి.

పెద్దల సభగా పిలుచుకునే రాజ్యసభలో తరచూ గందరగోళం చెలరేగుతుండటం మరింత శోచనీయం. ఈ రెండు చట్టసభలు సజావుగా పని చేస్తే ఎన్నో ఉపయుక్తమైన చట్టాలు చేసుకోవడానికి వీలవుతుంది. దేశం ఇప్పుడు పరివర్తన చెందాల్సిన కీలకదశలో ఉన్నది. అందుకోసం కేవలం ఆర్థిక సంస్కరణలే కాదు మరిన్ని కొత్త చట్టాలను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. చాలా బిల్లులు దీర్ఘ కాలంగా పెండింగులోనే ఉండిపోతున్నాయి. కేవలం రాజకీయ అవసరాల కోసమే పార్లమెంటును వినియోగించుకుంటామంటే అది సబబు కాదు. దేశ ప్రయోజనాల దృష్ట్యా రాజీమార్గం అనుసరించాల్సిన అవసరం అందరికీ ఉంటుంది. ఇలా చేయడం వల్ల దేశ ప్రజల దృష్టిలో ఆయా పార్టీల ప్రతిష్ట పెరుగుతుంది. అయితే ఏ పార్టీ కూడా అందుకు సుముఖంగా లేకపోవడమే నేటి దుస్థితికి కారణం. బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో కూడా తాను కోరుకున్న బిల్లులకు చట్టరూపం ఇవ్వటంలో దారుణంగా విఫలమైంది. ప్రభుత్వం చట్టరూపం ఇవ్వాలనుకుంటున్న కీలక బిల్లులను రాజ్యసభలో నిలువరించి సంయుక్త సెలెక్ట్ కమిటీ, సెలెక్ట్ కమిటీలకు పంపించటంలో కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలు, ఇతర విపక్షాలు భావిస్తున్నాయి.

పార్లమెంటు ప్రతిష్ఠంభనతో రూ.260 కోట్ల ప్రజాధనం వృధా అయ్యే ప్రమాదముంది. లోక్‌సభ నిర్వహణకు గంటకు రూ.1.5 కోట్లు, రాజ్యసభకు రూ.1.1 కోట్లు ఖర్చవుతాయి. ప్రస్తుత సమావేశాల్లో పార్లమెంటు దాదాపు 10 పెండింగ్ బిల్లులు, 7 కొత్త బిల్లులపై చర్చించాల్సి ఉంది. రాజ్యసభ ముందు ప్రజావేగుల రక్షణ బిల్లు, అవినీతి నిరోధక సవరణ బిల్లు, బాల కార్మిక చట్టం సవరణ బిల్లు, రియల్ ఎస్టేట్ క్రమబద్ధీకరణ, బాలనేరస్తుల న్యాయసంబంధ సవరణ బిల్లు, రాజ్యాంగ సవరణ బిల్లు తదితరాలు ఎన్నో ఉన్నాయి. గత సంవత్సరం జీఎస్‌టీ బిల్లుకు పార్లమెంటు ఆమోదం తీసుకునేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ చేసిన ప్రయత్నాలన్నీ కూడా సఫలంకాగా, ఈ సంవత్సరం కీలకమైన మహిళా బిల్లు వంటివి ఎన్నో పెండింగులో ఉన్నాయి. మహిళా బిల్లుపై పన్నెండేళ్లుగా చర్చ జరుగుతున్నందున కనీసం ఈ బడ్జెట్ సమావేశాలలో ఆమోదముద్ర పడుతుందని అందరూ ఆశిస్తున్నారు. ప్రతిపక్షం కూడా మొదట్లో కొంత మెతకవైఖరి అవలంబించినా ఆఖరున మనసు మార్చుకోవచ్చని అంచనా. ఎన్డీఏకు మెజారిటీ ఉన్న లోక్‌సభలో బిల్లులకు ఓకే చెబుతున్నా, రాజ్యసభలో ప్రతి పక్షానికి మెజారిటీ ఉండటంతో గడ్డు పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రతిపక్షం అంగీకరించిన బిల్లులకు మాత్రమే సభ ఆమోదం లభించించి చట్టరూపం దాల్చాయి. బంగ్లాదేశ్‌తో సరిహద్దులను ఖరారు చేసుకునే రాజ్యాంగ సవరణ బిల్లుదానికి ఓ ఉదాహరణ. అదే విధంగా ప్రతిపక్షం సహకరించేందుకు అంగీకరించటం వల్లనే నల్లధనం బిల్లుకు, ఆర్థిక సంస్కరణల్లోనే అత్యంత కీలకమైన జీఎస్టీ బిల్లుకు గత సంవత్సరం ఆమోదం లభించింది.

ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన చట్ట సభలు రాజకీయ వేదికలుగా మారిపోయిన వైనాన్ని మనం చూస్తున్నాం. అత్యంత దురదృష్టకరమైన ఈ పరిణామానికి ఎవరు కారకులు? ఈ ప్రశ్నకు ఖచ్చితమైన సమాధానం ఎవరి వద్దా ఉండదు. ప్రతిపక్షాలు అధికార పక్షాన్ని, అధికార పక్షం ప్రతిపక్షాన్ని నిందించడంతో ఈ ప్రశ్న మళ్లీ కొత్త ప్రశ్నగానే మిగిలిపోతున్నది. రాష్ట్రపతి కోవింద్ సైతం కూడా పార్లమెంటు సమావేశాలు సజావుగా జరగకపోవడంపై ఆవేదన వ్యక్తం చేసే అవకాశం ఉంది. ఎగువ సభలైన రాజ్యసభ, రాష్ట్రాల శాసన మండళ్లు ఒకప్పుడు మేధావులకు నిలయాలుగా ఉండేవి. లోక్‌సభ, వివిధ రాష్ట్రాల అసెంబ్లీలలో ఏ కారణం వల్లనైనా సమస్యలపై చర్చ జరగకపోతే ఎగువ సభల్లోని మేధావులు ఎలాంటి ఆవేశాలకు తావివ్వకుండా సమగ్రంగా చర్చ జరిపేవారు. ఇప్పుడు ఎగువ సభల్లో కూడా వాదోపవాదాలు ఎక్కువయ్యాయి. గందరగోళానికి అంతేలేకుండాపోతున్నది. ఇటీవలి కాలంలో అయితే చట్ట సభలు నిర్దుష్ట ఎజెండా ప్రకారం జరిగిన దాఖలాలు కేంద్రంలో గానీ, ఏ రాష్టంలోగానీ కనిపించలేదు. ఈ పరిస్థితి మారితేనే చట్టసభల పట్ల ప్రజల్లో గౌరవం పెరుగుతుంది.

ఇంతకీ ఒప్పంద రహస్యం ఏమిటి?

సెంట్రల్ డెస్క్

- ఎన్నికల బహిష్కరణని పక్కన పెడుతున్న పార్టీలు
- ఇప్పటికే ప్రారంభమైన అభ్యర్థుల ఎంపిక
- ఎన్నికల వాయిదాకు ఎన్నికల కమిషన్ ససేమిరా
- ఆచి తూచి అడుగులు వేస్తూ ముందుకెళ్తున్న పార్టీలు
- వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్న కాంగ్రెస్



ఈశాన్య రాష్ట్రమైన నాగాలాండ్‌లో విచిత్రమైన పరిస్థితి ఉత్పన్నమైంది. ఫిబ్రవరి 27వ తేదీనాటి ఎన్నికలకు బుధవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ఆరంభం కాబోతున్న నేపథ్యంలో, రెండు రోజుల ముందు అక్కడ దృశ్యం మారిపోయింది. ఎన్నికల కన్నా నాగాల డిమాండ్ నెరవేరడమే ప్రధానమనీ, శాంతి ఒప్పందం పట్టాలెక్కే వరకూ ఎన్నికల్లో పాల్గొనకూడదని 11 రాజకీయపక్షాలు తీర్మానించాయి. ఎన్నికలకు ముందే సానుకూల పరిష్కారం సాధించాలంటూ డిసెంబరులో చేసిన అసెంబ్లీ తీర్మానానికి అనుగుణంగా అడుగులు వేయాలని గణతంత్ర దినోత్సవం ముందురోజు నాగా గిరిజన సంఘాలు, పౌర సంస్థల సమితి తీసుకున్న నిర్ణయం ఈ పరిణామానికి కారణం. అయితే ఎన్నికలు ఆపండంటూ ఈ సమితి చేసిన విజ్ఞప్తిని ఎన్నికల సంఘం తోసివుచ్చుతూ, అదే తేదీన యథావిధిగా జరుగుతాయని ప్రకటించింది. అత్యంత శక్తిమంతమైన నాగా హోహో నిర్ణయాన్ని దాటి పోగలిగే స్థితి ఏ రాజకీయపార్టీకీ లేదు కానీ, అఖిలపక్ష సమావేశంలో ఈ నిర్ణయానికి తలూపి, తరువాత అడ్డం తిరిగిన బీజేపీ ఇప్పుడు మిగతాపార్టీలకంటే ఎక్కువ ఇరకాటంలో పడినట్లు కనిపించినప్పటికీ మళ్లీ పోటీలోకి దిగాలన్న తపన ఆపార్టీలో కనిపిస్తోంది. అయితే అధికార నాగా పీపుల్స్ ఫ్రంట్‌ను అడ్డుపెట్టుకుని దానికి మిత్రపక్షంగా ఉన్న బీజేపీ నాగాలాండ్‌లో రాష్ట్రపతి పాలన విధించేందుకు వీలుగా పావులు కదుపుతోందని, తద్వారా ఆ రాష్ట్రంలో ఎన్నిక జరగకున్నా, తన ఆధీనంలో ఉంచుకునే వీలుంటుందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ పరిణామాలను తీసిపారేస్తున్నవారూ ఉన్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ సైతం ఎన్నికల వైపే మొగ్గు చూపుతోంది. ఈ మేరకు వివిధ ప్రాంతాలలో అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించడంతో పాటు ఉద్యమకారులుగా పేరున్న వారిని తీసుకోవాలన్నది వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది.

ఈ క్రమంలోనే నాగాలాండ్‌లో పార్టీ వ్యవహారాలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయమంత్రి ఎన్నికలను బహిష్కరించడమంటే రాజ్యాంగ ధిక్కారం కనుక పార్టీ అటువంటి పనికి అంగీకరించదని మీడియా సమావేశంలో తేల్చి చెప్పడంతో ఇక నేడో రేపో ఎన్నికలలో పోటీ చేసే వారి జాబితాని విడుదల చేసేందుకు సిద్ధం కావచ్చన్నది రాజకీయ వర్గాల భావన. అయితే అఖిలపక్ష సమావేశంలో మిగతా పార్టీలతో పాటుగానే ఎన్నికల బహిష్కరణకు సిద్ధపడి, తీర్మానంపై సంతకం చేసిన ఇద్దరు రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులను అనూహ్యంగా పార్టీనుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం చూస్తుంటే అంతర్గతంగా ఏదో వ్యూహాన్ని పన్ని ఉంటారనిపిస్తోందని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి. ఇదే విషయంపై నాగాలాండ్ బీజేపీ అధ్యక్షుడుని మీడియా ప్రశ్నించినప్పుడు తాము కేవలం ఈ సమావేశానికి పార్టీ ప్రతినిధులుగా మాత్రమే వారిని పంపించామని, అక్కడ జరిగిన వివరాలను తిరిగి పార్టీకి నివేదించి, ఆపై అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకోవాల్సి ఉండగా... తీర్మానంపై సంతకం చేసే అధికారం లేకున్నా సంతకాలు చేసి బహిరంగంగా ప్రకటించినందునే వారిపై వేటు వేసామన్నది వివరణ. అయితే రాష్ట్ర ఎన్నికల విషయంపై, అందునా. ఈ సమావేశం జరుగుతున్నదే ఎన్నికల బహిష్కరణకు సంబంధించిన నిర్ణయం తీసుకోవడానికని స్పష్టంగా తెలిసిన బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు తన తరపున ఉపాధ్యక్షులను పంపడం, ఆపై కేవలం సంతకాలు పెట్టారంటూ వేటువేయడమూ పై ఆశ్చర్యకరమని అధికారపక్ష కూటమి నేతలే చెపుతున్నారు. అసలు ఈ సమావేశం జరిగిందే అధికార కూటమి అధ్యక్షతన మరి దీని అసలు లక్ష్యం మిత్రపక్షంగా ఉన్న బీజేపీకి తెలియదని అనుకోవటానికి వీలుండదు. అప్పటికే పార్టీ రాష్ట్రశాఖ ఓ నిర్ణయానికి వచ్చివున్నందునే వారు సంతకాలు చేశారని భావించాలి. ఒకవేళ సంతకాలు చేసే అధికారం వారికి ఇవ్వనప్పుడు, లేదా వారు తన ఆదేశాలను ధిక్కరిస్తారన్న అనుమానం ఉన్నప్పుడు అధ్యక్షుడే స్వయంగా వెళ్ళివుండాల్సింది లేదా, వేరే నమ్మకస్తులను పంపి ఉండాల్సింది. వీరిద్దరినీ సస్పెండ్ చేయడం ద్వారా బీజేపీ విచిత్రమైన విన్యాసం చేసింది. ఇప్పటికే సంతకాలు చేసినందువల్ల ఈ పార్టీ కూడా ఎన్నికలను బహిష్కరిస్తున్నట్టేనని అనుకోవాలో, లేక సంతకం చేసిన వారితో పాటే ఆ నిర్ణయమూ కొట్టుకుపోయిందనుకోవాలో తెలియదు. నాగా తిరుగుబాటు వర్గాల్లో ఎక్కువ ప్రజామోదం ఉన్న ఇసాక్ మువయా వర్గంతో కుదిరిన 2015శాంతి ఒప్పందంలోనూ బీజేపీ ప్రభుత్వం ఇలానే వ్యవహరించింది. గత ఏడాది ఆరంభంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ కంప్లాంగ్ వర్గం భారత సైన్యంపై దాడిచేయడం, తూర్పుదేశాలతో వాణిజ్యాన్ని పెంచుకొనే లక్ష్యంతో ఉన్న మోదీ ప్రభుత్వం మువయా వర్గాన్ని దారికి తీసుకువచ్చేందుకు ప్రాధాన్యం ఇచ్చేక్రమంలో శాంతి ఒప్పందం తెరపైకి తీసుకువచ్చింది. నిజానికి ఈ శాంతి ఒప్పందంలో ఏముందో కూడా ఎవరికీ తెలియని పరిస్థితిని నెలకొలిపింది. హఠాత్తుగా నాగా ఉద్యమం నిలిపివేయటం ద్వారా మంచి మార్కులు కొట్టేసేటందుకు బిజెపి వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఈ విషయంలోఇరుగు పొరుగు రాష్ట్రాల్లో అనుమానాలను, భయాలను కూడా తీర్చడంలో విఫలమైంది.

ముఖ్యంగా ప్రధాని కార్యాలయంలోని అజిత్ దోవల్ నేరుగా ఇక్కడి వర్గాలతో మంత్రాంగాన్ని నడపడం ముఖ్యంగా హోంమంత్రిత్వ శాఖతో సంబంధం లేకుండా నోవటంతొ ఏఏ నిర్ణయాలు తీసుకున్నారో, ప్రధానమైన హామీలేమైనా ఇచ్చారో అర్థం కాని పరిస్దితి. తాము ఏ ఒక్క డిమాండ్ విషయంలోనూ రాజీపడలేదని ఈ ఒప్పందంపై సంతకం చేసిన మువయా వర్గం ప్రధాన కార్యదర్శి సైతం చేస్తున్న ప్రకటలు చూస్తుంటే ఏదో ఇబ్బందికర పరినామాల నడుమ ఒప్పందం జరిగినట్లుందన్నది రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అధికార బిజెపి నేతృత్వంలో నాగాల ప్రధాన డిమాండ్ అయిన గ్రేటర్ నాగాలాండ్‌కు ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించి ఉంటే ఆ విషయం కూడా బైటకు తీసుకురావాల్సి ఉండగా నేటికీ దీనిపై ఎలాంటి ప్రకటన విడుదల చేయకపోవటం ఆశ్చర్యకరం. ఈ ఒప్పందంలో ప్రత్యేకంగా ఏవైనా నిర్ణయాలు తీసుకుని వాటికి అంగీకరించి ఉంటే ఖచ్చితంగా నాగాలాండ్‌కు పొరుగు రాష్ట్రాల భూభాగాలపై దాని ప్రభావం ఉంటుంది కనుక వాటితోనూ సంప్రదింపులు జరిపితే బాగుండేది. అయితే ఒప్పందం వివరాలు పొక్కితే ఆయా రాష్ట్రాలలో అనవసర చిచ్చులకు ఆజ్యం పోసినట్టు ఉంటుందని, సంఘవ్యతిరేక శక్తులకు ప్రోత్సాహం లభించి మంటలు రేగుతాయని ప్రభుత్వం భావిస్తుండవచ్చు. అయితే నాగాలతో చేసుకున్న ఒప్పందం ఎన్నాళ్లు రహస్యం ఉంచాలనుకోవటం సహేతుకం కాదు. ఏదైనా నిర్ణయం తీసుకుని దానిని అమలు విషయంలో జాప్యం చేస్తే... ఎక్కువ కాలం దానిపై ఆశలు అడుగంటి, చివరకి ఆ విషయమై జనం మరచిపోతారని, ఓ వేళ నిరణయం తీసుకున్నా వద్దని జనం నుంచే స్పష్టమైన సందేశాలు వచ్చే ఆస్కారం ఉందంటూ కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి చేస్తున్న వ్యవహారాన్నే తాజాగా బిజెపి నాగా విషయంలో పాటించినట్లు కనిపిస్తోంది. ఇలా ఓ నిర్ణయాన్ని బహిరంగ పరచక పోవటం వల్ల ప్రస్తుతం గట్టెక్కవచ్చు కానీ, రాబోయే రోజులలో జరగనున్న ఉపరితల విన్యాసాలు నిలువరించడం అసాధ్యమే. ఇటువంటి విన్యాసాలు భారత ప్రభుత్వంపై ఈశాన్య రాష్ట్రాల్లో అనుమానం పెంచి, విశ్వాసం తగ్గిస్తాయి. ఈ పరిణామం తరువాతైనా బీజేపీ నాగా ఒప్పందంలోని అంశాలను బహిర్గత పరచాల్సి ఉంది. ఇప్పటికే జరుగుతున్న, పార్లమెంటు సమావేశాలలో ఈ విషయంపై అన్ని పక్షాలతో విస్తృతంగా చర్చించి సంఘటితంగా సమస్య పరిష్కారానికి కృషి చేయడం అవసరం ఎంతైనా ఉందని బిజెపి పెద్దలు గమనించాలి.

చరిత్రలో ఈరోజు

ఫిబ్రవరి 7

1990: ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ కృష్ణకాంత్ నియమి తులయ్యాడు.
1990: సోవియట్ యూనియన్ యొక్క 70 సంవత్సరాల సార్వభౌమిక అధికారం విచ్ఛిన్నమయింది.
1992: ఐ.ఎన్.ఎస్. షల్కి భారతీయ నౌకా దళంలో చేరిన రోజు.
1812: చార్లెస్ డికెన్స్, ప్రసిద్ధ ఆంగ్ల నవలా రచయిత జననం.
1888: వేటూరి ప్రభాకరశాస్త్రి, ప్రసిద్ధ రచయిత జననం.
1894: కప్పగల్లు సంజీవమూర్తి, తెలుగు కన్నడంలో 22 నాటికలు రచించారు.
1925: పి.సుదర్శన్ రెడ్డి, స్వాతంత్ర్య సమరయోధుడు, నిజాం పాలన వ్యతిరేక ఉద్యమకారుడు జననం.

చార్లెస్ డికెన్స్


చార్లెస్ డికెన్స్ ఫిబ్రవరి 7 1812న జన్మించి, జూన్ 9 1870 మరణించారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఆంగ్ల నవలా రచయిత, మరియు సామాజిక కార్యకర్త. విక్టోరియన్ సామ్రాజ్యం ఉచ్ఛస్థితిలో ఉన్నవుడు మరియు పారిశ్రామిక విప్లవం అభివృద్ధి చెందుతున్న రోజుల్లో ఈయన మొదటి తరం రచయిత. గొప్ప ఆంగ్ల రచయితల్లో ఒకడిగా కొనియాడబడే ఈయన ఆసక్తి కరమైన కథనంతోనూ, గుర్తుండిపోయే పాత్రలతోనూ ప్రపంచ వ్యాప్తంగా జీవితకాలంలో మంచి అభిమానులను సంపాదించుకున్నాడు. ఆయన రాసిన ప్రముఖ రచనలు : ది పిక్‌విక్ పేపర్స్– ఆలివర్ ట్విస్ట్ (పేరుపొందిన నవల). ది క్రిస్టమర్ కరోల్, డేవిడ్ కాపర్ ఫీల్డ్, బ్లీక్ హౌస్, హార్డ్ టైమ్స్, లిటిల్ డోరిట్, ఏ టేల్ ఆఫ్ టూ సిటీస్, గ్రేట్ ఎక్స్‌పెక్టేషన్స్.

వేటూరి ప్రభాకర శాస్త్రి



వేటూరి ప్రభాకరశాస్త్రి ఫిబ్రవరి 7, 1888 జన్మించి, ఆగష్టు 29, 1950న మరణించారు. స్వస్థలం కృష్ణా జిల్లా. ఆయన తెలుగు కవి, భాష పరిశోధకుడు, చరిత్రకారుడు, రచయిత, విమర్శకుడు, రేడియో నాటక రచయిత మరియు తెలుగు, సంస్కృత పండితుడు. చరిత్రలో లభ్యమౌతున్న మొట్టమొదటి తెలుగు పదము నాగబు అని కనుగొన్నది ఈయనే. సాహిత్య చరిత్ర ఆ జాతి మనోవికాస వైభవానికి చిహ్నం. వేటూరి ప్రభాకరశాస్త్రి గారి వంటి వ్యక్తి ప్రపంచ సాహితీ చరిత్రకు ప్రకాశము వంటి వారు. తెలుగు భాషా, చారిత్రక సాహిత్య నిర్మాణానికి అక్షరాలు మోసిన కూలీ. విమర్శనా వ్యాస రచనకు ఆద్యుడు. శృంగారశ్రీనాథం, క్రీడాభిరామం, బసవపురాణం, రంగ నాథ రామాయణం, తంజావూరి ఆంధ్ర రాజుల చరిత్ర, ప్రాచీనాంధ్ర శాసనములు తదితర రచనలు చేశాడు.

కృష్ణకాంత్



కృష్ణకాంత్ 28 ఫిబ్రవరి 1927న జన్మించి, 27 జూలై 2002న మరణించాడు. ఫిబ్రవరి 7 1990న ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. భారత ఉపరాష్ట్రపతిగాను, ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గాను వివిధ ఉన్నత పదవులు నిర్వహించిన రాజకీయ నాయకుడు. కృష్ణకాంత్ రాజకీయ జీవితం లాహోర్‌లో విద్యార్థిదశలో క్విట్ ఇండియా ఉద్యమంతో మొదలయింది. యువకునిగా భారత స్వాతంత్ర్య సమరంలో పాల్గొని తర్వాత రాజకీయాలలో ప్రవేశించాడు. ఇందిరాగాంధీ హయాంలో భారత జాతీయ కాంగ్రెస్‌లో ప్రవేశించి యంగ్ టర్క్ బ్రిగేడ్‌లో పాల్గొన్నాడు. భారత పార్లమెంట్‌లోను కాంగ్రెసులో వివిధ పదవులు నిర్వహించి తర్వాత కాలంలో జనతా పార్టీ మరియు జనతా దళ్‌లో చేరారు. కృష్ణకాంత్ పౌరహక్కుల సంఘానికి వ్యవస్థాపక జనరల్ సెక్రటరీగా జయప్రకాష్ నారాయణ్ ప్రెసిడెంట్‌గా 1976లో పనిచేశారు. అత్యవసర పరిస్థితిని ఎదిరించినందుకు 1975లో భారత జాతీయ కాంగ్రెసు నుండి బహిష్కరించబడ్డాడు. తర్వాత 1980 సంవత్సరం వరకు లోక్‌సభ సభ్యునిగా పనిచేశారు. ఇతడు రైల్వే రిజర్వేషన్స్, బుకింగ్స్ కమిటీకి ఛైర్మన్‌గా 1972–1976ల మధ్య పనిచేశాడు.

అమాత్యులూ... మా వెతలు తీర్చండి



– శిరందాసు నాగార్జున : 9440222914

- పోలీసులతో సమానంగా ఎండనక, వాననక బందోబస్తు
- అత్యవసర పని ఉండి ఒక్క రోజు రాకపోయినా జీతం కట్
- అనేక సందర్భాల్లో వీరికి భోజనం అందుబాటులో ఉండదు
- సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం హోం గార్డుల జీతాలు పెంచాలి
- తెలంగాణ ప్రభుత్వం జీఓ జారీ చేయడం జరిగింది

పోలీసులతో సమానంగా శాంతిభద్రతల విధులు నిర్వహిస్తూ కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్రంలోని హోం గార్డులు తమ జీతాలు పెరిగే సమయం వచ్చేసిందని ఆశగా ఎదరు చూస్తున్నారు. దేశంలోని అనేక రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రం తెలంగాణ కూడా దేశ అత్యున్నత న్యాయ స్థానం ఆదేశాలను అమలు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వానికి కూడా తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. పోలీసులతో సమానంగా బందోబస్తులో పాల్గొంటున్నా వారికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సదుపాయాలు లేవు. ఉద్యోగ భద్రతలేదు ఆరోగ్యబీమా లేదు. కనీస వేతనాలు అందడంలేదు. ఎటుంటి అలవెన్సులూ లేవు. అయితే వారికి పని చేస్తారన్న గుర్తింపు మాత్రం ఉంది. ఆ గుర్తింపేతోనే తమకు మంచి జరుగుతుందని భావిస్తున్నారు. పోలీసులకు సహాయపడేందుకు 1993లో హోం గార్డ్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి వీరు కూడా పోలీసులతో సమానంగా ఎండనక, వాననక రోడ్లపై బందోబస్తు, కార్యాలయాల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రాత్ర వేళల్లో గస్తీ వంటి అన్ని పనులను చేస్తూనే ఉన్నారు. ఇక రాష్ట్రపతి నుంచి ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి, మంత్రుల వరకు వారి పర్యటనల సమయంలో, పండుగలు, ఉత్సవాలు, అన్ని మతాల ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భారీ బహిరంగసభలు, సమ్మెలు, ఆందోళనల సందర్భంగా రోజుల తరబడి విధులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ఎస్పీ, డిఎస్పీ, సర్కిల్ పోలీస్ కార్యాలయాల్లో సేవలందిస్తున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొంటారు. అనేక సందర్భాల్లో వీరికి భోజనం కూడా అందుబాటులో ఉండదు. అయినా విధులు నిర్వహిస్తూనే ఉంటారు. విధుల నిర్వహణలో పోలీసుల పరిస్థితి కూడా ఇదేవిధంగా ఉంటుంది. అయితే వారికి జీతం, ఇతర అలవెన్సులు, సౌకర్యాలు ఉంటాయి. హోం గార్డులకు ఏ రకమైన అలవెన్సులు, సౌకర్యాలు లేవు. బందోబస్తు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లినా బస్ ఛార్జీలు కూడా ఇవ్వరు.

దేశంలో హోంగార్డుల పరిస్థితిని తెలుసుకున్న సుప్రీం కోర్టు 2015 మార్చి 11న, ఆ తరువాత 2016 మేలో ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం జీతం బేసిక్ రూ.16,400, డియర్ నెస్ అలవెన్స్(డీఏ) రూ.2950, ఇంటి అద్దె అలవెన్స్(హెచ్‌ఆర్‌ఏ) రూ.2000, వాషింగ్ అలవెన్స్ రూ.100 మొత్తం 21,450 చెల్లించాలని ఆదేశించింది. అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల ప్రకారం హోం గార్డులకు జీతాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ హోంగార్డ్ డీజీ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు గత ఏడాది లేఖలు రాశారు. దాంతో కొన్ని రాష్ట్రాలలో వేతనాలు పెంచారు. అలాగే పోలీసులకు మాదిరిగా ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నారు. సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం హోం గార్డులకు జీతాలు పెంచాలని గత ఏడాది నవంబర్‌లో ఒడిషాలో హోం గార్డ్ కమాండెంట్ జనరల్ ప్రభుత్వానికి లేఖ రాశారు. హోం గార్డులకు డెయిలీ డ్యూటీ అలవెన్స్ రూ.675 గా నెలకు జీతం 20,250కి పెంచుతూ జనవరి 31న తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంతే కాకుండా ప్రతి సంవత్సరం వెయ్యి రూపాయల జీతం పెంపు, ట్రాఫిక్ విధులు నిర్వహించేవారికి కాలుష్య ప్రమాద అలవెన్స్ కింద పోలీస్ కానిస్టేబుల్స్‌కు ఇచ్చే మాదిరిగా 30 గౌరవవేతనం ఇస్తారు. మహిళా హోం గార్డులకు మహిళా పోలీసులకు మాదిరిగా ఇద్దరు పిల్లల వరకు ఆరు నెలల ప్రసూతి సెలవులు, పురుష హోం గార్డులకు



పోలీసులకు మాదిరిగా 15 రోజులు పితృత్వవు సెలవులు ఇస్తారు. అంతేకాకుండా హోంగార్డులకు రెండు పడక గదుల ఇళ్లు నిర్మాణం, ఆరోగ్యబీమా సదుపాయం కల్పిస్తూ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఏపీలో దాదావు 15,363 మంది హోం గార్డులు ఉన్నారు. వారిలో 12,163 మంది శాంతిభద్రతల విభాగంలో, 3,200 మంది విజిలెన్స్, అగ్నిమాపక విభాగం, ఆర్టీసీ, పురావస్తు, దేవాలయాలు తదితర విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి వీరు అరకొర కూలీతోనే పని చేస్తూ అనేక ఇబ్బందులు పడుతూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. 2013 డిసెంబర్ వరకు వీరికి రోజుకు రూ.200 ఇచ్చేవారు. 2014 జనవరి నుంచి దానిని రూ.300కు పెంచారు. 2016 ఏప్రిల్ 1 నుంచి రూ.400లకు పెంచారు. వాషింగ్ అలవెన్స్ ని రూ.1000 నుంచి రూ.1500లకు పెంచారు. ప్రస్తుతం నెలకు రూ.12 వేలతో విధులు నిర్వహిస్తున్నారు. ఆరోగ్యం బాగోకగానీ, అత్యవసర పని ఉండి ఒక్క రోజు రాకపోయినా జీతం కట్ చేస్తారు. ఇంత దయనీయంగా వీరు బతుకుతున్నారు. సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం వేతనం, పోలీసులుగా గుర్తింపు, ఉద్యోగ భద్రత, కుటుంబం మొత్తానికి ఆరోగ్యబీమా, పోలీస్ కానిస్టేబుల్‌తో సమానంగా యూనిఫాం అలవెన్స్, బందోబస్తు సమయంలో వేతనంతోపాటు కరవుభత్యం, టీఏ, డీఏ, మరణానంతరం అంత్యక్రియ ఖర్చు రూ.15 వేలు, పోలీస్ కానిస్టేబుల్ ఎంపికలో హోం గార్డులకు 25 శాతం రిజర్వేషన్, వేతనంతో కూడిన సెలవులు, మహిళా హోం గార్డులకు ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరిగా ప్రసూతి సెలవులు, పిల్లల చదువులకు ఫీజు మాఫీ, పక్కా గృహాలు, పదవీ విరమణ చేసిన హోం గార్డుకు రూ.5 లక్షలు, చనిపోయిన హోంగార్డు కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తింపు, 5 ఏళ్లు సర్వీస్ పూర్తి చేసిన హోం గార్డుని కానిస్టేబుల్ శిక్షణకు పంపడం వంటివి వారు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో దేశంలోని పలు ఇతర రాష్ట్రాలతోపాటు తెలంగాణలో కూడా హోంగార్డుల వేతనం పెంచడంతో ఏపీ ప్రభుత్వం కూడా ఆలోచనలో పడినట్లు తెలుస్తోంది. హోంగార్డుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని గతంలో కూడా వారి జీతాల పెంపు అంశం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులతో చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం జీఓ జారీ చేయడంతో ఇక్కడి హోం గార్డులు తమకు సానుకూలంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆశగా ఎదురు చూస్తున్నారు. వారి ఆశలు ఫలించాలని ఆశిద్దాం.

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya, Surya Soudha,
Plot.No.185, MCH no. 258/1/185, Siddi vinayk nagar,
Opp:Hi-Tech City, Hyd-57
Mail: e d i t p a g e @



మోడీ వచ్చాక రికార్డు స్థాయికి పెట్రోలు ధర

న్యూఢిల్లీ: నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీయే సర్కారు గద్దెనెక్కాక, పెట్రోలు ధరలు రికార్డు స్థాయికి పెరిగాయి. లీటరు పెట్రోలు ధర ఇప్పుడు రూ. 78 నుంచి రూ. 81కి పైగా ఉంది. సోమవారం నాడు లీటరు పెట్రోలుపై 15 పైసలు, డీజిల్ పై 7 పైసల మేరకు ధర పెరిగింది. దీంతో ముంబైలో లీటరు పెట్రోలు ధర రూ. 81.17గా నమోదైంది. నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న వేళ, లీటరు పెట్రోలు ధర రూ. 72గా ఉంటే ఇప్పుడది 80 దాటేసింది. గడచిన నెల రోజుల వ్యవధిలోనే పెట్రోలు ధర 4 రూపాయలకు పైగా పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు బ్యారెల్ కు 132 డాలర్ల వద్ద ఉన్న సమయంలోనూ, పెట్రోలు ధర రూ. 70 నుంచి రూ. 75 మధ్యే ఉండగా, ఆ స్థాయితో పోలిస్తే, ప్రస్తుతం క్రూడాయిల్ ధర 60 డాలర్లకన్నా దిగువనే ఉన్నప్పటికీ, పెట్రో ఉత్పత్తుల ధరలు మాత్రం పెరుగుతూనే ఉన్నాయన్న విమర్శలు వస్తున్నాయి. ఇంటర్నేషనల్ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గుతున్న వేళ, పన్నులను పెంచుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖజానాను నింపుకునేందుకే చూశాయని, ఇప్పుడు ధరలు పెరుగుతుంటే మాత్రం పన్నులను సవరించడం లేదన్న విమర్శలు పెరుగుతున్నాయి.




6-2-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	34,630.72
గరిష్ఠం	34,850.21
కనిష్ఠం	36,621.67
ముగింపు	**34,195.94**
మార్పు (పా)	-561.22
మార్పు (శా)	-1.59

నిఫ్టీ	
ఆరంభం	10,295.15
గరిష్ఠం	10,581.25
కనిష్ఠం	10,308.50
ముగింపు	**10,498.25**
మార్పు (పా)	-168.30
మార్పు (శా)	-1.58

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,948.30	-182.95	-1.64
S&P BSE SENSEX Next 50	33,874.98	-571.50	-1.66
S&P BSE 100	10,854.75	-181.66	-1.65
S&P BSE Bharat 22 Index	3,683.50	-52.63	-1.41

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
AEGISLOG	269.15	+13.00	+5.08
RELIGARE	43.15	+2.05	+4.99
ADVENZYMES	256.80	+9.80	+3.97
VIPIND	351.15	+13.10	+3.88
BOMDYEING	230.80	+8.40	+3.78

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
VAKRANGEE	213.15	-23.65	-9.99
DBL	812.05	-72.95	-8.24
PCJEWELLER	391.50	-31.65	-7.48
IFCI	23.00	-1.80	-7.26
JPASSOCIAT	17.65	-1.35	-7.11

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
SBIN	291.50	211.93	7376854
TCS	2995.35	156.90	519635
MARUTI	8984.45	139.63	157644
PCJEWELLER	391.50	101.90	2594380
RELIANCE	892.75	92.21	1041277

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	64.0295	యూరో	79.7295
యన్	58.2200	పౌండ్	90.4033

తీవ్ర ఆందోళనలో భారత మదుపరులు

● భారీగా నష్టపోయిన యూఎస్ మార్కెట్ ● 400 పాయింట్లకు పైగా పతనమైన డౌజోన్స్ ● 3.8 శాతం దిగజారిన నాస్ డాక్ కాంపోజిట్ ● భారీగా అమ్మకాలకు పాల్పడుతున్న ఇన్వెస్టర్లు ● సెన్సెక్స్, నిఫ్టీలపైనా ప్రభావం

న్యూయార్క్ / ముంబై: అమెరికా మార్కెట్ భారీగా పతనమై ఇన్వెస్టర్ల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ఈ సీజన్ లో ఇప్పటికే 1,175 పాయింట్లు పడిపోయిన డౌజోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ సోమవారం నాడు మరో 400 పాయింట్లు పడిపోయింది. మరోవైపు ఎస్అండ్ పీ 500 కూడా నేల చూపులు చూస్తోంది. భారత కాలమానం ప్రకారం, ఉదయం 8 గంటల సమయంలో డౌజోన్స్ సూచిక 25,148 పాయింట్ల వద్ద కొనసాగుతూ, గత వారాంతపు ముగింపుతో పోలిస్తే ఒకటిన్నర శాతం దిగజారింది. ఎస్ అండ్ పీ 500 సూచిక, గత ఆరేళ్లలో ఎన్నడూ లేనంత పతనాన్ని నమోదు చేసింది. ఆగస్టు 2011 తరువాత ఈ ఇండెక్స్ 4.1 శాతం పతనాన్ని కళ్లజూడటం ఇదే తొలిసారి.

గత నెలలో రికార్డు స్థాయిలో ఉన్న మార్కెట్లు ఇంతలా పతనం కావడానికి ఇన్వెస్టర్లలో నెలకొన్న భయాందోళనలే కారణమని నిపుణులు వ్యాఖ్యానించారు. మరోవైపు నాస్ డాక్ కాంపోజిట్ 3.8 శాతం పడిపోయి 6,967 పాయింట్లకు చేరింది. ఇన్వెస్టర్లు పెద్దఎత్తున ఈక్విటీల విక్రయాలకు దిగుతుండటం ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లను కలవరపెడుతోంది. గత శుక్రవారం నాడు 665 పాయింట్లు పడిపోయిన డౌజోన్స్, గత వారంలో వడ్డీ రేట్లు పెరుగుతున్నాయని నివేదికలు వచ్చిన తరువాత అమ్మకాల వెల్లువ మొదలైంది. జనవరిలో గరిష్ఠ స్థాయిలో ఉన్న ఎన్నో కంపెనీలు, ఇప్పుడు ఆల్ టైమ్ హైతో పోలిస్తే, 5 నుంచి 10 నష్టాల్లో సాగుతున్నాయి. ఇక అమెరికా మార్కెట్ల సరళి, ఆసియా మార్కెట్లపై ప్రధానంగా మరో గంట తరువాత ప్రారంభమయ్యే సెన్సెక్స్, నిఫ్టీల ట్రేడింగ్ పై పడుతుందని విశ్లేషకులు హెచ్చరించారు.

సెన్సెక్స్ సూచిక ఆరంభంలోనే 300 పాయింట్ల వరకూ పతనం కావచ్చని అంచనా వేస్తున్నారు. బడ్జెట్ తరువాత సెంటిమెంట్ దెబ్బతిని, రెండు రోజుల్లో 1000 పాయింట్లకు పైగా పతనమైన సంగతి తెలిసిందే. ఆ ప్రభావం నుంచి ఇంకా కోలుకోకముందే అమెరికా మార్కెట్ల పతన వార్తలు మదుపరుల సెంటిమెంట్ ను హరిస్తున్నాయని మార్కెట్ పండితులు వ్యాఖ్యానించారు.



ప్రధానంగా శుక్రవారం విడుదలైన అమెరికా జాబ్స్‌డేటా మార్కెట్ సెంటిమెంట్‌ను బాగా దెబ్బతీసింది. 2009 తర్వాత అమెరికాలో వేతనాలు వేగంగా పెరిగిపోతున్నాయని దీనిలో పేర్కొన్నారు. దీంతో ద్రవ్యోల్బణం పెరిగిపోయే ప్రమాదం ఉండటంతో భారీగా అమ్మకాలకు పాల్పడ్డారు. ఫలితంగా డోజోన్స్, నాస్‌డాక్‌లు భారీ నష్టాలను నమోదు చేశాయి.

దీనికితోడు అంచనాలకు మించిన వేగంతో ఫెడ్ వడ్డీ రేట్లను పెంచడంతో అమెరికాలో బాండ్ల లాభదాయకత పెరిగింది. ఫలితంగా షేర్ల కంటే ఇవే ఆకర్షణీయంగా ఉన్నాయి. ఇవి అభివృద్ధి చెందుతున్న దేశాల మార్కెట్లపై, కమోడిటీ సూచీలపై కూడా ప్రభావం చూపాయి.

కాగా, ఇప్పటికే ఎల్‌టీసీజీతో మార్కెట్లో దీర్ఘకాలిక పెట్టుబడులుగా మారే వాటాలను పెట్టుబడి దారులు భారీగా విక్రయిస్తున్నారు. దీనికి తోడు కంపెనీలు కూడా ఇతర కంపెనీల్లో పెట్టిన క్రాస్ హోల్డింగ్స్‌ను వదిలించుకుంటున్నాయి. మరోపక్క మార్కెట్ విలువ రోజురోజుకూ పతనం అవుతుండటంతో సంపన్న ఇన్వెస్టర్లు వీలైనంత త్వరగా షేర్లను అమ్మేసే క్రమంలో మార్కెట్లు మరింత కుంగుతున్నాయి. దీనికి ప్రపంచ మార్కెట్ల భయాలు కూడా తోడయ్యాయి. త్వరలో జరగబోయే ఆర్‌బీఐ పరపతి సమీక్షలో కూడా కఠిన నిర్ణయాలు ఉంటాయనే ప్రచారం మార్కెట్లను హడలెత్తిస్తోంది. ఇది నిజమై వడ్డీ రేట్లు పెరిగితే నగదు లభ్యత మరింత ప్రియమవుతుంది. ద్రవ్యోల్బణం 17నెలల్లో అత్యధిక స్థాయిలో నమోదు కావడం కూడా ఆర్‌బీఐ కఠిన నిర్ణయాలకు కారణమవుతుందని భావిస్తున్నారు. సూచీలు ఇప్పటికే అధిక విలువ వద్ద (ఓవర్ ప్రైసింగ్) ట్రేడ్ అవుతున్నట్లు ఇటీవల ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ కూడా తెలిపారు. ఆర్థిక సర్వే సందర్భంగా మార్కెట్లో దిద్దుబాటు తప్పదని పేర్కొన్నారు. దీనికి తగినట్లే బడ్జెట్ మర్నాటి నుంచే సూచీలు నేల చూపులు చూస్తున్నాయి. మారో వారం పదిరోజుల్లో మార్కెట్లు మళ్లీ స్థిమిత పడతాయని నిపుణులు అంచనావేస్తున్నారు.

మొబైల్ డేటా స్పీడ్‌పై నిర్ణయం ఎలా?

● ఏ విధంగా పరీక్షిస్తున్నారో చెప్పాలంటూ ట్రాయ్ ఆదేశాలు ● పారదర్శకత, కచ్చితత్వం అవసరం ● అప్పుడే వినియోగదారులు సరైన నిర్ణయం తీసుకోగలరన్న ట్రాయ్ ● ట్రాయ్ పరీక్షలకు, ప్రైవేటు సంస్థలకు పోలని లెక్కలు

న్యూఢిల్లీ: దేశీయ టెలికం ఆపరేటర్ల డేటా స్పీడ్ ను ఏ విధంగా పరీక్షిస్తున్నారో చెప్పాలంటూ సర్టిఫికెషన్ సంస్థలను ట్రాయ్ ఆదేశించింది. ఒక్కో సంస్థ ఒక్కో టెలికం నెట్ వర్క్ టాప్ స్పీడ్ లో ఉందంటూ ఇస్తున్న ధ్రువీకరణలు వినియోగదారుల్లో గందరగోళానికి దారితీస్తున్నాయి. ముఖ్యంగా ట్రాయ్ తాను సొంతంగా



చేస్తున్న పరీక్షల్లో రిలయన్స్ జియో 4జీ నెట్ వర్క్ దేశంలోనే వేగవంతమైన డేటా నెట్ వర్క్ గా తేలుతోంది. అమెరికాకు చెందిన ఊక్ల సంస్థ భారతీ ఎయిర్ టెల్ నెట్ వర్క్ కు దేశంలోనే అత్యంత వేగవంతమైన నెట్ వర్క్ గా గతేడాది సర్టిఫికేషన్ ఇవ్వడం వివాదానికి దారితీసింది. ఊక్ల సంస్థ విధానాలను తప్పుబట్టిన జియో దీనిపై కోర్టులో పిటిషన్ ను కూడా దాఖలు చేసింది. అయితే ఆ తర్వాత కోర్టు ఈ పిటిషన్ ను కొట్టేసింది. అయితే, తమ పరీక్షలు చాలా కచ్చితమైనవని ఊక్ల చెబుతోంది.

ఈ పరిణామాల నేపథ్యంలో డేటా స్పీడ్ ధ్రువీకరణకు అనుసరిస్తున్న విధానాలను గురించి పారదర్శకంగా వెల్లడించాలని, దీంతో వినియోగదారులు సరైన నిర్ణయం తీసుకోగలరని ట్రాయ్ పేర్కొంది. ఇంటర్నెట్ స్పీడ్ అన్నది 4జీ బ్రాడ్ బ్యాండ్ అనుభవానికి సంబంధించిన ప్రాథమిక అంశం. దేశంలో డేటా వినియోగం గణనీయంగా మారిపోయింది. బ్రాడ్ బ్యాండ్ సేవల్ని కొలిచేందుకు కచ్చితత్వం అవసరం. వినియోగదారులు సరైన నిర్ణయం తీసుకోవడానికి ఇది తోడ్పడుతుంది అని ట్రాయ్ ఈ రోజు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

మార్కెట్లో హెచ్‌టీసీ యు 11 ప్లస్



న్యూఢిల్లీ: ప్రముఖ స్మార్ట్ ఫోన్ల ఉత్పాదక సంస్థ హెచ్‌టీసీ తాజాగా హెచ్‌టీసీ యు11 ప్లస్ ఫోనును మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఈ ఫోనుద్వారా మరిన్ని చిత్రాలు, గేమ్స్, ఫొటోలు చూస్తూ జీవితాన్ని మరింత ఆనంద మయం చేసుకోవచ్చని తెలిపింది. 6 ఇంచుల డిస్‌ప్లే, గిగాటిక్ బ్యాటరీ, స్టన్నింగ్ సర్ఫేస్ బాడీ, మరింత స్లిమ్మింగ్‌తో కూడి రూపొందించామని పేర్కొంది. ఫిబ్రవరి 7 నుంచి ఫ్లిప్‌కార్ట్‌లో ఈ ఫోను అందుబాటులో ఉంటుందిన తెలిపింది. దీని ధర రూ. 56,990 అని ప్రకటించింది బ్లాక్ కలర్ కలిగిన డివైజ్‌ను కూడా త్వరలో విడుదల చేయనున్నట్లు పేర్కొంది. అత్యధిక సామర్థ్యంతో కూడిన బ్యాటరీని ఈ స్మార్ట్ ఫోనుకు అనుసంధానం చేసినట్లు తెలిపింది.

అమెజాన్ డాట్ ఇన్‌తో ప్రేమ స్ఫూర్తి



హైదరాబాద్: కొద్దిరోజుల్లో ప్రేమికుల రోజు రాబోతోంది. అప్పుడు మీ ప్రియమైనవారి ఎదుట ప్రేమను వ్యక్తం చేయాల్సి ఉంటుంది.అందుకే అమెజాన్ డాట్ ఇన్ వాలంటైన్స్ డే స్టోర్‌ను ప్రారంభించింది. దీనిలో విస్తృతమైన బహుమతులు, సంబంధిత సలహాలు ఉన్నాయి. ఇవన్నీ రాబోయే ఫిబ్రవరి 14కోసం వేచిచూస్తున్నాయి. ప్రేమను ప్రతిబించేవిధంగా రోజాపూలు, చాక్లెట్లు, టెడ్డీబేర్, స్టఫ్ టాయిస్ ఈ స్టోర్‌లో అందుబాటులో ఉన్నాయి. ఫిబ్రవరి 7న వాలంటైన్స్ వీక్ ప్రారంభం కానుంది ఈ నేపథ్యంలో తమ ప్రియమైనవారికి బహుమతులు అందించే సందడి మొదలైంది. ఈ బహుమతుల విక్రయాలపై 25 నుంచి 70శాతం వరకూ రాయితీ ఇస్తున్నట్లు అమెజాన్ తెలిపింది.

దివ్యాంగుల క్రీడాపోటీలలో ఫైర్‌ఫాక్స్ భాగస్వామ్యం

హైదరాబాద్: ప్రముఖ ఫైర్‌ఫాక్స్ బైక్స్ తాజాగా అడ్వెంచర్స్ బియాండ్ బార్రియర్స్ ఫౌండేషన్(ఏబీబీఎఫ్) జతకట్టి ఎవ్విరిడే ఎబిలిటీ హైదరాబాద్ ఎడిషన్‌లో భాగస్వామ్యం వహిస్తున్నట్లు ప్రకటించింది. దీనిలో భాగంగా ఈ నెల 10న గచ్చిబౌలిలో ఖాజాగూడ రాక్ క్లైంబింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు రాక్ క్లైంబింగ్ యాక్టివిటీ చేయనున్నారు. గతంలో ఇటువంటి కార్యక్రమాన్ని ముంబై, గుర్గావ్, బెంగళూరులో నిర్వహించారు. దివ్యాంగులలో మరింత ధైర్యాన్ని పెంపొందించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఫైర్ ఫాక్స్ తెలిపింది.

హార్లిక్స్ గ్రోత్ నూతన ప్రచారం



ముంబై: చిన్నారుల్లో పోషకాహార లేమిని నివారించేందుకు, వారి ఎదుగుదలకు తోడ్పాటునందించేందుకు ప్రభుత్వ ఎంతగానో కృషి చేస్తోంది. దీనికి మద్దతుగా హార్లిక్స్ గ్రోత్ ప్రచారకార్యక్రమాలను నిర్వహిస్తోంది. హార్లిక్స్ గ్రోత్ చిన్నారుల ఎదుగుదలకు సాయంపడుతుందని సంస్థ తెలిపింది. ఇటీవల విడుదలైన గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక ప్రకారం 5 ఏళ్ల కన్నా తక్కువ వయసు కలిగినవారిలో పౌష్టికాహార లేమి ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. దీనిని అధిగమించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. కాగా హార్లిక్స్ గ్రోత్ అనేది అంతర్జాతీయ బాలల నిపుణులు రూపొందించిన ఆహారమని హార్లిక్స్ పేర్కొంది.

బంగారు ఆభరణాలకు తగ్గని క్రేజ్

● కొత్త శిఖరాలకు బంగారం డిమాండ్ ● మొత్తం డిమాండ్ 727 టన్నులు ● 9 శాతం అధికం ● ఆభరణాలకు వినియోగించినది 504 టన్నులు ● ప్రపంచ స్వర్ణ మండలి వెల్లడి



న్యూఢిల్లీ: దేశంలో బంగారం డిమాండ్ గతేడాది (2017లో) 727 టన్నులకు చేరినట్టు ప్రపంచ స్వర్ణ మండలి భారత విభాగం డైరెక్టర్ సోమసుందరం వెల్లడించారు. ఇది అంతకముందు సంవత్సరంలో ఉన్న గణాంకాల కంటే 9.1 శాతం ఎక్కువ. సానుకూల వాతావరణం, దంతేరస్, పండుగల కారణంగా డిమాండ్ పెరిగినట్టు పేర్కొన్నారు. డిమాండ్ ప్రధానం గా ఆభరణాల వల్లే పెరిగింది. జీఎస్టీ సమస్య సర్దుకోవడం, స్టాక్ మార్కెట్ల ర్యాలీ, జీడీపీ వృద్ధి తదితర అంశాలతో వినియోగదారుల సెంటిమెంట్ మెరుగుపడింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అని సోమసుందరం వివరించారు. బంగారు ఆభరణాల విక్రయా నికి యాంటీ మనీలాండరింగ్ చట్టాన్ని మినహాయించడం వల్ల డిమాండ్ పెరిగినట్టు ఆయన చెప్పారు. ఆభరణాల డిమాండ్ 12 శాతం వృద్ధితో 562.7 టన్నులుగా ఉంది. 2016లో ఇది 504.5 టన్నులే. విలువ పరంగా ఆభరణాల మార్కెట్ 9 శాతం వృద్ధితో రూ.1,48,100 కోట్లకు చేరుకుంది.పరిమితమైంది.

మార్ష్‌మాలోను వెనక్కి నెట్టేసిన ఆండ్రాయిడ్ నౌగట్: ఆండ్రాయిడ్ నౌగట్ 18 నెలల క్రితమే విడుదల కాగా ఆలస్యమైనా, ఎట్టకేలకు నంబర్ 1 స్థానానికి చేరుకుంది. ఇన్నాళ్లూ అత్యధిక ఫోన్లలో మార్ష్ మాలోనే వాడుతున్నారు. ఇప్పటికీ నౌగట్ తర్వాత ఎక్కువ ఆండ్రాయిడ్ ఫోన్లు మార్ష్ మాలో వెర్షన్ పైనే నడుస్తున్నట్టు గణాంకాలు చూస్తే తెలుస్తోంది. ఈ మేరకు గూగుల్ ఫిబ్రవరి చార్ట్ విడుదల చేసింది. ఇక ఆండ్రాయిడ్ అత్యంత తాజా వెర్షన్ ఓరియో కేవలం ఒక శాతం ఫోన్లలోనే చేరింది. ఆండ్రాయిడ్ నౌగట్ (రెండు వెర్షన్లు 7, 7.1 కలిపి) మార్కెట్ షేరు (వినియోగం) తాజాగా 28.5 శాతానికి చేరింది. మార్ష్ మాలో మార్కెట్ షేరు 28.1 శాతంగా ఉంది. ఇక ఆండ్రాయిడ్ లాలీపాప్ మార్కెట్ వాటా ఇప్పటికీ 24.6 శాతం స్థాయిలో ఉండడం విశేషం.

రెనాల్ట్ ఇండియా సూపర్‌హీరోస్ కేడబ్ల్యుడీ



న్యూఢిల్లీ: దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అటోమోటివ్ బ్రాండ్ అయిన రెనాల్ట్ ఇండియా ఇటీవల రెనాల్ట్ కేడబ్ల్యుడీ గ్లోబల్ కార్‌తో చరిత్ర సృష్టించింది. ఇది ఎంతో నవ్యతలొలికిస్తూ వినియోగదారులకు అందుబాటులో ఉండేకారని సంస్థ తెలిపింది. ఈ నేపథ్యంలో 2 లక్షలకు మించిన కార్లను విక్రయించినట్లు పేర్కొంది. రెనాల్ట్ ఇండియా తాజాగా కేడబ్ల్యుడీ సూపర్ హీరో ఎడిషన్‌ను మార్కెట్‌లోకి ఆవిష్కరించింది. ఈ సందర్భంగా రెనాల్ట్ ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కంట్రీ సీఈవో సుమిత్ షాహ్నె మాట్లాడుతూ నూతనంగా మార్కెట్‌లోకి విడుదల చేసిన క్విడ్ సూపర్ హీరో ఎడిషన్ వినియోగదారులను మరింత ఆకట్టుకుంటుందని నమ్ముతున్నామని తెలిపారు.

విస్తరణ ప్రణాళికల్లో స్టెరిలైట్ పవర్



హైదరాబాద్: స్టెరిలైట్ పవర్, తెలంగాణా రాష్ట్రంలో 400 కెవి డి/సి నిజామాబాద్-శంకరపల్లి, 400 కెవి మహేశ్వరమ్-మహబూబ్ నగర్ లైన్ల బాధ్యతలు షెడ్యూల్ కంటె ముందుగానే విజయవంతంగా స్వీకరించింది. సంస్థ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా ఈ ప్రాజెక్టులను స్వీకరించిన స్టెరిలైట్, రాష్ట్రంలోని వినియోగదారులకు విశ్వసనీయమైన, నాణ్యత కలిగిన విద్యుత్తుని అందించే పరిపూర్ణమైన సిస్టమ్‌ని అందించిందని సంస్థ గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బియు, సి.ఇ.ఓ. వేద్ తివారి వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ అవసరాలు తీర్చేలా సకాలంలో అప్ గ్రేడ్ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ ప్రణాళికకు సంబంధించి, ప్రస్తుతం ఉన్న 15 సంవత్సరాల కంటె పాత పరికరాలను మార్చనున్నట్టు తెలిపారు. కాగా స్టెరిలైట్ ఇప్పటివరకూ ఇండియా, బ్రెజిల్ లలో మొత్తం 13 ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తిచేసింది.

ఉబెర్ రోడ్డు భద్రత అవగాహన ప్రోగ్రామ్



ముంబై: ప్రపంచంలో అతిపెద్ద ఆన్ డిమాండ్ రైడ్ షేరింగ్ కంపెనీగా పేరొందిన ఉబర్ తాజాగా రోడ్డు భద్రతా కార్యక్రమాల్లో తన భాగస్వామ్యాన్ని ప్రకటించింది. కేంద్ర రోడ్డు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ సమక్షంలో ఈ భాగస్వామ్య ప్రకటన జరిగింది. దీనిలో భాగంగా ఉబర్ ప్రభుత్వం చేపట్టే రోడ్డు భద్రతా అవగాహనా కార్యక్రమాల్లో పాలుపంచుకోనుంది. ఉబర్ యాప్, సోషల్ మీడియా ద్వారా ఈ ప్రచారం సాగించనుంది. డ్రంక్ అండ్ డ్రైవ్, సీటు బెల్టు మొదలైనవాటిపై ఉబర్ అవగాహన కల్పించనుంది. దేశవ్యాప్తంగా ఈ ప్రచారాన్ని కొనసాగించనున్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా నితిన్ గడ్కరీ మాట్లాడుతూ దేశంలో ప్రతీయేటా 5 లక్షల ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని నియంత్రించేందుకు అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

ఆగని బిట్ కాయిన్ పతనం

7,000 డాలర్ల లోపునకు క్రిప్టోకరెన్సీ

● 6,853 డాలర్లకు క్షీణించిన ధర ● 5,000 డాలర్ల వరకూ పడిపోవచ్చన్న అంచనాలు ● దేశాల కఠిన నియంత్రణలతో పడిపోతున్న ధర ● క్రిప్టో కరెన్సీ కోర్సులకు డిమాండ్ ● ఆరు నెలల్లో 290 శాతం పెరిగిన ఉద్యోగ అవకాశాలు ● పెరుగుతున్న బ్లాక్ చెయిన్ టెక్నాలజీ వినియోగం ● భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగాలు: ఇండీడ్ ఇండియా

న్యూఢిల్లీ: ఊహాజనిత కరెన్సీ అయిన క్రిప్టోకరెన్సీ 900 డాలర్ల నుంచి 20,000 డాలర్లకు ఒక్క ఏడాదిలోనే పెరిగి ఇన్వెస్టర్లను ఊహల్లో విహరింపజేసిన బిట్ కాయిన్... పీచేముడ్ తీసుకుని పతనమవుతూనే ఉంది. ఈ రోజు లగ్జెంబర్గ్ బిట్ స్టాంప్ ఎక్స్చేంజ్ లో ఒక బిట్ కాయిన్ ధర 6,853.53 డాలర్లకు (సుమారు రూ.4.41లక్షలు) పడిపోయింది. గత డిసెంబర్ లో దీని గరిష్ఠ ధర 20,000 డాలర్లు (రూ.12.86 లక్షలు)తో పోల్చి చూస్తే విలువ మూడింట రెండొంతులు ఆవిరైపోయింది. మన దేశంలోనూ బిట్ కాయిన్ పరుగులకు ఆకర్షితులై ఇన్వెస్ట్ చేసే వారి సంఖ్య గడిచిన ఏడాదిలో గణనీయంగానే పెరిగింది.

ప్రపంచ ఆర్థిక రంగానికి, దేశాల అధికారిక కరెన్సీలకు హానికరంగా మారిన దీనిపై కఠిన చర్యలకు పలు దేశాలు ప్రయత్నిస్తుండడం పతనానికి కారణం. ముఖ్యంగా బ్రిటన్, అమెరికాలోని బ్యాంకులు క్రెడిట్ కార్డుల ద్వారా బిట్ కాయిన్ల కొనుగోలుకు బ్రేక్ వేయడం, మన దేశంలోనూ బిట్ కాయిన్ ను అనుమతించేది లేదని కేంద్రం స్పష్టం చేయడం తదితర కారణాలు ఈ డిజిటల్ కరెన్సీ విలువను తుడిచిపెట్టేస్తున్నాయి. సాంకేతికంగా చూస్తే బిట్ కాయిన్ విలువ 5,000 డాలర్ల వరకు క్షీణించే అవకాశాలున్నాయని నిపుణులు చెబుతున్నారు.

కాగా, బిట్ కాయిన్, రిపుల్, ఎథీరియం తదితర క్రిప్టోకరెన్సీలకు ఇటీవలి కాలంలో ప్రపంచ వ్యాప్తంగా ఇన్వెస్టర్లలో క్రేజ్ ఏర్పడింది. ఫలితంగా ఇవి భారీ ర్యాలీ చేశాయి. క్రిప్టోకరెన్సీలు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఆధారంగా పనిచేస్తాయి. ఎంత పెద్ద ఆర్థిక లావాదేవీలు అయినా సులభంగా చేసుకునే వీలుంటుంది. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ వినియోగం పెరగడంతో ఈ రంగంలో ఉపాధి అవకాశాలు, కోర్సులకు డిమాండ్ ఏర్పడింది.

ఎడ్యురేకలో 350 మంది ఐదు నెలల కోర్సులో ప్రవేశాలు పొందగా, ఇంటెల్లిపాట్‌లో 500 మంది చేరారు. సింప్లి లెర్న్ నెల క్రితం కోర్సు ప్రారంభించగా 100 మంది చేరిపోయారు. గత వారం అకాడ్ గ్లిడ్ సైతం కోర్స్ ను ప్రారంభించింది.




క్రిప్టోకరెన్సీలకు ఆధారమైన బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ప్రాచుర్యం సంతరించుకోవడంతో ప్రస్తుతం దీన్ని ఫైనాన్స్, స్మార్ట్ కాంట్రాక్టులు, డిజిటల్ గుర్తింపులకు వాడుతున్నారు. బ్లాక్ చెయిన్ టెక్నాలజీలో డిజిటల్ లెడ్జర్లు నిర్వహించే అవకాశం కూడా ఉంది. 2017 నవంబర్ కు ముందు ఆరు నెలల కాలంలో బ్లాక్ చెయిన్ ఉద్యోగాలు 290 శాతం పెరిగినట్టు రికట్ మెంట్ వేదిక అయిన ఇండీడ్ తెలిపింది. బ్లాక్ చెయిన్ డెవలపర్, బ్లాక్ చెయిన్ కన్సల్టెంట్, సిస్టమ్ ఆర్కిటెక్ట్ అన్నవి టాప్ ఉద్యోగాలుగా పేర్కొంది. బ్లాక్ చెయిన్ ఆధారిత ఉత్పత్తులు, సేవల మార్కెట్ అంతర్జాతీయంగా 2022 నాటికి 7.7 బిలియన్ డాలర్ల (సుమారు రూ.50,000 కోట్లు) స్థాయికి చేరుతుందని ఇండీడ్ ఇండియా ఎండీ శశికుమార్ తెలిపారు. దీంతో భవిష్యత్తులో ఈ రంగంలో మరిన్ని ఉద్యోగాలు వస్తాయన్నారు.

హాట్ ఎస్3ని ఆవిష్కరించిన ఇన్ఫినిక్స్



ముంబై: స్మార్ట్‌ఫోన్ల మార్కెట్‌లో నూతన ఒరవడి సృష్టించిన తాజాగా హాట్ ఎస్3 ఫోనును ఆవిష్కరించింది. దీనిని గ్లోబల్ ప్రొడక్ట్‌గా సంస్థ పేర్కొంది. ఈ స్మార్ట్ ఫోను రెండు వేరియంట్స్‌లో లభిస్తుందని 3జీబీ ప్లస్ 32 జీబీ కలిగిన ఫోను ధర రూ 8,999 అని, అలాగే 4జీబీ ప్లస్ 64 జీబీ స్టోరేజ్ కలిగిన ఫోను ధర రూ. 10,999 అని సంస్థ పేర్కొంది. తక్కువ కాంతిలోనూ అద్భుతమైన సెల్ఫీలు తీసేలా ఈ ఫోనును రూపొందించినట్లు తెలిపింది. ఈ సందర్భంగా ఇన్ఫినిక్స్ ఇండియా సీఈవో అనీష్ కపూర్ మాట్లాడుతూ ఇన్ఫినిక్స్‌కు విపరీతమైన ఆదరణ లభిస్తున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలోనే విడుదల చేసిన హాట్ ఎస్ 3 కి కూడా ఆదరణ లభిస్తుందన్నారు.

కేస్ట్రాల్ నాల్గవ త్రైమాసిన ఫలితాలు విడుదల



ముంబై: ప్రముఖ కేస్ట్రాల్ ఇండియా లిమిటెడ్ తాజాగా 2017తో ముగిసిన నాల్గవ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. అక్టోబర్-డిసెంబర్ 2017లో పన్నులకు ముందు వచ్చిన లాభం 30.7శాతం పెరిగి రూ. 196.7 కోట్లుగా నమోదైంది. గత సంవత్సరం ఇదే సమయానికి రూ. 151.3 కోట్లను ఆర్జించింది. అలాగే నికర అమ్మాకలు 24శాతం పెరిగాయి. గత ఏడాదిలో ఇదే త్రైమాసికంలో 6శాతం నెట్ సేల్స్ నమోదయ్యాయి. తాజాగా సమావేశమైన క్యాస్ట్రాల్ బోర్డ్ డైరెక్టర్స్ ప్రతీవాటాపై రూ. 2.50 డవిడెండ్ ప్రకటించారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డార్మెన్ మాట్లాడుతూ గత ఏడాది ద్వితీయార్థంలో సంస్థ గుర్తింపదగిన టర్నోవర్ సాధించినట్లు తెలిపారు.

సి.పి.యస్ రద్దుకై 10 న మహాధర్నా

- భారీ సంఖ్యలో ఉద్యోగులు తరలి వచ్చి విజయవంతం చేయండి
- ఎన్.జి.వో నగర ఆ్యధ్యక్షులు కోనేరు రవి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సి.పి.యస్) రద్దు చేయాలని కోరుతూ పెన్షన్ సాధన సమితి పిలువు మేరకు ఈ నెల 10వ తేదిన నిర్వహిస్తున్న మహాధర్నా కార్యక్రమానికి భారీ సంఖ్యలో ఉద్యోగులు తరలివచ్చేలా కృషి చేయాలని ఎ.పి.ఎన్.జి.వో ఆసోసియేషన్ నగర అధ్యక్షులు కోనేరు రవి తెలిపారు. ఎ.పి.ఎన్.జి.వో ఆసోసియేషన్ నగర శాఖ కార్యవర్గ సమావేశం మంగళవారం నగరంలోని సిదార్ధ మెడికల్ కాలేజి సమావేశ మందిరంలో నిర్వహించారు. సమావేశానికి ఆధ్యక్షత వహించిన కోనేరు రవి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్తుకు ప్రశ్నార్ధకంగా మారిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయడానికి దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉద్యమంలో భాగంగా ఈ నెల 10వ తేదిన నగరంలోని ఆలంకార్ సెంటర్ నందు గల ధర్నాచౌక్‌లో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా, రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించడం జరిగిందన్నారు. నగరంలో నిర్వహించే మహాధర్నా కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయవలసిన బాధ్యత నగర కార్యవర్గ సభ్యులపై ఉందన్నారు. ధర్నా కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి తరలి వచ్చే ఉద్యోగులకు ఎటువంటి ఆసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధర్నా విజయవంతం ద్వారా ప్రభుత్వానికి ఉద్యోగుల వాణిని వినిపించి సిపియస్ రద్దుకై సమైఖ్య పోరాటం ద్వారా నాయకత్వ పటిమను చూపాలని తెలిపారు. అనంతరం మహాధర్నా కార్యక్రమంపై ముద్రించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. నగర కార్యదర్శి జె.స్వామి మాట్లాడుతూ సిపియస్ విధానాన్ని అమలు చేయడం వల్ల ఉద్యోగులకు జరిగే నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన దరిమిలా సిపియస్ ఉద్యోగులకు ఫ్యామిటీ పెన్షన్, గ్రాట్యుయూటిని మంజూరు చేయడం కొంత ఊరట కలిగించినప్పటికి పూర్తి స్థాయిలో సిపియస్‌ను రద్దు చేసే వరకు పోరాటం చేయవలసిన అవసరం ఉందన్నారు. పిఆర్‌సి బకాయిల విడుదల, నూతన పిఆర్‌సి కమిటీ నియామకం, పూర్తిస్థాయిలో హెల్త్ కార్డుల అమలు వంటి ఉద్యోగుల సమస్యలపై ఎన్.జి.వో ఆసోసియేషన్ జిల్లా, రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, సమస్యలను త్వరలో పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి హామి ఇవ్వడం జరిగిందన్నారు. ఎ.పి.ఎన్.జి.వో ఆసోసియేషన్‌లో ఉద్యోగుల సభ్యత్వం నమోదు, ఎన్‌జివో సమాచారం చందా స్వీకరణ వంటి విషయాలపై దృష్టి సారించాలని కోరారు.


అతి త్వరలో జెట్ సిటీ

- తొలిదశకు రూ.143.37కోట్లు
- 6.45లక్షల చదరపుఅడుగుల నిర్మాణం
- జక్కంపూడిలో 265 ఎకరాల కేటాయింప
- ముఖ్యమంత్రి చంద్రబాబు

విజయవాడ, సూర్య బ్యూరో : దేశంలోనే ప్రథమంగా నిర్మిస్తున్న జక్కంపూడి ఆర్థిక నగరాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. తొలిదశలో టెండర్లను పిలిచి అప్పగించేందుకు ఏర్పాటు చేశారు. తొలిదశలో రూ.143.37కోట్లతో 6.45 లక్షల చదరవు అడుగుల నిర్మాణాలను చేపట్టనున్నారు. ప్రత్యేకంగా జక్కంపూడి ఎకనమిక్ టౌన్‌షిప్ డెవలప్‌మెంట్ కోపరేషన్ లిమిటెడ్గ (జెఈటీడీసీఎల్)ను స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ)గా ఏర్పాటు చేశారు. తొలిదశలో 6.30 ఎకరాల్లో నిర్మాణాలను చేపట్టనున్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనతో పాటు స్థానికంగానే మెరుగైన జీవన ప్రమాణాలతో నగర జీవనశైలికి అనుగుణంగా నిర్మించనున్నారు. దీనికి సంబంధించిన బృహత్తర ప్రణాళిక రూపొందించారు. ఈ ప్రాజెక్టును ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో (పీపీపీ) ఏర్పాటు చేయనున్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు, వ్యాపారులకు ఇక్కడ పరిశ్రమలు, ఆర్థిక యూనిట్లు నెలకొల్పేందుకు అవకాశం కల్పించనున్నారు. రాష్ట్ర పట్టణ మౌలిక వసతులు అభివద్ధి కల్పన సంస్థ (ఏపీ టిట్కో) బహత్తర ప్రణాళికను రూపొందించింది. తొలిసారి ప్రయోగాత్మకంగా చేపట్టిన ఆర్థిక నగరానికి రాష్ట్ర ప్రభుత్వం 265 ఎకరాలను కేటాయించింది. ఇప్పటికే 160 ఎకరాల వరకు అప్పగించినట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే జక్కంపూడిలో కేంద్ర ప్రభుత్వ˘గృహ నిర్మాణాలు చేపట్టాలని భావించారు. విజయవాడ బస్టాండ్గ నుంచిజక్కంపూడి సుమారు 15 కిలోమీటర్ల దూరం. జక్కంపూడి సర్వే నెంబర్లు 88, 266 నుంచి 273వరకు జక్కంపూడి గ్రామంలో 153.11 ఎకరాలను, వేమవరం గ్రామానికి చెందిన సర్వేనెంబరు 104/1లో 81.45 ఎకరాలను కేటాయించింది. ఈ భూములను ఉచితంగానే ప్రభుత్వం అందించింది. ఆర్థిక, హరిత, నీలి నగరంగా జెట్ సిటీ ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందించారు. 60శాతం హరితం, నీరు ఉండే విధంగా రూపొందించారు. 40శాతం విస్తీర్ణంలోనే నిర్మాణాలు ఉంటాయి. జెట్ సిటీలో చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, ఆర్థిక యూనిట్లు ఏర్పాటు చేస్తారు. ప్రధానంగా సాంకేతిక తరహా యూనిట్లు, గార్మెంట్స్, ఇతర ఆర్థిక యూనిట్లు ఉంటాయి. ఇప్పటి వరకు 321 దరఖాస్తులు అందాయని జెట్ సిటీ కార్పొరేషన్ ఎండీ తెలిపారు. దాదావు 25,41,500 చదరవు అడుగుల బిల్డప్ ఏరియా అవసరమని అభిప్రాయపడ్డారు. మిలియన్ చదరవు అడుగుల స్థలాన్ని నిర్మించాలని జెట్ సిటీ కార్పొరేషన్ బోర్డు నిర్ణయించింది. దీనికి 25 ఎకరాల వరకు అవసరం ఉంటుందని భావించింది. జెట్ సిటీలో మొత్తం 1000 పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు చేస్తారు. 20 లక్షల చదరవు అడుగుల విస్తీర్ణంలో పారిశ్రామిక, ఆర్థిక యూనిట్లు నిర్మాణం చేయాలనేది లక్ష్యం. జెట్ సిటీలో పారిశ్రామిక యూనిట్లు, ఆర్థిక యూనిట్లు ఏర్పాటు చేయడం ద్వారా మొత్తం 22 వేల మందికి ఉద్యోగాలను కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

తిరుపతిలో వాగ్దానానికి కట్టుబడి ఉండాలి

పార్లమెంటులో కేవీపీ



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్రమోదీ తిరుపతిలో చేసిన వాగ్దానానికి కట్టుబడి ఉండాలని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన రాజ్యసభలో మాట్లాడుతూ విభజన చట్టం హామీలను కేంద్రం అమలు చేయాలన్నారు. విభజన చట్టం సవరణకు తాము ప్రతిపాదించిన ప్రైవేట్ బిల్లును రాజ్యసభ సెక్రటేరియట్ తిప్పిపంపారని కేవీపీ తెలిపారు. ఎన్నికల సమయంలో తిరుపతిలో ప్రధాని నరేంద్ర మోదీ ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని వాగ్దానం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

మొదటి పేజీ తరువాయి

ఉంటారో పోతారో నిర్ణయం మీదే

అవకాశాలు కనిపిస్తున్నాయి. లోక్‌సభ, రాజ్యసభల్లో ఏపీ ఎంపీలు ఆందోళన చేస్తున్నా మోడీ స్పందించకపోవడంపై మరోమారు ఆందోళన వ్యక్తమవుతోంది. వివరాల్లోకి వెళితే మంగళవారం ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫోన్ వచ్చింది. మీ పార్టీ పార్లమెంటరీ నేతను ప్రధాని కలవాలనుకుంటున్నారని అక్కడ నుంచి చెప్పారు. దీంతో చంద్రబాబు సూచన మేరకు సుజనాచౌదరి ప్రధానిని కలిశారు. 32 నిమిషాల పాటు ఆయనతో సమావేశమైన విభజన సమస్యలు, ఏపీ పట్ల కేంద్రం వ్యవహరిస్తున్న తీరును వివరించారు. ప్రధానిగా మీరు ప్రమాణస్వీకారం చేసిన సమయం నుంచి నేటి వరకు మిత్రపక్షంగా మేము మీకు సహకరిస్తున్నాం. అన్ని విషయాల్లోనూ మీ వెన్నంటే ఉన్నాం. అయితే దీనికి భిన్నంగా కేంద్రం ఆంధ్రప్రదేశ్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ప్రత్యేక హోదా స్థానంలో ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి ఏడాది పూర్తయినా అమలుకు నోచుకోలేదు. మరోవైపు చాలా రాష్ట్రాలకు జీఎస్టీ తర్వాత కూడా హోదా కొనసాగిస్తున్నారు. కేంద్రానికి అన్ని విషయాల్లో సహకరిస్తున్నా ఏపీ విషయంలో మాత్రం వివక్ష కొనసాగుతోంది. రాజధాని శంకుస్థాపన సమయంలో ఇచ్చిన వాగ్దానాలన్నీ పక్కకు పోయాయి. ఇటీవల మా ముఖ్యమంత్రి మిమ్మల్ని కలిసి అనేక విషయాలు ప్రస్తావించారు. వాటిలో ఒక్క విషయంలోనూ వురోగతి లేదని సుజనాచౌదరి ప్రధానికి స్పష్టం చేశారు. దీనికి మోడీ స్పందిస్తూ అన్ని విషయాలు పరిష్కరిస్తామని, ఆందోళన విరమించాలని కోరినట్లు సమాచారం. అయితే ఆ ఆంశం తన చేతిలో లేదని సుజనా ప్రధానికి స్పష్టం చేశారు. దీనిపై సీఎం చంద్రబాబుతో తానే స్వయంగా మాట్లాడతానని మోదీ చెప్పినట్లు సమాచారం. కాగా ఆంధ్రప్రదేశ్ అంశం సున్నితమైనదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంతకుమార్ అన్నారు. ఏపీపై ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. లోక్‌సభలో టీడీపీ, వైసీపీ ఎంపీలు చేస్తున్న అందోళనపై ఆయన స్పందిస్తూ ప్రకటన చేశారు. సభలో సభ్యులు సంయమనం పాటించాలని కోరారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంపై చర్చకు సహకరించాలన్నారు. లోక్‌సభలో తెలుగుదేశం ఎంపీలు ఆందోళన ఉద్ధతం చేశారు. స్పీకర్ వెల్ వద్దకు చేరుకుని ప్లకార్డులు ప్రదర్శిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలని, విభజన హామీలు నెరవేర్చాలని నినాదాలు చేస్తున్నారు. ప్లకార్డులు ప్రదర్శించిన సమయంలో ఎంపీ మాగంటి బాబుపై స్పీకర్ సుమిత్రా మహాజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

పార్లమెంటులో ఎంపీల ఆందోళన : విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను కేంద్రం ఆదుకోవాలని, బడ్జెట్ కేటాయింపుల్లో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని కోరుతూ తెలుగుదేశం, వైసీపీ ఎంపీలు పార్లమెంటు వేదికగా ఆందోళన ఉద్ధతం చేశారు. మంగళవారం లోక్‌సభ ప్రారంభం కాగానే టీడీపీ,



వైసీపీ ఎంపీలు స్పీకర్ వెల్లోకి వెళ్లి ఆందోళన చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలని, రాష్ట్రాన్ని కాపాడాలని కోరుతూ ప్లకార్లులను ప్రదర్శించారు. మిత్రధర్మాన్ని కాపాడాలంటూ టీడీపీ ఎంపీలు నినాదాలు చేశారు. సభ్యుల ఆందోళనలతో సభ 10 నిమిషాలు వాయిదా పడింది. అంతకుముందు పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద టీడీపీ ఎంపీలు నిరసన చేపట్టారు. 'సేవ్ ఆంధ్రప్రదేశ్, సేవ్ డెమోక్రసీ' అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. చిత్తూరు ఎంపీ శివప్రసాద్ వినూత్నంగా నారదుడి వేషం ధరించి నిరసన చేపట్టారు. కేంద్రం ఇన్నాళ్లూ అరకొర నిధులిచ్చినా మిత్రధర్మం వల్ల చూస్తూ వూరుకున్నామని, ఇక ఓపిక నశిస్తోందని ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు ఇంకా సహనంగా ఉండటం సరికాదన్నారు. కేంద్రం ఇంకా ఏదో చేస్తుందన్న నమ్మకం తనకు లేదన్నారు. వైసీపీ అధినేత జగన్ ఓ వైవు బడ్జెట్ బాగుందని చెబుతుంటే, మరోవైవు ఆ పార్టీ ఎంపీలు లోక్‌సభలో ఆందోళన చేయడం ఏమిటో అర్థం కావడం లేదని హిందూపురం ఎంపీ నిమ్మల కిష్టప్ప అన్నారు. వైసీపీ ద్వంద్వ వైఖరికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. మిత్రధర్మం వల్లనే ఇన్నాళ్లూ కేంద్రం ఏం చేసినా వూరుకున్నామని రాజమహేంద్రవరం ఎంపీ మురళీమోహన్ అన్నారు. రాష్ట్రానికి ప్రయోజనాలు దక్కేవరకు ఆందోళన కొనసాగిస్తూనే ఉంటామని హెచ్చరించారు.


ఆందోళన విరమించాలని కోరిన అరుణ్ జైట్లీ : పార్లమెంటులో చేస్తున్న ఆందోళనను విరమించాలని సుజనాచౌదష్ గోయల్‌తో సుజనాచౌదరి, సీఎం రమేష్ భేటీ అయ్యారు. వారిని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ కోరారు. పార్లమెంటు లాబీలో వీరిద్దరూ ఎదురుపడ్డారు. ఆ సమయంలో సుజనాతో జైట్లీ మాట్లాడుతూ ఆందోళన విరమించి సభా కార్యకలాపాల నిర్వహణకు సహకరించాలని కోరారు. దీనికి సుజనాచౌదరి స్పందిస్తూ ఈ విషయంలో తానేమీ చేయలేనని తమ చంద్రబాబుతో మాట్లాడాలని జైట్లీకి సూచించారు.

ఎంపీల మధ్య వాగ్వివాదం : లోక్‌సభలో కాంగ్రెస్-తెలుగుదేశం పార్టీ ఎంపీ ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ పార్లమెంట్‌లో తెలుగుదేశం ఎంపీలు నిరసన తెలియజేస్తున్న సంగతి తెలిసిందే. ఏపీకి అన్యాయం జరగడానికి కాంగ్రెస్ పార్టీనే కారణమని తెదేపా సభ్యులు ఆరోపించారు. దీంతో కాంగ్రెస్-తెదేపా ఎంపీల మధ్య వాగ్వాదం నెలకొంది. సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ సుమిత్రా మహాజన్ సభను కాసేవు వాయిదా వేశారు. మరోవైవు రాజ్యసభలో సైతం తెదేపా ఎంపీల ఆందోళన కొనసాగుతోంది. రాజ్యసభ సభ్యులు సీఎం రమేశ్, గరికపాటి మోహన్‌రావు, సీతారామలక్ష్మి ప్లకార్డులతో నిరసన తెలువుతున్నారు. వారి ఆందోళన మధ్యే రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ జరుగుతోంది. తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ విపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

ఎంపీల ఆందోళనపై జైట్లీ స్పందన : రాజ్యసభలో తెలుగుదేశం పార్టీ ఎంపీల ఆందోళనపై కేంద్రమంత్రి అరుణ్‌జైట్లీ స్పందించారు. ఏపీ విభజన హామీల అమలుకు తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటికే ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించామన్నారు. ప్రత్యేక హోదాతో రావాల్సిన నిధులను ప్రత్యేక ప్యాకేజీ రూపంలో ఎలా ఇవ్వాలన్న దానిపై చర్చిస్తున్నామని తెలిపారు. విదేశీ ఆర్థిక సాయంతో చేపట్టే ప్రాజెక్ట్ (ఈఏపీ) నిధుల రూపంలో ఆ లోటును భర్తీ చేస్తామని చెప్పారు. ఈ నిధులకు సంబంధించి జనవరి 3న సీఎం చంద్రబాబు తమకు లేఖ రాశారని చెప్పారు. నాబార్డు ద్వారా ఆ నిధులు కేటాయించాలని సీఎం ఆ లేఖలో కోరారని జైట్లీ చెప్పారు. అయితే, ఈఏపీలకు నాబార్డు ద్వారా నిధులు ఇవ్వాలంటే సమస్య ఎదురవుతోందని జైట్లీ అన్నారు. అలా ఇస్తే రాష్ట్ర రుణ సామర్థ్యం తగ్గుతుందని చెప్పారు. ఈఏపీ నిధులు ఎలా ఇవ్వాలనే విషయమై చర్చిస్తున్నామని, ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆ నిధుల మంజూరు చేసే అంశంపై చర్చిస్తున్నామని వివరించారు. ఈ విషయమై చర్చించేందుకు ఏపీ ఆర్థిక శాఖ కార్యదర్శిని ఢిల్లీకి రావాలని పిలిచామని చెప్పారు. ఇప్పటికే ఏపీ రెవెన్యూ లోటు భర్తీకి రూ.3,900 కోట్లు చెల్లించామన్నారు. ఇక రైల్వే జోన్ విషయంలో అన్ని రాష్ట్రాలతో సంప్రదింపులు జరువుతున్నామని రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు. జోన్ విషయంలో సానుకూల పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నామని వివరించారు. మరోవైవు లోక్‌సభలో ఏపీ ఎంపీల ఆందోళన కొనసాగుతోంది. తమకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేస్తున్నారు.

ఇదీ మనీ బిల్లే

హోదా అంశాన్ని నేటికీ సజీవంగా ఉంచడంలో ఆయన సఫలీకృతమయ్యారు. నాడు హోదాపై కేవీపీ ప్రవేశపెట్టిన బిల్లు ఉభయ సభలను కుదిపేసింది. నాలుగు రోజుల పాటు ఏపీకి ప్రత్యేక హోదా అంశంపై కేంద్రం అనివార్యంగా చర్చకు అనుమతి ఇవ్వాల్సి వచ్చింది. చివరకు కేంద్ర వాటికి కూడా మనీ బిల్లుగా పేర్కొంది. ఇప్పుడు అదే తరహాలో ఏపీకి కేంద్రం ప్రకటించిన ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీకి చట్టబద్ధత కల్పించాలని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభసభ్యులు కేవీపీ రామచంద్రరావు ప్రవేశపెట్టిన ప్రైవేటు మెంబర్ బిల్లును రాజ్యసభ దానిని మనీ బిల్లుగా పేర్కొంటూ తిప్పి పంపించింది. ఏపీకి ప్రత్యేక హోదాకు ప్రత్యామ్నాయంగా ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇస్తున్నట్లు గతంలో కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ ఆర్థిక ప్యాకేజీకి పార్లమెంటులో చట్టబద్ధత కల్పిస్తేనే న్యాయం జరుగుతుందని నాడు కేవీపీ గళమెత్తిన విషయం తెలిసిందే. అలా ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీకి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ కేవీపీ రాజ్యసభలో ప్రైవేటు మెంబర్ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లులో ప్రత్యేక హోదా వల్ల రాష్ట్రానికి లభించే మూడు




ముఖ్య ప్రయోజనాలను ప్రస్తావించారు. 2015-20 మధ్య కాలంలో అన్ని కేంద్ర ప్రయోజిత పథకాలలో కేంద్ర, రాష్ట్రాల మధ్య వాటాల నిష్పతి 90:10గా ఉండాలని, కేంద్రం వాటా 90 శాతానికి చెందిన నిధులు ప్రతి ఆర్థిక సంవత్సరం చివరిలో రాష్ట్రానికి అందజేయాలని, 2015-20 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో అమలు అయ్యే విదేశీ సాయంతో చేపట్టే ప్రాజెక్టులలో 90 శాతం వాటాను రుణంగా కాకుండా గ్రాంట్‌గా ఇవ్వాలని, ఈ ఐదు సంవత్సరాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వచ్చే, ప్రారంభించే పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహకాలతోపాటు ప్రత్యేక పన్ను మినహాయింపు ఇవ్వాలని కోరుతూ కేవీపీ ఈ ప్రైవేటు మెంబర్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. అయితే ఈ ప్రైవేటు మెంబర్ బిల్లును రాజ్యసభ మినీ బిల్లుగా పేర్కొంటూ కేవీపీకి తిరిగి పంపించింది. గతంలోనూ హోదాపై కేవీపీ ప్రైవేటు మెంబర్ బిల్లు : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభసభ్యులు కేవీపీ రామచంద్రరావు ఏపీకి పెద్ద దిక్కుగా మారారు. అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ఏపీ ప్రయోజనాల విషయంలో చేయాల్సిన పోరాటాన్ని కేవీపీ ఒక్కరే తన వ్యూహాలతో కేంద్రాన్ని ఇరకాటంలోకి నెడుతున్నారు. ఏపీకి ప్రత్యేక హోదా అంశం కనుమరుగయ్యే పరిస్థితుల్లో ఆ అంశంపై కేవీపీ రామచంద్రరావు రాజ్యసభలో ప్రైవేటు మెంబర్ బిల్లును ప్రవేశపెట్టారు. గతంలో ప్రత్యేక హోదాను పక్కనెడుతూ కేంద్రం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ఏపీకి ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తరుణంలో ఏపీకి ప్రత్యేక హోదా అంశం మరుగున పడే ప్రమాదమేర్పడింది. కానీ కేవీపీ తన ప్రైవేటు మెంబర్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టడం ద్వారా నేటికి ఏపీకి ప్రత్యేక హోదా అంశం సజీవంగా ఉండేలా చేయడంలో ఆయన సఫలీకృతమయ్యారు.

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేస్తాం

లక్ష్యంగా పెట్టుకున్నామని, ప్రస్తుతం 12 శాతం వద్ధి సాధించామని, మిగిలిన మూడు శాతం వద్ధి ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ అందుబాటులోకి తీసుకురావడం ద్వారా సాధ్యం అవుతుందన్నారు. ఎపి ఫైబర్ నెట్ ఏర్పాటు చేసాం. 149 రూపాయిలకు వైఫై, టెలివిజన్, టెలీఫోన్ అందిస్తున్నాం. గూగుల్ ఎక్స్ ఎఫ్సాక్ టెక్నాలజీ ద్వారా మారుమూల గ్రామాలకు కూడా ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తున్నాం. ఈ ప్రగతి ప్లాట్ ఫార్మ్ ద్వారా ప్రభుత్వ సమాచారం అంతా ఒకే వేదిక పైకి తీసుకొచ్చి, సింగిల్ సోర్స్ ఆఫ్ యూత్ ఏర్పాటు చేస్తున్నామని లోకేష్ పేర్కొన్నారు. రియల్ టైం గవర్నెన్స్ అమలు చేస్తున్నాం. సెన్సార్లు, డ్రోన్లు, ఐఓటి ద్వారా ఎప్పటికప్పుడు పెన్షన్స్, రేషన్, వాతావరణం, భూసార పరీక్షలు తదితర అంశాలు రియల్ టైం లో తెలుసుకుంటున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో నెంబర్ ఒన్‌గా ఉన్నాం. ప్రపంచంలోనే అతి పెద్ద కార్ల కంపెనీల్లో ఒక్కటి అయిన కియా ఆంధ్రప్రదేశ్‌కు వచ్చింది. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం వేగంగా అభివ ద్ధి చెందుతుంది. ఫాక్స్ కాన్, సెల్ కాన్, డిక్సన్, కార్బన్ లాంటి కంపెనీలు ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించాయి అని లోకేష్ తెలిపారు. 2019 నాటికి లక్ష ఐటీ ఉద్యోగాలు కల్పించాలి అని లక్ష్యంగా పెట్టుకున్నాం. విశాఖపట్నం కు ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ వచ్చింది. అమరావతికి హెచ్ సిఎల్ వచ్చింది. తిరుపతికి జోహో వచ్చింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నెంబర్ ఒన్‌గా ఉన్నాం. పరిశ్రమలు పెట్టడానికి అనుమతులు త్వరితగతిన ఇస్తున్నాం. భూముల కేటాయింపులు, రాయితీలు, సబ్సిడీలు కల్పిస్తున్నాం. రాష్ట్రంలో అదుతమైన నైపుణ్యం ఉన్న యువతి యువకులు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానిస్తున్నామని మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు.

కుప్పకూలిన ప్రపంచ స్టాక్ మార్కెట్లు



168 పాయింట్లు కోల్పోయి 10,498కి పడిపోయింది. బీఎస్ఈలో మంగళవారం నాటి టాప్ గెయినర్స్‌లో రెలిగేర్ ఎంటర్ ప్రైజెస్ (4.99%), అడ్వాన్స్ డ్ ఎంజైమ్ టెక్నాలజీస్ లిమిటెడ్ (3.97%), వీఐపీ ఇండస్ట్రీస్ (3.88%), బాంబే డయింగ్ (3.78%), ఆయిల్ ఇండియా లిమిటెడ్ (3.72%) తదితర కంపెనీలుండగా, వక్రాంజీ లిమిటెడ్ (-9.99%), దిలీప్ బిల్డ్ కాన్ లిమిటెడ్ (-8.24%), పీసీ జువెల్లర్స్ (-7.48%), ఐఎఫ్సీఐ లిమిటెడ్ (-7.26%), జై ప్రకాశ్ అసోసియేట్స్ (-7.11%) తదితర కంపెనీలు నష్టపోయాయి. ఒక్కరోజులో 32 వేల కోట్లు నష్టపోయిన అమెరికా కుబేరుడు: అమెరికా స్టాక్ మార్కెట్ల పతనం ఆ దేశ కుబేరుడిపై తీవ్రప్రభావం చూపింది. డౌజోన్స్ పతనం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 మంది బిలియనీర్లకు చెందిన లక్షల కోట్ల సంపద ఆవిరైపోయింది. ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్ లలో పెట్టుబడులు పెట్టిన సంపన్నులు సుమారు 7 లక్షల 32 వేల కోట్ల రూపాయలు నష్టపోయారని బ్లూమ్ బర్గ్ అంచనా వేసింది. ఇందులో అత్యధికంగా సుమారు 500 కోట్ల డాలర్లు (32 వేల కోట్ల రూపాయలు) నష్టపోయిన వ్యక్తి బెర్క్ షైర్ హాథవే చైర్మన్ వారెన్ బఫెట్. కేవలం 24 గంటల వ్యవధిలో ఆయన ఈ మొత్తాన్ని కోల్పోవడం విశేషం.

డౌజోన్స్ లో 9.2 శాతం మేర పతనమైన వెల్స్ అండ్ ఫార్గో కంపెనీలో మెజారిటీ వాటా బెర్క్ షైర్ కంపెనీదే కావడంతో బఫెట్ భారీ నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. ఆ తరువాతి స్థానంలో ఫేస్ బుక్ సీఈవో మార్క్ జుకెర్ బర్గ్ 360 కోట్ల డాలర్లు (23 వేల కోట్ల రూపాయలు) నష్టపోయాడు. అటు ప్రపంచంలోనే అత్యంత ధనికుడిగా నీరాజనాలందుకుంటున్న అమెజాన్ సీఈవో జెఫ్ బెజోస్ కూడా సుమారు 21 వేల కోట్ల రూపాయల సంపదను కోల్పోయారు. ఆల్ఫాబెట్ ఓనర్లు లారీ పేజ్, సెర్గీ బ్రిన్ లు కూడా సుమారు 15 వేల కోట్ల రూపాయల నష్టాన్ని చవిచూసినట్టు తెలుస్తోంది. భారీ మొత్తంలో నష్టాలు చవిచూడడంతో పారిశ్రామిక వర్గాలు ఆందోళన చెందుతున్నాయి.

నిరుద్యోగ భృతిపై నిలదీయండి

అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు ఏం చేయబోతున్నామన్నది వివరించారు. ఆయన ఏమన్నారంటే "ఈ రోజు ఎండ తీవ్రత ఎక్కువగానే ఉంది. అయినా కూడా వేలాది మంది నాతో అడుగులో అడుగు వేశారు. కష్టాలను చెబుతూనే.. అన్నా.. మీ వెంటే మేమున్నామని భరోసా ఇస్తున్నారు. ఇలా నడిరోడ్డుపై ఎండలో నిలబడాల్సిన అవసరం ఎవరికీ లేదు. అయినా కూడా చిక్కటి చిరునవ్వులతోనే ఆప్యాయతలు చూపుతున్నారు. ఆత్మీయతలు పంచుతున్నారు. మీ అందరి ప్రేమానురాగాలకు పేరు పేరునా హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

రాష్ట్రంలో చంద్రబాబు చేస్తున్న పరిపాలనను ఒక్కసారి చూడండి. ఈ పెద్ద పాలనను నాలుగేళ్లు చూశాం. మరో ఏడాదిలో ఎన్నికలు రాబోతున్నాయి. ఒక్కసారి మీ గుండెలపై చేతులు వేసుకొని ఆలోచన చేయమని కోరుతున్నాను. చంద్రబాబు పాలనను గమనించమని కోరుతున్నాను. ఇదే పెద్ద మనిషి ఎన్నికల సమయంలో అన్న మాటలు ఏంటి మాట మీద నిలబడ్డారా, రేపు పొద్దున ఎన్నికలు జరిగితే అబద్ధాలు చెప్పేవాడు మళ్లీ నాయకుడు కావాలా అనిఅడుగుతున్నాను. మోసం చేసేవాడు మీకు నాయకుడిగా రావాలా అని అడుగుతున్నాను.


ఓటుకు రూ. 3 వేలు ఇస్తారు : అన్యాయమైన, మోసం చేసే పాలనను క్షమిస్తే రేపొద్దున ఇదే పెద్ద మనిషి పెద్ద పెద్ద అబద్ధాలు చెబుతారు. పొదుపు సంఘాల అక్కా చెల్లెమ్మల రుణాలు పూర్తిగా మాఫీ చేస్తామంటే వారు నమ్మరని చంద్రబాబుకు తెలుసు. కాబట్టి చంద్రబాబు రేపొద్దున ఏం చెబుతారో తెలుసా ఇంతకంటే పైస్థాయిలోకి వెళ్తారు. ప్రతి ఇంటికి కేజీ బంగారం అంటాడు. మీరు నమ్ముతారా నమ్మరు కాబట్టి కేజీ బంగారానికి బోనస్ అంటూ ప్రతి ఇంటికి బెంజి కారు కొనిస్తా అంటాడు. అయినా నమ్మరు అన్న సంగతి తెలిసి ఓటుకు



రూ. 3 వేలు కూడా ఇస్తాడు. డబ్బు ఇస్తే వద్దు అని చెప్పవద్దు, కారణం ఏంటో తెలుసా ఆ డబ్బు మనది మనల్ని దోచేసి ఆయన సంపాదించారు. డబ్బు తీసుకొని ఆయనకు తగిన బుద్ధి చెప్పండి. ఈ చెడిపోయిన రాజకీయ వ్యవస్థ మారాలి. విశ్వసనీయత, నిజాయితీ అన్న పదాలకు అర్థం రావాలి. చెప్పిన మాట నెరవేర్చకపోతే ఆ నాయకుడు తన పదవికి రాజీనామా చేసి ఇంటికి వెళ్లాలి. ఈ వ్యవస్థలో నిజాయితీ అన్న పదానికి అర్థం రావాలంటే ఒక్క వైయస్ జగన్ వల్ల కాదు జగన్‌కు మీ అందరి తోడు కావాలి. అప్పుడే ఈ వ్యవస్థలో మార్పు తీసుకు రాగలను.

సలహాలు ఇవ్వండి : మనందరి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మనం ఏం చేస్తామన్నది నవరత్నాలు ప్రకటించాం. అందులో ఏవైనా మార్పులు, చేర్పులు ఉంటే నాకు సలహాలు, సూచనలు ఇవ్వమని మిమ్మల్ని కోరుతున్నాను. ఇవాళ నవరత్నాల్లో నుంచి రైతుల కోసం ఏం చేస్తామన్నది చెబుతున్నాను. పంట వేసేందుకు పెట్టుబడి ఏర్పాటు చేసుకోవడంలో రైతులు ఇబ్బంది పడతారు. రైతుల సమస్యలు అన్నింటిని పరిగణలోకి తీసుకుని నవరత్నాల్లో రైతులకు చేయాల్సిన వాటిని నిర్ణయించాం. రైతులకు పగటిపూట తొమ్మిది గంటల ఉచిత విద్యుత్‌ను అందజేస్తాం. పెట్టుబడికి ఇబ్బందులు పడకుండా వడ్డీలేని రుణాలను మంజూరు చేస్తాం. జూన్ మాసం నుంచి రైతులు వ్యవసాయానికి సన్నద్ధం అవుతారు. ఆ సమయంలో పెట్టుబడులకు రుణాల చేస్తారు. అలాంటి ప్రతి రైతుకు ఒక నెల ముందు(అంటే మే నెలలో) రూ.12,500/- అందజేస్తాం. రైతులను పట్టిపీడిస్తున్న మరో సమస్య నీరు. ఎన్నిసార్లు బోర్ వేయించడానికి ప్రయత్నించినా విఫలం చెంది రైతులు కూనరిల్లిపోతున్నారు. అలాంటి సమస్య నుంచి రైతును బయటపడేసేందుకు రాష్ట్ర ప్రభుత్వమే రైతు పొలంలో బోరు వేయిస్తుంది. ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చింది. ప్రాజెక్టుల ద్వారా నీటి సాకర్యం అందే పొలాలకు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేసి సాగునీరు అందేలా చేస్తామని హామీ ఇస్తున్నాను. రైతుల పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చేస్తాం. పంట చేతికి అందక ముందే ప్రతి ఏటా గిట్టుబాటు ధర ప్రకటిస్తాం. ఇందుకోసం రూ. 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తాం. అకాలవర్షాలు, కరువు వచ్చిన సమయంలో ఆదుకునేందుకు రూ. 4 వేల కోట్ల ఆపద నిధిని ఏర్పాటు చేస్తాం. రైతు సంతోషంగా ఉంటే రాష్ట్రం, దేశం మొత్తం సంతోషంగా ఉంటుందని నేను నమ్ముతాను. అందుకే రైతు కన్నీళ్లు తుడిచేందుకు ఈ నిర్ణయాలను తీసుకున్నాం." అని పేర్కొన్నారు.

చూస్తామంటే ఇక కుదరదు



హాజరై నిరసనల్లో పాల్గొనాలని ఆదేశించారు. మంగళవారం ఉదయం పార్టీ ఎంపీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన చంద్రబాబు ప్రజల అసంతప్తిని తెలియజేసే అన్ని మార్గాలు అనుసరించి, రాష్ట్రానికి న్యాయం జరిగేలా చూడాలని హితభోధ చేశారు. మిత్రపక్ష ధర్మంగా ప్రజల్లో ఉన్న అసంత ప్తిని కేంద్రం దృష్టికి తీసుకెళ్లామన్నారు. పార్లమెంటు సాక్షిగా ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందన్న ముఖ్యమంత్రి ఎక్కడ అన్యాయం చేశారో అక్కడే న్యాయం జరగాలని తేల్చిచెప్పారు. పార్లమెంటు సాక్షిగా ఏపీకి జరిగిన అన్యాయాన్ని చక్కదిద్దాల్సిన బాధ్యత కేంద్రానిదేనన్నారు. అవ్వుడున్న పార్టీలే ఇప్పుడూ పార్లమెంటులో ఉన్నాయని, ఏపికి న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ఆ పార్టీలన్నింటిపైనా ఉందన్నారు. ఇందుకు పార్లమెంట్‌లో నిరసనగళం కొనసాగించాల్సిందేనని స్పష్టం చేసారు. మూడున్నరేళ్లలో ఏపీకి చేసింది కొంతేనని, చేయాల్సింది చాలా ఉందన్న చంద్రబాబు ప్రజలు సంతృప్తి చెందేలా చూడాల్సింది కేంద్రమేనన్నారు. ప్రజల ఆకాంక్షలను పార్లమెంటులో ప్రతిబింబిస్తూ రాష్ట్రానికి న్యాయం జరిగేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాలే మనకు ముఖ్యమని, వారి ఆకాంక్షలు నెరవేర్చడమే ముందున్న కర్తవ్యంగా దిశానిర్దేశం చేశారు. రాజకీయాల్లో హుందాగా వ్యవహరించాలని సూచించిన ఆయన హుందాగా లేనివారి వ్యాఖ్యలపై ప్రజలే స్పందిస్తారని పేర్కొన్నారు.



సీఎం కేసీఆర్ కృషితోనే మల్కాపేట రిజర్వాయర్ : మంత్రి హరీష్‌రావు

కరీంనగర్ –సూర్యప్రతినిధి : ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కృషితోనే రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మల్కాపేట రిజర్వాయర్ నిర్మాణం జరుగుతుందని రాష్ట్ర భారీనీటిపారుదలశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మంగళవారం ఉమ్మడి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టుపనుల పరిశీలనను ఆయన ఆకస్మికంగా చేపట్టారు. అందులో భాగంగా సిరిసిల్ల జిల్లాలోని మల్కాపేట రిజర్వాయర్ పనులను కూడా సందర్శించారు. ఈ సందర్భంగా పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని సంబంధిత కాంట్రాక్టర్లపై మండిపడ్డారు. 15 రోజులలో పనుల పురోగతి జరుగకపోతే కాంట్రాక్టర్లపై చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. 96లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 26లక్షల క్యూబిక్ మీటర్ల పనిమాత్రమే జరిగిందని, 45రోజుల్లో పంపుహౌజ్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు మల్కాపేట రిజర్వాయర్ ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రికేసీఆర్ కృషితోనే రిజర్వాయర్‌లో మూడు టీఎంసిల సామర్థ్యం పెంచామన్నారు. వి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నదాతల పక్షపాతి అని అందుకోసమే ప్రాజెక్టుల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు వేలాది కోట్ల నిధులను మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఎస్ఆర్ఎస్పి నీటిపై కాంగ్రెస్ నాయకులు జీవన్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రాజెక్టు నిర్మాణం పనులు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమా లతో పాటు పలు అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ క్రిష్ణభాస్కర్‌తో పాటు జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మధిరలో భట్టి తిరిగి పాగా వేస్తాడా?

- చెక్‌డ్యాంలు రోడ్లు అక్కరకు వస్తాయా? • జిల్లాపై తన ముద్ర వేయలేదనే విమర్శలకు ఏం సమాధానం చెబుతారు • ప్రజలను కలుసుకునేందుకు గంటల కొద్ది ఉంచుతారనే ఆరోపణలపై ఏవిధంగా స్పందిస్తారు • నిర్ణయాల్లో జాప్యంపై సమాధానం ఏమిటి? • ప్రధాన ప్రతిపక్ష నేతగా జిల్లా సమస్యలపై స్పందనలో తేడా ఉందా? • తన రాజకీయ వ్యూహ రచన ఏమిటి?



ఖమ్మం, సూర్యబ్యూరో : రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుని మధిర నియోజకవర్గంలో గత రెండు సార్ల నుంచి గెలుస్తున్న మల్లు భట్టి విక్రమార్క తిరిగి మధిరలో పాగా వేస్తాడా? ఆయన విజయరహస్యం ఏమిటి? ఈసారి ఆయనకు పోటి ఏవరు? టిఆర్‌యస్ నుంచి బొమ్మెర రామ్మూర్తి నా? లేదా లింగాల కమల్‌రాజు ఉంటడా? టిడిపి పోటిలో నిలుస్తుందా? లేక పొత్తులో ఉంటుందా? సిపిఎం నుంచి ఈసారి అభ్యర్థి ఏవరు? ఆయన రాజకీయ వ్యూహం ఏమిటనే చర్చలు మధిర నియోజక వర్గంలో ఆసక్తి కరంగా జరుగుతున్నాయి. మొదటిసారి ఖమ్మం స్థానిక సంస్థల నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన భట్టి అనతి కాలంలోనే అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి మనస్సులో చోటు సంపాదించటం ద్వారా రాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతగా ఎదిగారు. మొదటి సారి ఏర్పడిన శాసన మండలికి అయినందున లాటరీ పద్దతి ద్వారా కొద్దికాలం మాత్రమే ఎమ్మెల్సీ పదవీ కాలం ఉంది. 2009లో మధిర ఎస్సీ రిజర్వుడ్ కావటంతో అక్కడ నుంచి పోటి చేసి సిపియంకు చెందిన లింగాల కమలరాజును ఓడించి శాసనసభకు ఎన్నికైయ్యారు. రెండవసారి కూడా సిపియంకు చెందిన లింగాల కమలరాజును ఓడించారు. టిడిపి నుంచి మోత్కుపల్లి నర్సింహలు పోటిలో నిలిచినప్పటికి మూడవ స్థానంతో సరిపెట్టుకోవల్సి వచ్చింది. ఈ సారి ఆయనకు ప్రత్యర్దులు ఎవరు? టిఆర్‌యస్ నుంచి ఎవరిని బరిలో నిలపనున్నారు. ఇప్పుడున్న రామ్మూర్తి లేదా కమలరాజులలో ఎవరికి టిక్కెట్ దక్కుతుంది. అనే ఆశక్తి కర చర్చ జరుగుతుంది. కమలరాజుకు టిక్కెట్ ఇప్పించేందుకు ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రయత్నాలు చేస్తుండగా రామ్మూర్తి తనకే టిక్కెట్ వస్తుందనే నమ్మకంతో తనకున్న పరిచయాలతో రాష్ట్ర నాయకుల చుట్టూ తిరుగుతున్నారు. ఇక సిపియం నుంచి ఎవరిని పోటి పెడతారు? భట్టికి పోటిగా నిలిచేందుకు అసలు సమ ఉజ్జీలు ఉన్నారా? ఉంటే ఎవరు? టిఆర్‌యస్ బలపడక పోవటంతోపాటు, సిపియం బలహీన పడింది. ఈసారి బిఎల్‌ఎఫ్ పేరుతో రాష్ట్రలో ఒక ఫ్రంట్ ఏర్పాటు అయింది. సిపియం ఆ ఫ్రంటులో ఉంది. దీంతో బహుజనుల ఓట్లు ఎంత వరకు సిపియం పొందగలుగు తుందనేది చూడాల్సి ఉంది. మొదటిసారి మధిరకు భటి పోటిచేసినప్పు డు రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నా రు. ఆయన ఆధ్వర్యంలోనే ఎన్నికలు జగిగాయి. ఆయన ప్రభావంతో గెలిచా దని అనుకున్నా బలమైన సిపియం ను ఓడించటం అంత తేలికైన పనికాదు. గ్రామ గ్రామాణ పార్టీకి మంచి పట్టు ఉండి క్యాడర్ బలమున్న సిపియం పై గెలవటం ద్వారా తన సత్తాచాటారు. మంత్రి వర్గంలో చోటు దక్కుతుందని అనుకున్నా శాసన సభ్యుడుగా మొదటి సారి గెలవటంతో జిల్లాలో ఈయన కన్నా సీనియర్లు ఉండటంతో ఆయనకు ఆ చాన్సు దక్కలేదు. అయితే రాజశేఖర్‌రెడ్డి ఆయన సామర్ధ్యాన్ని గుర్తించి శాసనసభ విఫ్‌గా నియమించారు. దాంతో ఆయనకు మంత్రికి ఇచ్చే ప్రొటొకాల్ ఇవ్వటంతో పాటు రాష్ట్రంలో ఉన్న అందరు శాసనసభ్యులతో పరిచయాలు రాజకీయ పార్టీతో కలిసి మాట్లాడే ఆవకాశం దక్కింది. దీంతో రాష్ట్ర రాజకీయాల్లో విషయ పరిజ్ఞానం ఉన్న మంచి నాయకుడుగా గుర్తింపు పొందాడు. 2009లో రెండవసారి ఎన్నికైలన భట్టి శాసనసభలో చీఫ్‌విఫ్‌గా నియమితులైయ్యారు. కొద్దికాలానికై వైయస్ హెలికాప్టర్ ప్రమాదంలో మరణించటంతో జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని సంతకాల సేకరణలో కీలకంగా వ్యవహరించారు. తరువాత ఆయన రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రివర్గంలో డిప్యూటి స్పీకర్‌గా నియమితులై య్యారు. శాసనసభ వ్యవహారాలపై మంచి పట్టుసాధించారు.

తెలంగాణ కోసం ఉద్యమం జరుగుతున్న సందర్భంలో శాసనసభ లో తెలంగాణకు అనుకూలంగా వ్యవహరించటం ద్వారా తెలంగాణ పక్షపాతినని నిరూపించుకున్నారు. నియోజక వర్గ ప్రజలతో నిత్య సంబంధాలు కలిగి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేస్తున్నారు. వ్యవ సాయ ప్రధానమైన మధిర నియోజక వర్గంలో జాలి మూడి ప్రాజెక్టు, చెక్‌డ్యామ్‌లు, వైరా, జాలిమూడి నుంచి నియోజకవర్గ ప్రజలకు మంచినీరు అందించటం, రహదారుల నిర్మాణాలు లాంటి అభివృద్ధి పనులు చేశారు. ముదిగొండ మండలం నుంచి నియోజక వర్గం కేంద్రమైన మధిరను కలిపేందుకు చినమండవ వద్ద మూన్నేరుపై బ్రిడ్జినిర్మించారు. పండ్రేగుపల్లి వద్ద మరో బ్రిడ్జి నిర్మిస్తున్నారు. నియోజక వర్గంలో తనదైన ముద్ర వేసేందుకు నిరంతర శ్రమిస్తూన్నారు. ఆయనకు ఆదనపు వరం ఆయన బార్య నందిని ఆమె కూడా నిరంతరం నియోజవర్గంలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తుంటారు. ఇన్ని పనులు చేస్తున్నా మైనస్ పాయింట్లు కూడా ఉన్నాయి. ఆయన దగ్గరకు వచ్చిన ప్రజలను కలుసుకునేదుకు గంటల సమయం హెచ్చిం చాల్సి వస్తుందనే అసంతృప్తిని నియోజకవర్గ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. నిర్ణ యాలు తీసుకోవటంలో కూడా జాప్యం చేస్తారనే విమర్శలు ఉన్నాయి. పార్టీ పరంగా చూస్తే రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఉన్నప్పటికి తన ప్రభావాన్ని జిల్లాపై చూపించలేక పోయారనే విమర్శలు ఉన్నాయి.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై గళం విప్పటంలో ఎక్కడో లోపం ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రధానంగా జిల్లాలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రధాన ప్రతి పక్షంగా ఉన్న కాంగ్రెస్ నోరుపెదపటం లేదని మ్యాచ్ ఫిక్సింగ్‌లో భాగమనే ఆరోపణలు ఉన్నాయి.

కలహాలతో కుటుంబం బలి

- ఇద్దరు చిన్నారులతో భార్యభర్తలు.. కీసర పెద్దమ్మ చెరువులో దూకి ఆత్మహత్య
- ఇద్దరు ఆడపిల్లలు పుట్టినందుకు అత్తమామలు, ఆడపడుచుల వేధింపులతోనే
- ఆత్మహత్యకు పాల్పడారని ఆరోపించిన అమ్మాయి తరుపు బంధువులు
- మృతదేహాలను వెలికితీసి బంధువులకు అప్పగించిన కీసర సిఐ సురేందర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ఆడపిల్ల పుడితే అల్లారు ముద్దుగా పెంచుకోవాల్సింది పోయి ఆడ్డపిల్లనా.. అనే ప్రశ్న తలేత్తడం దానికితోడు అత్తా రింటి వేధింపులు పెరగడంతో మనోధైర్యం కోల్పోయిన ఓ కుటుంబం చెరువు లో దూకి విలువైన నిండు ప్రాణాల్ని బలితీసుకుంది. ఇరుకుటుంబాల్లో తీరని క్షోభనే మిగిల్చింది. భార్యభర్తలతో పాటు చెరువులో ముక్కుపచ్చలారని ఇద్దరు చిన్నారులు కీసర పెద్దమ్మ చెరువులో మృతదేహాలుగా లభ్యం కావడంతో స్థానికులను, కుటుంబ సభ్యులను కలిచివేసింది. ఈ హృదయ విధారకరమైన సంఘటన మేడ్చల్ జిల్లా కీసర మండల కేంద్రంలోని పెద్దమ్మ చెరువు వద్ద మంగళవారం చోటు చేసుకుంది. ఒక్కసారి చెరువులో నాలుగు మృతదేహాలున్నా సమా చారంతో కీసర గ్రామం ఒక్కసారిగా ఉలికిపడ్డింది. ఘటనకు సంబంధించి కీసర పోలీసులు తెలిపిన వివ రాలు ఇలా ఉన్నాయి.. ఘట్‌కేసర్ మండలం కొండా పూర్ గ్రామానికి చెందిన మలిపడిగే రమేశ్ (30) స్వంతంగా పాల వ్యాపారం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. శామీర్‌పేట మండలం ఉద్దేమర్రి గ్రామానికి చెందిన మానస (23)తో గత మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి మానశ్రీ (2), గీతశ్రీ (6 నెలలు) ఇద్దరు ఆడపిల్లలు పుట్టారు. ఇద్దరు ఆడపిల్లలే పుట్టారని అత్తమామలు, ఆడపడుచులు తరుచు వేధించేవారని ఈ విషయంలో పలుమార్లు ఆమ్మాయి తరుపు కుటుంబ సభ్యులు రమేశ్ కుటుంబ సభ్యులను సముదాయించారు. అయిన నిత్యం వారు వేధింపులే పని గా పెట్టుకున్నారని మానస కుటుంబ సభ్యులు ఆరోపించారు. గత వారం రోజు ల క్రితం రమేశ్ తన భార్యపిల్లలతో ఉద్దమర్రిలోని అత్తరాంటివద్ద జరిగిన జాతర కు వెళ్లాడు. తిరిగి సోమవారం కొండపూర్‌కి వచ్చి రోజులాగే తన పాల వ్యాపా రానికి వెళ్లాడు. యధావిధిగా మానసతో అత్తమామలు వేధింపుల ప్రారం భం కావడంతో భర్తకు సమాచారం ఇచ్చింది. ఆవేదనతో కలత చెందిన భర్త ఇంటికి చేరుకుని భార్య ఇద్దరు చిన్నారులను తీసుకొని తన స్కూటర్‌పై కీసర లోని పెద్దమ్మ చెరువు వద్దకు విచ్చేసి భార్యపిల్లలతో ఆత్మహత్యకు పాల్పడినట్లు కీసర సిఐ సురేందర్ తెలిపారు. కీసర పెద్దమ్మ చెరువువద్ద తమ బంధువు స్కూటర్ ఉందని అనుమానంతో సమాచారం కీసర పోలీసులకు దృష్టికి తీసుకురాగా సిఐ పరిసరాలను పరిశీలించగా చెట్ల పొదల మధ్యనున్న చెట్టు వద్ద చెప్పులు చెరువులో రమేశ్ మృతదేహం కనపడింది. దీంతో ఆయన గ్రామంలోని గజ ఈతగాళ్లను పిలిపించి సాయంత్రం వరకు చెరువులో గాలిం చగా భార్యభర్తలతో పాటు ఇద్దరు చిన్నారుల మృతదేహాలు బయటకు వచ్చాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సిఐ సురేందర్ పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీకి తరలించారు.





గుండెలు ఆవిసేలా రోధించిన అమ్మాయి తరపు బంధువులు

అయ్యో బిడ్డలు ఎంత పనిచేశారే... ఆడ్డబిడ్డలు దేవుడిస్తే మీరేం పాపం చేశారే అంటూ ఆమ్మాయి తరుపు బంధువులు మృతదేహాల ముందు రోదించిన తీరు స్థానికులను కలచివేసింది. అన్ని పెట్టి మంచుగుంటారని పెండ్లీ చేస్తే చివరికి చెరువులో పడి చావాల్సివచ్చేనా బిడ్డా, కన్నబిడ్డలను చెరువులో పడేసే ధైర్యం సరిపోక ఒంటికి కట్టుకొని దూకిసస్తిరే.. అనే మాటలకు పోలీసులకు సైతం గుండెలను పిండేశాయి. ఎప్పుడు లేని విధంగా ఓ కుటుంబం కీసర పెద్దమ్మ చెరువులో పడి ఆత్మహత్మకు పాల్పడారనే విషయం తెలుసుకున్న స్థానికులు పెద్ద ఎత్తున విచ్చేసి మృతదేహాలు చూసి కన్నీటిపర్వమైయ్యారు.

ఏపీలో పెట్టుబడులకు అపార అవకాశాలు

- ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు మెట్రో, క్లుస్ ప్రతినిధులు సుముఖత
- బెర్లిన్‌లో పలు కంపెనీల ప్రతినిధులను కలిసిన మంత్రి అమరనాథరెడ్డి

(అమరావతిసూర్య ప్రత్యేక ప్రతినిధి) : రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అపార అవకాశాలు ఉన్నాయని పరిశ్రమల శాఖ మంత్రి ఎన్ అమరనాథ రెడ్డి అన్నారు. జర్మనీ రాజధాని బెర్లిన్‌లో మంత్రి అమరనాథరెడ్డి పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశమై చర్చించారు. మొదట బెర్లిన్‌లో మంత్రి మెట్రో ఏజీ జనరల్ మేనేజర్(ఇంటర్నేషన్ ఏఫైర్స్)తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను వారికి వివరించారు. వైజాగ్, తిరుపతి నగరాల్లో మెట్రోలను స్థాపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఆహార పదార్థాలను భారత్, దక్షిణాసియా దేశాలకు అందించేందుకు ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తామని మంత్రి మెట్రో ప్రతినిధులు హామీ ఇచ్చారు. అనంతరం ఫిబ్రవరి 24 నుంచి మూడు రోజుల పాటు జరిగే భాగస్వామ్య సదస్సులో పాల్గొనాలని మెట్రో ప్రతినిధులను మంత్రి ఆహ్వానించగా, సదస్సులో పాల్గొనేందుకు వారు సుముఖత వ్యక్తం చేశారు. అనంతరం క్లుస్ జాన్ హెడ్గ ఆఫ్ ఇంటర్నేషన్ ట్రేడ్గ ఫర్ జర్మనీ ఎలెక్ట్రిక్, ఎలెక్ట్రానిక్ అసోసియేషన్ సభ్యులతో మంత్రి సమావేశమై చర్చించారు. ఏపి రాజధాని అమరావతి, ఇతర ప్రాంతాల్లో పర్యటించి రాష్ట్రంలో ఉన్న మౌలిక వసతులు, వనరులను పరిశీలించాలని మంత్రి క్లుస్ మరియు వారి అసోసియేషన్ సభ్యులకు మంత్రి అమరనాథ రెడ్డి సూచించారు. పెద్దఎత్తున మీడియం సైజ్ ఎలక్ట్రిక్, ఎలెక్ట్రానిక్ ఉత్పత్తులను తయారు చేస్తున్న ఈ అసోసియేషన్ సభ్యులు తమ వ్యాపార విస్తరణలో భాగంగా ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. త్వరలోనే ఏపీలో పర్యటిస్తామని మంత్రి వారు తెలిపారు. జర్మనీ కాలమానపట్టిక ప్రకారం రాత్రి(భారత్ లో అర్ధరాత్రి) జర్మనీలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో మంత్రితో పాటు ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఆర్ ప్రీతమ్ రెడ్డి, ఈడిబి అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు బెర్లిన్ కు చేరుకున్న మంత్రి అమరనాథ రెడ్డికి ఇండియన్ ఎంబసీలో 2వ కార్యదర్శి విక్రమ్ వర్ధన్ ఘన స్వాగతం పలికారు.



సేవా గుణంతో సమాజాభివృద్ధికి పాటుపడాలి

- జిపిఐ, అసిస్ట్ స్వచ్ఛంద సంస్థలు ఆర్వో ప్లాంట్ నిర్మితం
- ప్రారంభించిన యువ పారిశ్రామికవేత్త శిద్ధా సుధీర్ కుమార్

దర్శి, మేజర్‌న్యూస్; ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి సమాజ అభివృద్దికి చేయూత ఇవ్వాలని ప్రముఖ పారిశ్రామిక వేత్త, యువ నాయకులు శిద్ధా సుధీర్ అన్నారు. మండల పరిధిలోని మారెడ్డిపల్లె గ్రామంలో జిపిఐ, అసిస్ట్ స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను మంగళవారం సుధీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ సేవా గుణం కలిగి వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రతి ఒక్కరు సేవాతత్పరత కలిగి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఉన్నంతలో ఇతరులకు సాయపడేలా ఆలోచించాలని అన్నారు. అనంతరం ఆ గ్రామంలోని ప్రభుత్వ యంపియుపి పాఠశాల విద్యార్థులకు బిస్కెట్లు, గుడ్లు అందించారు. ఈసందర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రమ శిక్షణ అలవరచుకోవాలన్నారు. క్రమ శిక్షణ కలిగి ఉన్నత శిఖరాలను పొంది ఉత్తమ భవిష్యత్తు పొందాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాలకు సంబంధించి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని, సేవా గుణం శిద్ధా కుటుంబ నైజమని, ప్రతి ఒక్కరికి సాయపడడంలో ముందుంటామని, అవసరమైన సమయంలో సంప్రదించవచ్చని ఆయన భరోసా ఇచ్చారు. ఉపాధ్యాయులను పాఠశాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్వచ్ఛంద సంస్థ సభ్యులు మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఎయంసి చైర్మన్ సూరె చిన సుబ్బారావు, మండల టిడిపి అధ్యక్షులు నారపుశెట్టి పిచ్చయ్య, చిట్టి వెంకటేశ్వర్లు, పార్టీ కార్యాలయ మేనేజర్ మండాది సుబ్బారావు తదితరులు ఉన్నారు.

దళితుల అభ్యున్నతికి పెద్ద పీట వేసిన చంద్రబాబు

దళితుల సంక్షేమానికి ప్రభుత్వ పెద్ద పీత వేస్తుందని దళిత సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రణాళికలు రూపొందిస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖా మంత్రి శిద్ధా రాఘవరావు తనయుడు, యువ పారిశ్రామిక వేత్త శిద్ధా సుధీర్ అన్నారు.

మారెడ్డిపల్లె గ్రామంలో 'దళిత తేజం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దళిత నాయకులతో మాట్లాడారు. దళితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ దళితుల కుటుంబంలోని విద్యార్థులకు విదేశీ విద్యను అందించుటలో భాగంగా ప్రభుత్వమే ఖర్చులు భరిస్తుందని అన్నారు. దళిత కుటుంబంలో పేద అనే సమస్య లేకుండా ప్రభుత్వం పథకాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు, ఎయంసి సూరె చిన సుబ్బారావు, మండల టిడిపి అధ్యక్షులు నారపుశెట్టి పిచ్చయ్య, గొర్రె సుబ్బారెడ్డి, సాంబయ్య, మోషే , చిట్టె వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, కొండమ్మ, మారె ళ్ల జోసఫ్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రతి పేదవానికి ప్రభుత్వ వైద్యం అందాలి

ప్రతి పేదవానికి ప్రభుత్వ వైద్యం అందే విధంగా చర్యలు తీసకున్నట్లు ప్రభుత్వ ఆసుపత్రి చైర్మన్ శిద్ధా సుధీర్ కుమార్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డా.రాధాకృష్ణ , వైద్యకమిటీ సభ్యులు సుధాకర్‌రావు, మండాది సుబ్బారావులతో సమావేశమయ్యారు. ఆసుపత్రి లోని వైద్యం అందించే విధానాల గురించి ప్రశ్నించారు. ఓపీ వివరాలు, వైద్య సేవలు తదితర విషయాల గురించి చర్చించారు. వైద్య సిబ్బంది ప్రజలకు జవాబు దారీగా ఉండాలని , అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని కోరారు. ఆసుపత్రి పనితీరుపై సంతోషం వెల్లిబుచ్చారు.

8న రాష్ట్ర బంద్‌కు ఆటో కార్మిక సంఘాల మద్ధతు

జెఎసి కన్వీనర్ దోనేపూడి శంకర్ వెల్లడి



అమరావతి, సూర్య బ్యూరో : ఆంధ్ర రాష్ట్రానికి మొండిచెయ్యి చూపిన కేంద్ర బడ్జెట్‌ను నిర సిస్తూ ఫిబ్రవరి 8వ తేదీన జరుగు రాష్ట్ర బంద్‌కు అన్ని ఆటో కార్మిక సంఘాలు మద్ధతు ఇస్తున్నా యని ఆటో కార్మిక సంఘాల జెఎసి కన్వీనర్ దోనేపూడి శంకర్ వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక హనుమాన్‌పేటలోని దాసరి భవన్‌లో ఆటో సంఘాల ఐక్యకార్యా చరణ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో దోనేపూడి శంకర్ మాట్లా డుతూ కేంద్ర బడ్జెట్‌లో కార్మికుల సంక్షేమాన్ని, నిరుద్యోగులకు ఉపాధి కల్ప నను విస్మరించారని విమర్శించారు. రాష్ట్ర విభజన సమయంలో ఎ.పి.కి ప్రత్యేకహోదా ఇస్తామని చెప్పిన కేంద్రం మాటమార్చిందని, విభజన హామీలను సైతం అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. ఉత్తరాది రాష్ట్రాలకే పరిమితమై దక్షిణాది రాష్ట్రాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం దగా చేసిందని చెప్పారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయం పై రాజకీయాలకతీంగా ప్రతి ఒక్కరూ స్పందించాలని, అన్నివర్గాల ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొని, కేంద్రానికి నిరసన తెలియజేయాలని కోరారు.

సమావేశంలో ఆటో కార్మిక సంఘాల తరువున ఎఐటియుసి నుండి గూడెల జనార్ధన్, పటేల్ శ్రీనివాసరెడ్డి, సిఐటియు నుండి కె.దుర్గారావు, ఎస్‌డి. కరీముల్లా, ఎం.హనుమంతరావు, ఐఎఫ్‌టియు నుండి దాడి శ్రీనివాస్, ఎఐసిసిటియు నుండి బండారు కిషోర్, ఐఎఫ్‌టియు నుండి వంశీ కిరణ్, వైఎస్‌ఆర్‌టియు నుండి కె.ఏడుకొండలు, ఐఎన్‌టియుసి ఎస్.కె.ఆస్, ఇండిపెండెంట్ ఆర్గనైజేషన్ నుండి ఎస్‌కె.హుస్సేన్ పాల్గొన్నారు.

రాష్ట్ర విద్యార్థులు సివిల్స్‌లో సత్తా చాటాలి

ఎపి డిజిపి ఎం. మాలకొండయ్య



అమరావతి, సూర్య బ్యూరో : ఇతర పోటీ పరీక్ష లలో విజయం సాధిస్తున్న తీరుగానే సివిల్స్‌లో కూడా ఆంధ్రప్రదేశ్ విధ్యార్థులు జాతీయ స్థాయి లో తమ ప్రతిభను చాటాలని రాష్ట్ర డిజిపి ఎం. మాలకొండయ్య అభిప్రాయపడ్డారు. పోటీ పరీ క్షల శిక్షణలో మెటీరియల్ కీలక ప్రాను పోషిస్తుం దని, ప్రత్యేకించి కరెంట్ ఎఫైర్స్ విషయంలో అభ్యర్థులు నిరంతర సాధన చేయవలసి ఉంటుందన్నారు. విజయవాడ కేంద్రంగా సివిల్స్ అభ్యర్థులకు శిక్షణను అంది స్తున్న తక్షశిల ఐఎస్ అకాడమీ 2017 క్యాలెండర్ సంవత్సరానికి రూపొం దించిన కరెంట్ ఎఫైర్స్ వుస్తకాలను డిజిపి మాలకొండయ్య అవిష్కరించారు. మంగళగిరి పోలీస్ హెడ్గ క్వార్టర్స్‌లో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో తక్షశిల ఐఎస్ అకాడమీ ఎండి, ఛీఫ్ ప్యాకల్టీ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొ నగా, డిగ్రీతో పాటు సివిల్స్‌కు శిక్షణ తీసుకుంటున్న విధ్యార్థినులకు డిజిపి వుస్త కాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ అమ రావతి కేంద్రంగా సివిల్స్ పరీక్షల శిక్షణ కొనసాగవలసి ఉందన్నారు. డిల్లీ వంటి దూరప్రాంతాలలో శిక్షణ తీసుకోవటం వ్యయ ప్రయాసలతో కూడుకున్న వ్యవ హారం కాగా, కొంతవరకు తక్షశిల ఐఎస్ అకాడమీ ఆలోటును భర్తీ చేయటం ముదావహమన్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ఐఐటి, ఐఐఎం వంటి సంస్థలలో గణనీయంగా సీట్లు దక్కించుకోగలుగుతున్నారని, అదే తీరుగా యుపిఎస్‌సి పరీక్షలలో కూడా సత్తా చాటాలన్నారు. ఈ సందరేంగా తక్షశిల ఐఎస్ అకాడమీ అధినేత దుర్గాప్రసాద్ మాట్లాడుతూ స్థాపించిన మూడు సంవత్సరాలలోనే ఐదు ర్యాంకులు సాధించగలిగామని, నిపుణులైన ఫ్యాకల్టీతో బోధన అందించగలగటం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. ఈ సందరేంగా డిజిపి మాలకొండయ్య విధ్యార్థినులతో ఇష్టాగోష్టిగా ముచ్చటించారు. వారిని ఆశీర్వదిస్తూ లక్ష్య సాధనలో అవాంతరాలను అధికమించటమే కీలకమన్నారు.

ప్రతిపక్షాలు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాయి : మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి, సూర్య బ్యూరో : శ్రీకాకుళంలో జరిగిన సంఘటన దురద ష్టకరమని, సున్నితమైన రిజర్వేషన్ సమస్యను అందరికి ఆమోదయోగ్యమైన రీతిలో ఎవరికి అన్యాయం జరగకుండా చూస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని రాష్ట్ర న్యాయ, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నిన్న శ్రీకాకుళంలో జరిగిన సంఘటన నేపద్యంలో ఈరోజు ఉదయం ముఖ్యమంత్రితో సమావేశమైన మంత్రి రవీంద్ర ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివ ద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేని దుష్టశక్తులు, అమాయక గిరిజనులను రెచ్చగోట్టి రాజకీయంగా లబ్దిపోందాలని చూస్తున్నారని, అలాంటివారి ఆటలు సాగనివ్వమని హెచ్చరించారు. రాష్ట్రంలో గతంలో ఎప్పుడూలేని కోత్త సంసతిని ప్రవేశపెట్టి ప్రతిపక్షాలు రాజకీయంగా లబ్దిపోందాలని చూడటం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి తమ సమస్యను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్ళే హాక్కు ఉందని, ఆందోళన ముసుగులో ప్రతిపక్షాలకు చెందిన దుష్టశక్తులు శాంతిభద్రతల సమస్యలను సష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. చంద్రబాబు ప్రభుత్వంలో ఎవర్గానికి అన్యాయం జరుగదని, అన్నివర్గాలకు ఆమోదయోగ్యమైన రీతిలో న్యాయం చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని మంత్రి అన్నారు. గిరిజనులకు గానీ, మత్యకారులకు గానీ ఎలాంటి అన్యాయం జరుగదని, ఈవిషయంలో తమ ప్రభుత్వం స్పష్టమైన దక్పదంతో ఉందని మంత్రి తెలిపారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని మంత్రి ఈ ప్రకటనలో తెలియజేశారు.

15న గొల్లపూడి హైస్కూల్‌లో జాబ్‌మేళా



అమరావతి, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఎ.పి. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మేనేజర్ ప్రణయ్ ఒక ప్రక టనలో తెలియజేశారు. ఈ మెగాజాబ్‌మేళాకు 10వ తరగతి, ఐ.టి.ఐ (ఎలక్ట్రీషియన్) ఇంటర్మీ డియెట్, డిప్లొమో (ఈఈఈ), బి ఫార్మసీ, బిటెక్ లో ఉత్తీర్ణులైన 18 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల గల యువతీ యువకులు తమ ధృవీకరణ పత్రాలతో హాజరుకావలసిందిగా తెలిపారు. ఈ జాబ్ మేళాకు హాజరుకావలసిన యువతీ, యువకులు తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవలసిందిగా మరియు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు తమ మెయిల్‌కు వచ్చిన హాల్‌టికెట్‌ను తప్పనిసరిగా తీసుకురావలసిందిగా కోరారు. యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మేనేజర్ ప్రణయ్ ఆ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ జాబ్‌మేళా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

బొడ్రాయి ప్రతిష్టకు కౌన్సిలర్ కంభంపాటి పద్మాశ్రీనివాస్ 10,116 రూ.ల విరాళం

కోదాడ రూరల్,మేజర్‌న్యూస్: మార్చి 8న పట్టణంలో జరగన్ను బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవానికి 11 వ వార్డు కౌన్సిలర్ కంభంపాటి పద్మా శ్రీనివాస్ 10116 రూ. ల విరాళం అంద జేసారు. ఈ కార్యక్రమంలో కమీటీ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ-బీజేపీ పొత్తు నా మూలంగా తెగదు

- ప్రతి విషయానికి మిత్ర ధర్మం అంటగట్టడం సబబు కాదు
- టీడీపీ-బీజేపీ పొత్తు నా మూలంగా తెగదు
- బీజేపీని అల్లరి పెట్టాలని టీడీపీ ధర్నాలు : ఎమ్మెల్సీ సోము వీర్రాజు

కర్నూల్,సూర్యబ్యూరో: టీడీపీ-బీజేపీ పొత్తు తన మూలంగా తెగదని ఏపీ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. మంగళవారం సూర్యబ్యూరోతో ఆయన మాట్లాడుతూ, ఏపీలో బీజేపీకి, నరేంద్రమోదీకి ప్రజాభిమానం లేకుండా చేయాలని టీడీపీ నేతలు చూస్తున్నారంటూ ఆరోపించారు. కేంద్ర బడ్జెట్ లో ఏపీకి అన్యాయం జరిగిందని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారని, మరి, రాష్ట్ర బడ్జెట్ లో అన్ని జిల్లాలకు న్యాయం చేస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రతి విషయానికి మిత్ర ధర్మం అంటగట్టడం సబబు కాదని, బీజేపీ మిత్ర ధర్మంతోనే వ్యవహరిస్తోందని, టీడీపీ-బీజేపీ పొత్తు తన మూలంగా తెగదని అన్నారు. బీజేపీని అల్లరి పెట్టాలని పార్లమెంట్ వద్ద టీడీపీ ధర్నాలు చేస్తోందని, బీజేపీని అన్ని వైపుల నుంచి ముట్టడిస్తూ విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

నిజాలు చెప్పిన వ్యక్తిని శత్రువుగా, అవినీతిపరుడిగా టీడీపీ చూస్తోందని, రాజకీయాల్లో ముఖ్యంగా కావాల్సింది కరప్షన్ కాదు కమిట్ మెంట్ అని, దీనిని ఆదర్శంగా తీసుకుని తాము జీవిస్తున్నామని అన్నారు.



ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు

- ఆదర్శ పట్టణాలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు
- వ్యర్థాల నుండి ఇంధన తయారీ ప్రాజెక్టులపై సమీక్ష
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్

విజయవాడ, సూర్య బ్యూరో : వివిధ నగరాలు, పట్టణాలలో కాలువలు, డ్రైన్లలో ఇష్టానుసారం ప్లాస్టిక్ వస్తువులను వేయకుండా నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలోని ఆయన కార్యాలయంలో అమత్ (అటల్ మిషన్ ఫర్ రెజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్సు ఫార్మేషన్) పథకానికి సంబంధించి 8వ రాష్ట్ర స్థాయి హైపవర్ స్టీరింగ్ కమిటీ సిఎస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాలు, పట్టణ ప్రాంతాల్లోని కాలువలు, డ్రైన్లలో ఇష్టానుసారం ప్లాస్టిక్ వస్తువులను వేయడం వల్ల జల వాయు కాలుష్యం కలుగుతోందని దీనిని పూర్తిగా నివారించాల్సిన ఆవశ్యకత ఉందని స్పష్టం చేశారు. అదే విధంగా రోడ్ల ప్రక్కన చెత్తను, ఇతర వ్యర్థ పదార్థాలను కుప్పలుగా వేయడం ద్వారా దుర్గంధం వ్యాపించడంతోపాటు ప్రజలు అనేక రకాల అనారోగ్యాలకు లోను కావాల్సి వస్తోందని దీనిపై కూడా తగిన నివారణ చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. రోడ్ల వెంబడి వైర్లు, ఇతర కేబుల్ వైర్లను వేసేందుకు రోడ్లను ఇష్టానుసారం తవ్వకుండా నివారించేందుకు గొట్టాల ద్వారా అలాంటి వైర్లు, కేబుల్స్ వేసేందుకు వీలుగా పిపిపి విధానంలో ఒక ప్రణాళికను సిద్ధం చేయా లని మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులను సిఎస్ ఆదేశించారు. తాగునీరు, మరుగుదొడ్లు, రైయిన్ వాటర్, స్ట్రారమ్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, ప్లాస్టిక్ వస్తువుల సమస్య వంటి ఐదారు ప్రధాన పట్టణ కనీస మౌళిక సదుపాయాల పరంగా కొన్ని నగరాలు, పట్టణాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన ఆదర్శ పట్టణాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికను రూపొందించి అమలు చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సిఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. ముఖ్యంగా నగరాలు, పట్టణాల్లో ప్రస్తుతం ఉన్న పబ్లిక్ టాయి లెట్లను ప్రజలు ఏ విధంగా ఉపయోగించుకుంటుంది పరిశీలించి అవసరమైన ప్రాంతాల్లో మరిన్ని మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం ద్వారా సుందర, పరిశుభ్రమైన పట్టణ, నగరాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అంతేగాక రోడ్డు సైడ్ సౌకర్యాల కింద వివిధ జాతీయ రహదారులు, ఇతర ప్రధాన రహదారుల వెంబడి తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలను కల్పించాల్సిన అవసరం ఉందని ఆదిశగా తగిన ప్రణాళికలను రూపొందిం చాలని చెప్పారు. అలాగే ఆయా రహదారుల వెంబడి గల వివిధ పెట్రోల్ బంకులు, ఇతర వ్యాపార వాణిజ్య కేంద్రాల పరిధిలోను, మార్కెట్లు, వంటి చోట్ల నిర్వహించే టాయిలెట్లు ప్రజలందరూ వినియోగించేందుకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.కొన్ని అభివ ద్ధి చెందిన దేశాల్లోని నగరాలు, పట్టణాల్లోని రహదారులపై ఎంతదూరంలో పబ్లిక్ టాయి లెట్ అందు బాటులో ఉందనేది ప్రత్యేక సైనేజి బోర్డుల ద్వారా తెలియజేయడం జరుగు తుందని అదే రీతిలో ఇక్కడ కూడా ఏర్పాటు చేయాలని చెప్పారు. పాంతాల వారీగా పారిశుద్ధ్య సిబ్బందికి బాధ్యతలు అప్పగించి వారి పనితీరును ఎప్పటి కప్పుడు సమీక్షించి బాగా పనిచేసే సిబ్బందికి తగిన ప్రోత్సాహకాలను అందిం చాలని చెప్పారు. అంతేగాక నిబంధనలను ఉల్లంఘించే వారి నుండి జరిమా నాలు విధించి వసూలు చేస్తే చాలా వరకూ పట్టణాల్లో మెరుగైన పరిస్థితు లు ఏర్పడతాయని సిఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర మునిసిపల్ మరియు పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి కరికాల వలవన్ మాట్లాడుతూ లక్ష జనాభాలోవు గల 30 పట్టణాలు వరకూ అమత్ పథకం కింద కవర్ చేయడం జరుగుతోందని తెలిపారు.రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ సంచాలకులు మరియు ఈహైపవర్ స్టీరింగ్ కమిటీ కన్వీనర్ కె.కన్నబాబు మాట్లాడుతూ సాప్ 2016-20 ఐదేళ్ల ప్రణాళిక కింద అమత్ పథకం కింద 3వేల 762 కోట్ల రూ.ల అంచనాతో వివిధ పట్టణాల్లో తాగునీరు, సీవేజ్ వాటర్ మేనేజిమెంట్, స్టారమ్ వాటర్ డ్రైనేజి, పార్కుల, స్థలాల సుందరీకరణ వంటి 179 ప్రాజెక్టులను చేపట్టడం జరిగిందని తెలిపారు.వాటిలో ఇప్పటికే 145 ప్రాజెక్టులకు టెండర్లు పిలవగా 129 ప్రాజెక్టులు ఇప్పటికే పనులు ప్రారంభం కాగా 10ప్రాజెక్టులను పూర్తి చేయడం జరిగిందని వివరించారు. విజయవాడ నగరంలో 22 పబ్లిక్



టాయిలెట్లు,30కమ్యునిటీ టాయిలెట్లు ఏర్పాటు చేయగా విశాఖపట్నంలో 107 పబ్లిక్ టాయిలెట్లు,140 కమ్యునిటీ టాయిలెట్లు ఏర్పాటు చేశామని వివరించారు.మిగతా నగరాలు,పట్టణాల్లో కూడా అవసరాన్ని బట్టి వీటిని ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు.

వ్యర్థాల నుండి ఇంధన తయారీ ప్రాజెక్టులపై సమీక్ష

రాష్ట్రంలో విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి, తాడేపల్లిగూడెం, నెల్లూరు, విజయనగరం, అనంతపురం, కడప, కర్నూల్‌లలో ఏర్పాటు చేస్తున్న వ్యర్థాల నుండి ఇంధనం(వేస్ట టు ఎనర్జీ) తయారీ ప్రాజెక్టులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. ఈ మేరకు మంగళవారం వెలగపూడి సచివాలయం లోని ఆయన కార్యాలయంలో ఈ ప్రాజెక్టులపై అధికారులు,డెవలపర్స్ తో సమీక్షిస్తూ నిర్దేశిత గడువు ప్రకారం సకాలంలో పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విశాఖపట్నం,గుంటూర్ లలో చేపట్టిన వేస్టు టు ఎనర్జీ ప్రాజెక్టుల పనులు జరుగుతుండగా మిగతా చోట్ల పనులు ప్రారంభించాల్సి ఉన్నందున త్వరితగతిన మొదలు పెట్టాలని సిఎస్ చెప్పారు. అనంతరం ఆయా ప్రాజెక్టు ప్రాంతాలను వర్చువల్ ఇన్స్పెక్షన్ ద్వారా సిఎస్ పరిశీలించారు. ఈ సమావేశంలో ప్రత్యేక పర్యావరణ శాఖ ప్రధాన కార్యదర్శి అనంతరాం, గృహ నిర్మాణ శాఖ ఎండి కాంతిలాల్ దండే,స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఎండి ఎన్.మురళీధర్ రెడ్డి,ఎపి అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజిమెంట్ లిమిటెడ్ సిఇఓ ప్రకాశ్ గౌర్, స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ పి.ప్రభాకర్, డెవలపర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ళపట్టాలను పంపిణీ చేసిన స్పీకర్ కోడెల



వెలగపూడి, సూర్య బ్యూరో : సత్తెనపల్లి మండలం గుడిపూడి గ్రామంలో ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. గూడులేని 83మంది పేదలకూ డాక్టర్ కోడెల శివప్రసాదరావు కాలనీలో ఇళ్ల పట్టాలను స్పీకర్ అందించారు. పట్టాలు ఇచ్చినవారికి ప్రభుత్వం ఇళ్లు నిర్మి స్తుందని, అన్న ఎన్టీఆర్ హయాం నుండి పేదల అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఈ ప్రభుత్వం పేదలపై ప్రత్యేక శ్రద్ధ చూపు తోందని, అందులో భాగమే దళిత తేజం వంటి కార్యక్రమాలు చేస్తుందని స్పీకర్ వెల్లడించారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చ



విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్ర ఆర్థిక మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి యనమల రామకృష్ణుడు అధ్యక్ష తన విజయవాడలో తన నివాసంలో మచిలీపట్నం పార్ల మెంట్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. కృషా? జిల్లా గ్రీవెన్స్ క్లియరెన్స్ లో నెం.1 జిల్లాగా ఉంది దీనికి సంబంధించి నియోజక వర్గాలో గ్రీవెన్స్ క్లియరెన్స్ ఎలా జరుగుతుందనే దానిపై ఎమ్మెల్యేలు, నియోజక వర్గ ఇంచార్జిలతో యనమల రామకృష్ణుడు చర్చించారు. దళిత తేజం కార్య క్రమం నియోజకవర్గాలలో ఏవిధంగా జరుగుతుంది. కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించడానికి చేపట్టవల్సిన కార్యక్రమాలపై చర్చించారు. జన్మ భూమి కమీటీలను మార్చుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది కాబట్టి జన్మ భూమి కమీటీలో బాగా పనిచేయని సభ్యులను తప్పించి ప్రజలతో మమే కమై కష్టపడి పనిచేసే వారిని జన్మభూమి కమీటీలో అవకాశం కల్పించా లని మంత్రి యనమల రామకృష్ణుడు అదేశించారు. సాధికార మిత్ర, సేవా మిత్ర కమీటీలు పనితీరుపై సమావేశంలో చర్చించారు. ఓడిఎఫ్ నూరు శాతం జరి గిన నియోజకవర్గాలపై చర్చించారు, ఇంకా పూర్తి కాని నియోజకవర్గాలలో నూరు శాతం ఓడిఫ్ నియోజకవర్గాలగా మారాలని యనమల సూచించారు. నియోజక వర్గాలలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, ఎమ్మెల్యేలు కాగిత వెంకట రావు, ఉప్పిలేటి కల్పన, వల్లభనేని వంశీ, బోడె ప్రసాద్, గుడివాడ్ల ఇంచార్జ్ రావి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య

నేడు ట్రస్టుభవన్‌లో చంద్రబాబు సమక్షంలో చేరిక



హైదరాబాద్, సూర్యప్రతినిధి : మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య తెలుగు దేశం పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారైంది. 7న హైదరాబాద్‌కు ఏపీ సీఎం, పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వస్తున్న సందర్భంగా ఆయన చేరిక ఉంటుందని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఆ రోజు ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో బండి పుల్లయ్యతోపాటు ఆయన అనుచ రులు చంద్రబాబు సమక్షంలో చేరనున్నారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కంది కొండకు చెందిన ఆయన విద్యార్థి దశ నుంచే వామపక్ష భావజా లంతో పని చేస్తూ కమ్యూనిస్టు పార్టీ ముఖ్య నాయకుడిగా ఎదిగారు. ఆ క్రమం లోనే స్థిరపడ్డారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో 1994లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం మిత్రపక్షాల సీపీఐ అభ్యర్థిగా తొలిసారి కాం గ్రెస్ కంచుకోటకు బీటలు వారేట్టు చేసి ఎమ్మెల్యేగా అసెంబ్లీలో కాలుమోపారు. 1999 తర్వాత మారిన రాజకీయ పరిస్థితుల్లో 2001లో టీఆర్ఎస్ వ్యవస్థాపకుల్లో సభ్యుడిగా పనిచేశారు. తర్వాత క్రమంలో మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్ నెలకొల్పిన నవతెలంగాణ పార్టీలో చేరారు. ఆ పార్టీ పీఆర్‌పీలో వీలినం అయ్యాక స్తబ్ధంగాఉంటూ వచ్చిన బండి పుల్లయ్య గత కొద్దికాలంగా క్రియా శీలక రాజకీయాల్లో పనిచేసేందుకు ఉత్సాహం కనబరుస్తూ వచ్చారు. అందులో భాగం గానే టీడీపీలో చేరేందుకు నిర్ణయించుకున్నట్లు ఆయన చెప్పారు.

హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంగా కృషి




- అటవీ శాఖ లక్ష్యాలు అధిగమిస్తాం
- వనమిత్ర నర్సరీల అభివృద్ధికి రూ 3 కోట్లు కేటాయింపు
- 20 కోట్ల మొక్కలు నాటే దిశగా ప్రణాళికలు రూప కల్పన
- అడువుల అభివృద్ధి, భూగర్భ జాలాలు పెంపునకు చర్యలు
- ఎర్ర చందనం అక్రమ రవాణాకు అడ్డుకట్ట
- రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలు అభివృద్ధికి చర్యలు
- రాష్ట్ర అటవీ శాఖా మంత్రి శిద్ధా రాఘవరావు

రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో వనమిత్ర నర్సరీలు 19 ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర అటవీ శాఖా మంత్రి శిద్ధా రాఘవరావు తెలిపారు. మంగళవారం ఆయన రాజమహేంద్రవరం విచ్చేసిన సందర్భంగా స్థానిక రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం నందు తూర్పు, పశ్చిమ, కృష్ణా జిల్లాల అటవీ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతక ముందు ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జాతీయ రహదారులను ఆనుకుని 13 జిల్లాలో 19 వనమిత్ర నర్సరీలు ఏర్పాటు చేయుటకు అన్నీ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 13 జిల్లాల్లో 19 వనమిత్ర నర్సరీలు ఏర్పాటు చేయుటకు అన్నీ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వనమిత్ర నర్సరీలు అభివృద్ధికి రూ 3 కోట్ల రూపాయల కేటాయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 24 శాతం అడవిప్రాంతం ఉందని దానిని మరో 15 శాతం పెంచి హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అడువులు అభివృద్ధికి, భూగర్భ జాలాలు, చెక్ డ్యామ్‌లు పెంచేందుకు 500 కోట్ల రూపాయలు వెచ్చించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 20 కోట్ల మొక్కలు నాటేందుకు పెద్దఎత్తున కార్యచరణ చేపట్టడం జరిగిందని ప్రభుత్వ ఖాలీ ప్రాంతాల్లోను, విశ్వవిద్యాలయంలోనూ, కళాశాల నందు పాఠశాలనందు, మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దేశంలోని 29 రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి టూరిజం ప్రాంతాలు దర్శించుటకు అనేక మంది తరలిస్తున్నారని తెలిపారు.

రాష్ట్రంలో ఎర్రచందనం దొంగతనం జరగకుండా గట్టి భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రతీ 3 నెలలకు అమ్మకాలు అధికార పూర్వకంగా జరుగుతున్నాయని ప్రస్తుతం 4,600 టన్నులు ఎర్రచందనం అమ్మకానికి సిద్ధంగా ఉందని దీనికి కేంద్ర ప్రభుత్వం అనుమతి రావాల్సి ఉంటుందని తెలిపారు. అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా రూ 150 కోట్ల ఆదాయం లభించిందని అన్నారు. వన్య ప్రాణులను కాపాడుకుంటు, అడవిని పరిరక్షించే దశలో అన్నీ విధాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో చింతూరు, పాపికొండలు, ప్రాంతాలు కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన ప్రాంతాల్లో టూరీజంనకు పెద్ద పీట వేయాలని అన్నారు. కోరంగి అడవి ప్రాంతాన్ని కూడా ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో టూరీజం అభివృద్ధి రాష్ట్రం మరింత మరింత శ్రద్ధ తీసుకుని పూర్తి స్థాయిలో అభివృద్ధికి అన్నీ విధాల కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారుల సమీక్షలో ఆయన మాట్లాడుతూ అడవి ప్రాంతాలకు సంబంధించిన ఎటువంటి పొరపాట్లు అధికారులు చేసిన యెడల ఎటువంటివారైనా క్షమించేదిలేదని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న తరుణంలో అధికారులు అంతా మరింత కష్టపడి పని చేయవల్సిన అవసరం ఉంటుందని ఆయన తెలిపారు. అక్రమ రవాణాలను పూర్తి స్థాయిలో అరికట్టేందుకు అధికారలు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. చెక్‌పోస్టుల వద్ద మరింత భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా రాజమహేంధ్రవరం చీఫ్ కన్జర్వేటర్ జెయస్ఎన్ మూర్తి మాట్లాడుతూ చెక్ పోస్టుల వద్ద 24 గంటల బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎప్పటికప్పుడు డిఎఫ్‌లోలు అందరిని సంబంధిత ప్రాంతాలు సందర్శించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ డీఎఫ్‌వో నందిని సలారియా, ఇతర డీఎఫ్‌వోలు రామకృష్ణ, ప్రసాద్‌రావు, సాయిబాబా, నాగేశ్వరరావు, అనంతశేఖర్, పోలు ష్యన్ కంట్రోల్ బోర్డు ఈఈ రామారావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వెల్‌లోకి దూసుకెళ్లిన వైసీపీ ఎంపీలు

అంతకు ముందు గేట్-1 వద్ద ప్లకార్డులతో నిరసన



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా నినాదాలతో లోక్‌సభ మంగళవారం దద్దరిల్లింది. విభజన హామీలు అమలు చేయాలంటూ వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు సభలో ఆందోళనకు దిగారు. వెల్‌లోకి దూసుకు వెళ్లి నిరసన తెలుపుతున్నారు. సుమారు మూడు గంటల నుంచి ఎంపీలు తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. విభజన హామీలపై స్పష్టమైన ప్రకటన వచ్చే వరకూ తమ ఆందోళన కొనసాగుతుందని ఎంపీలు స్పష్టం చేశారు. మరోవైపు టీడీపీ ఎంపీలు కూడా వెల్‌కు వచ్చి తమ నిరసన తెలిపారు. కాగా అంతకు ముందు వైసీపీ ఎంపీలు పార్లమెంట్ గేట్-1 వద్ద ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసనకు దిగిన విషయం తెలిసిందే. మరోవైపు పార్లమెంట్‌లో వైసీపీ, టీడీపీ ఎంపీల ఆందోళనపై చర్చించేందుకు కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశం అయ్యారు. ఇతర విపక్షాలు కూడా వివిధ అంశాలపై ఆందోళన చేపట్టాయి. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. పదే పదే విజ్ఞప్తిచేసినా సభ్యులు పట్టువీడకపోవడంతో సభాపతి సమావేశాలను కాసేపు వాయిదా వేశారు. తిరిగి సభ ప్రారంభం అయినా వైసీపీ తన పట్టు వీడలేదు. వైసీపీ ఎంపీలతోపాటు టీడీపీ ఎంపీలు స్పీకర్ పోడియంను చుట్టుముట్టి ఆందోళన కొనసాగిస్తున్నారు. రాజ్యసభలో వాయిదాల పర్వం కొనసాగింది. సభ ప్రారంభం కాగానే విపక్షాలు ఆందోళనకు దిగడంతో చైర్మన్ వెంకయ్య నాయుడు రాజ్యసభను మధ్యాహ్నం 2 గంటల వరకూ వాయిదా వేశారు. వాయిదా అనంతరం సభ గందరగోళం కొనసాగడంతో సమావేశాలు మధ్యాహ్నం 3 గంటల వరకూ వాయిదా పడ్డాయి.

తలకు పిలక, రిబ్బన్, చేతిలో

చిడతలతో వినూత్నంగా నిరసన

పాటలు పాడిన చిత్తూరు ఎంపీ శివప్రసాద్


గాంధీ విగ్రహం ముందు మరోసారి టీడీపీ ధర్నా

ఢిల్లీ, సూర్యబ్యూరో : ఏపీకి జరిగిన నష్టాన్ని వెంటనే పూడ్చాలని, తమ డిమాండ్లను బడ్జెట్ ప్రతిపాదనల్లో చేర్చాలని కోరుతూ తెలుగుదేశం ఎంపీలు వరుసగా మంగళవారం రెండో రోజూ పార్లమెంట్‌లో నిరసన తెలిపారు. ఈ క్రమంలో చిత్తూరు ఎంపీ శివప్రసాద్ మరోసారి వినూత్నం గా పార్లమెంట్ కు వచ్చారు. తలకు వెంట్రుకలకు పిలక వేసుకుని, దానికో రిబ్బన్ కట్టుకుని, మెడలో పూలమాల, చేతిలో చిడతలు పట్టుకుని వచ్చి పాటలు పాడుతూ నిరసన తెలిపారు. టీడీపీ సభ్యులంతా గాంధీ విగ్రహం ముందు నిరసన తెలుపుతుంటే, ఓం నమో నారా అంటూ శివప్రసాద్ అటూ ఇటూ తిరుగుతూ హడావుడి చేశారు.

ఇద్దామంటే నంది అవార్డులు కూడా అయిపోయాయి


ఆంధ్రా మేధావుల ఫోరం

తూర్పుగోదావరి, మేజర్‌న్యూస్: ఏపీ సీఎం చంద్రబాబు నాయుడితో పాటు టీడీపీ ఎంపీలపై ఆంధ్రా మేధావుల ఫోరం అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ మండిపడ్డారు. టీడీపీ ఎంపీలు వేసే నాటకాలకు అవార్డులు ఇద్దామంటే నంది అవార్డులు కూడా అయిపోయాయని ఎద్దేవా చేశారు. కాకినాడలో విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని మోదీ ఇంటి ముందు ధర్నా చేయాలంటే టీడీపీ ఎంపీలకు, మంత్రులకు భయమన్నారు. ఆస్కార్ అవార్డులు ఇద్దామంటే నాటకాలకు ఆస్కార్ అవార్డులు ఇవ్వరని అపహాస్యమాడారు. చంద్రబాబు ధర్నా చేయాల్సింది శ్రీకాకుళంలో అధికారుల ముందు కాదని, ధైర్యం ఉంటే ఢిల్లీలోని ప్రధాని మోదీ ఇంటి ముందు చేయాలని సూచించారు. ధైర్యం కావాలంటే ఓ సారి గదిలోకి వెళ్లి ఎన్టీఆర్ చిత్ర పటం చూడాలన్నారు. చంద్రబాబు నాయుడికి దిక్కుమాలిన సలహాదారులు దొరికారని వ్యాఖ్యానించారు



ఆందోళనపథంలో వైసీపీ

బడ్జెట్‌లో ఏపీకి అన్యాయంపై పార్లమెంటులో నిరసన



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు పార్లమెంటు వేదికగా పోరుబాట కొనసాగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ విషయమై కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ రాజ్యసభలో ప్రకటన చేసిన నేపథ్యంలో ఉభయ సభల్లో టీడీపీ ఎంపీలు తమ ఆందోళన విరమించారు. అదే సందర్భంలో టీడీపీ ఎంపీలు నిర్వహించిన ఆందోళనకు కేంద్ర మంత్రులు అశోక్ గజపతిరాజు, సుజనా చౌదరి దూరంగా ఉండటం గమనార్హం. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై ఆందోళన కొనసాగించాలని వైసీపీ ఎంపీలు నిర్ణయించారు. రాజ్యసభలో అరుణ్ జైట్లీ చేసిన ప్రకటనలో కొత్త విషయం లేదని వారు స్పష్టం చేశారు. గతంలో చెప్పినవాటినే జైట్లీ మళ్లీ చెప్పారని తెలిపారు. రాష్ట్రానికి న్యాయం జరిగే వరకు తాము వెనక్కితగ్గబోమని వైసీపీ ఎంపీలు తేల్చిచెప్పారు. పార్లమెంటు లోపల, బయట తమ ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు

20 నుంచి శ్రీలక్ష్మీనృసింహ బ్రహ్మోత్సవాలు

విజయవాడ, సూర్య బ్యూరో : రాజధాని అమరావతిలోని మంగళగిరి శ్రీలక్ష్మి నృసింహస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్స వాలు ఈనెల 20 నుంచి ప్రారంభం కాను న్నాయి. ఉత్సవాల నిర్వాహణపై అధికారులు, ప్రజాప్రతినిధులతో ఆలయ ప్రాంగణంలో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. మార్చి 3 వరకు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈనెల 28 అర్ధరాత్రి స్వామి కల్యా ణోత్సవం, మార్చి 1న రథోత్సవం జరగనుంది.

వడివడిగా హెచ్‌సీఎల్ అడుగులు

- రాజధానిలో తొలి మల్టీనేషనల్ కంపెనీ
- దుర్గాపురంలోని 28 ఎకరాల్లో ప్రారంభం
- 2019 మార్చి నాటికి సంస్థ తొలిదశ కార్యకలాపాలు

విజయవాడ, సూర్య బ్యూరో : అమరావతి రాజధాని పరిధిలో మొట్టమొదటి భారీ ఐటీ ప్రాంగణం ఏర్పాటుకు పనులు ప్రారంభమయ్యాయి. గన్నవరంలోని 28 ఎకరాలలో హెచ్‌సీఎల్ ప్రాంగణాన్ని ఏర్పాటు చేసేందుకు పనులు మొదలయ్యాయి. రాజధాని పరిధిలో ఇప్పటికే 37కు పైగా ఐటీ సంస్థలు ఏర్పాటైనప్పటికీ అవన్నీ 500లోవు ఉద్యోగులు ఉన్న కంపెనీలే. తొలిసారి వేల మంది ఉద్యోగులకు ఉపాధిని కల్పించే పెద్ద ఐటీ ప్రాంగణం గన్నవరం విమానాశ్రయం ఎదురుగా దుర్గాపురంలో కేటాయించిన స్థలంలో రూపుదిద్దుకుంటోంది. రెండు దశల్లో 28 ఎకరాలలో ఏర్పాటు చేస్తున్న ఈ ప్రాంగణం దక్షిణ భారతదేశంలోనే అత్యంత కీలకమైనదిగా మారనుంది. 2019 మార్చి నాటికి తొలిదశ పనులను పూర్తిచేసి ఇక్కడ కార్యకలాపాలను ప్రారంభించనున్నారు. ఈ ప్రాంగణం అందుబాటులోనికి తీసుకురావడం ద్వారా ఐదు వేల నుంచి ఏడు వేల మంది వరకూ ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఇదే ప్రాంగణంలో ఐటీ శిక్షణ సంస్థను కూడా హెచ్‌సీఎల్ సంస్థ నెలకొల్పనుంది. ఇక్కడే యువతకు శిక్షణ ఇచ్చి సంస్థలో ఉద్యోగులుగా తీసుకోనున్నారు. గన్నవరం విమానాశ్రయానికి ఎదురుగా ఉన్న ఆర్టీసీ స్థలాన్ని ప్రభుత్వం గత ఏడాది హెచ్సీఎల్ టెక్నాలజీ కోసం కేటాయించింది. ఈ స్థలంలో ఆర్టీసీ అకాడమీకి సంబంధించిన భవనాలున్నాయి. వీటిని తొలగించే పనులు ప్రస్తుతం ప్రారంభమయ్యాయి. 28ఎకరాల ప్రాంగణం చుట్టూ తొలుత ప్రహరీ నిర్మాణం పనులు చేపడుతున్నారు. దానికోసమే చుట్టూ చదును చేస్తున్నారు. ఏడాదిలోగా తొలిదశ కార్యకలాపాలను ఇక్కడ హెచ్‌సీఎల్ టెక్నాలజీ సంస్థ ప్రారంభిస్తుందని ఐటీ మంత్రి నారా లోకేశ్ సైతం స్పష్టం చేశారు. గన్నవరం విమానాశ్రయం ఇక్కడికి కేవలం పావు కిలోమీటరు దూరంలోనే ఉండడంతో ఈ ప్రాంతం ఐటీ పరిశ్రమలకు అనుకూలంగా ఉండబోతోంది. హెచ్‌సీఎల్ సంస్థ పనులు జరుగుతున్న స్థలానికి సమీపంలోని మేధాటవర్స్ ఉంది. దీనిలో ఇప్పటికే 12 ఐటీ సంస్థలు నడుస్తున్నాయి. 1200 మంది వరకూ ఉద్యోగులున్నారు. మేధాటవర్స్ లో రెండు లక్షల చదరవు అడుగులు ఉండగా 70వేల వరకూ ఇంకా ఖాళీ ఉంది. దీనిలో త్వరలో హెచ్‌సీఎల్ అనుబంధ సంస్థ తమ సంస్థను నెలకొల్పబోతోంది. ఈ సంస్థలో వెయ్యి మంది వరకూ ఉపాధి దొరకనుంది. ఈ సంస్థ ఏర్పాటు చేస్తే మేధాటవర్స్ పూర్తిగా నిండిపోతుంది. భవిష్యత్తులో వచ్చే కంపెనీల కోసం మేధాటవర్స్ వెనుకనే రెండో ఐటీ టవర్లను ప్రభుత్వం నిర్మిస్తోంది. ఈ టవర్‌లో4.4 లక్షల చదరవు అడుగుల స్థలం అందుబాటులోనికి వస్తుంది. రెండు నెలల కిందట ఈ టవర్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. దీనిలో మరో 25 వరకూ ఐటీ సంస్థలను నెలకొల్పనున్నారు.



"ఆంధ్రాను కాపాడుకుందాం" 8న రాష్ట్ర బంద్

నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్‌కుమార్

విజయవాడ, మేజర్‌న్యూస్ : ప్రత్యేకహోదా, విభజన హామీలను చివరి బడ్జెట్‌లో కూడా మోసం చేసిన మోడీ (బిజెపి, టిడిపి) బాబు, జోడి విధానాలకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి పిలుపు మేరకు 8న జరిగే రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆంధ్ర రత్న భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా బంద్‌ను విజయవంతం చేయాలని, అన్ని రాజకీయ పార్టీలను కోరడం జరిగిందన్నారు. ఈ రోజు ఆంధ్రరత్న భవన్‌లో 'రాజకీయ, వర్తక, వాణిజ్య, రవాణ, కార్మికుల సంఘాల నాయకు లతోను, విద్యా సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, బంద్‌కు వారి మద్దతు కోరినట్లు తెలిపారు. ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ అట్టహాసంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ఆసాంతం ఎన్నికల బడ్జెట్ అన్నారు. ఇది అభూత కల్పనల బడ్జెట్ ప్రవేశపెట్టడంలో కాషాయ సర్కార్‌కే సాధ్యమైందన్నారు. బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి, ప్రజా ఆరోగ్యం తదితర కీలక రంగాలకు నిధులు కేటాయిస్తున్నట్లు పెద్ద ఎత్తున భ్రమలను కల్పించిందన్నారు.

సూర్య
హైదరాబాద్
బుధవారం
7 ఫిబ్రవరి 2018
9

సూర్య

ధీర
VOICE OF WOMEN







ముదిమి వయసులోనూ
వైద్యం చేస్తున్న అల్లా ఇలీ





అల్లా ఇల్లీనిచ్నా లెషుష్కినా రష్యాలోని ఓ సాధారణ వైద్య నిపుణురాలు. అలా అని కొట్టి పారేయకండి... గత 67 ఏళ్లుగా ఆమె తన వైద్య వృుఎత్తిని కొనసాగిస్తోంది. 86 ఏళ్లు వచ్చినా ఇప్పటికీ ఆసుపత్రిలో పనిచేస్తూ ఆమె ప్రతిరోజూ కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ప్రపంచంలోనే అత్యంత అధికవయసుండి సేవలందిస్తున్న వైద్యనిపుణులలో ఒకరిగా పేరుసంపాదించుకుందామె. తన వృత్తి జీవితంలో సగటున రోజుకు నాలుగు ఆపరేషన్లు చేసి ఎందరికో ప్రాణదానం చేసారామె. 10,000 కంటే ఎక్కువ శస్త్రచికిత్సలను నిర్వహించింది. ఇప్పటివరకు ఆమె ట్రాక్ రికార్డులో ఒక్క ఆపరేషన్ కూడా చెడిపోయిన దాఖలాలు లేక పోవటం హర్షణీయ పరిణామం. ఈ విషయంపై ఆమె ముందు ప్రస్తావిస్తే... అది నాకూ గర్వంగా ఉందని చెపుతుందామె. తన కెరీర్ ఆమె సున్నా మరణాలు నమోదు చేసుకోవటం పట్ల రష్యాన్ వైద్యలోకాన్ని సైతం నివ్వెరపోయేలా చేస్తోంది.







ఆగ్నేయ రష్యాలో మాస్కో సమీపంలోని ర్యాజన్ పట్టణ శివారులో అల్లా ఇల్లీనిచ్నా లెషుష్కినా ఓ వైద్యాలయంలో రోగులకు సేవలందిస్తోంది. ఉదయం 8 గంటలకు క్లినిక్లో ప్రతి రోజు తన వృత్తి జీవితాన్ని ప్రారంభిస్తుంది. ఆమె రోగుల బాగోగులు, ఆరోగ్యపరమైన అంశాలతో పాటు కుటుంబ వ్యవహారాలపైనా ఆమె ఆత్మీయ పలుకరింపులు అక్కడి వారిలో మానసిక ధైర్యాన్ని కలిగిస్తున్నాయి. సాటి మనిషిని భుజం మీద చెయ్యివేసి పలుకరించడం తనకు వైద్య పరంగా తెలిసిన ఉత్తమమైన వీక్షణగా చెప్తారామె. పెరుగుతున్న వయసు రీత్యా ఆమె వారానికి నాలుగు రోజులు కార్యకలాపాలు నిర్వహించడం ప్రారంభించారు. ఆమె చేతి వైద్యం తమని మరింత ఆరోగ్యవంతుల్ని చేస్తుందని భావించే ఇక్కడి రష్యన్లు. ఆమె కోసం రోజూ మూడు గంటల ముందే టోకెన్లు తీసుకుని వేచి ఉండటం గమనించదగ్గది. వైద్యపరీక్షల సమయంలో ఆమె ఆమె రోగి యొక్క శారీరక మార్పులు, మానసిక ఇబ్బందులు సైతం తన రిపోర్టులలో రాసుకుంటారు. ఇది వారికి ఉత్తమ వైద్య సేవలను అందించడానికి సహాయపడుతుందని తన నమ్మిక అని, పరిస్థితుల ప్రభావానికి అనుగుణంగా వైద్య చికిత్సలో మార్పులు తీసుకువచ్చే ఆస్కారం లభిస్తుందని చెప్తారామె.

చిన్నప్పుడు ఆకాశం, నక్షత్రాలు చూస్తూ, పెద్దలు చెవుతున్న కథలు వింటూ ఆమె తను గొప్ప భూగోళ శాస్త్రవేత్త కావాలని అనుకున్నానని, ఆదిశగా కొన్ని అడుగులు వేసినట్లు రష్యన్ వార్తాపత్రికలకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. అయితే ఓ పాఠశాల ముందు విగలాంగుడైన బాలుడు రక్తమెడుతూ కనిపించాడంతో ఆతనికి సపర్యలు చేసి, ప్రాణాలు రక్షించగలిగానని, ఆ సమయంలోనే వైద్యులు గురించి ఒక నవల చదివిన ప్పుడు సాధారణ ప్రజల ప్రాణాలు కాపాడేందుకు తానెందుకు డాక్టర్ కాకూడదని అనుకున్నట్టు చెప్పారామె. ఓ విధంగా ఆనవల తను ఒక సర్జన్గా మారిందుకు ప్రేరణ ఇచ్చింది. దీంతో మాస్కో మెడికల్ ఇన్స్టిట్యూట్ లో వైద్య విద్య అభ్యాసానికి దరఖాస్తు చేసా. ఆ సమయములో, ఇన్స్టిట్యూట్ లో చోటు సంపాదించటానికి తీవ్ర పోటీ ఉండేది. అది ఆషామాషీ వ్యవహారం కానే కాదు. అయినా నేనో లక్ష్యాన్ని నిర్దేశించుకునే వెకడుగు వేసే ప్రశక్తి ఉండదు కదా? ఆ పట్టుదలే సీటు వచ్చేలా చేసింది అని చెప్పారామె.

మాస్కో మెడికల్ ఇన్స్టిట్యూట్ అధ్యయనం వెళ్ళి, ప్రోజోలాజీని తన వైద్య విద్యలో ప్రత్యేకంగా ఎంచుకున్నారామె, ఇది ప్రేగుల మరియు మల సమస్యలతో బాధపడే వారికి వైద్య సేవలందించే ఔషధం రంగం. అప్పటికి రష్యాలో అన్ని విభాగాలలో వైద్య నివుణులు ఉన్నప్పటికీ ప్రొటోలజిస్టులను వేళ్లమీద లెక్కించగలిగిన స్థయిలోనే ఉన్నారు. దీనికి తోడు సమాజంలో కనిపించిన పరిస్థితులు చాలా దారుణంగా ఉండటం, శరీరంలోపలు జరుగుతున్న వ్యవహారం ప్రాణాలనే బలికొనటం గమనించి ఆ విభాగాన్ని నిర్వహించాలని కోరుకున్నానని చెప్పారు.

వైద్యవిద్యని అభ్యసించిన తొలినాళ్లలో చాలా కష్టాలు పడాల్సి వచ్చింది. అప్పట్లో వస్తుమార్పిడి ఎక్కువ. బంగాళదుంపలను పండిచే వ్యవసాయదారులైన నా తల్లదండ్రులు సంపాదించేదీ అంత మాత్రమే. ఆ క్రమంలో ఓ వైవు చదువుకుంటునే ఇంట్లో ఇచ్చిన వాటిని గుట్టుగా స్నేహితులతో కలసి పంచుకుని సాగిపోయేదాన్ని, నాకింకా గుర్తే... అప్పటి నా సహచరురాలు ఎక్కువగా అపరాలు, చిరుధాన్యాలు, గింజలు తీసుకువచ్చేంది. అవినీళ్లలో నాన్నవేసి తినేవాళ్లం. ఇప్పటికీ నేనింత ధృఢంగా పనిచేయగులుతున్నానంటే బహుశా అవే కారణమేమో? అని నవ్వుతూ చెవుతారామె. ఎన్నో అంశాలపై పరిజ్ఞానం సంపాదించానని, ముఖ్యంగాపేదలకు దేవుడిగా కనిపించే వైద్యుడు ఎలా వ్యవహరించకూడదో నేర్చుకున్నానని, అదే నేటికీ తన వృత్తి సంబంధమైన నైవుణ్యతను మరింత మెరుగు పరుచుకునేందుకు అవకాశాలని అందిస్తోందంటారామె. ఇది ప్రపంచంలోని ప్రతి వైద్య నివుణుడు పాటించాల్సిన అవసరం ఉందని చెవుతారామె.

తన వైద్య జీవితంలో 10వేలకు పైగా ఆపరేషన్లను పూర్తి చేయటంపై ప్రశ్నిస్తే... 'ఇది నాకు చాలా ఆసక్తికరంగా ఉంది, ఎందుకంటే ఎప్పుడూ నన్ను నేను గెలవాలని ఇష్టపడుతుంటా. నేను ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని అందుకు తగిన సహాయం చేయాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. 'చాలా సంవత్సరాల క్రితం నుంచి అనేక మందికి ఆపరేషన్ చేయటం వాటిలో ఇప్పటికీ కనీసం ఒక్కటి కూడా వైఫల్యం లేక పోవటం అంతా దైవేశ్చ. భవిష్యత్ తరాలు ఆరోగ్యవంతంగా ఉండటానికి నాజీవిత చరమాంకం వరంకూ వైద్యసేవలందించాలనే నేను కోరుకున్నా అని చెప్పారామె...

వైద్య వృత్తిలో ప్రజలకు సేవలందించడంలో ఆనందం పొందిన నాకు ఎన్నడూ వివాహం చేసుకోవాలని అనిపించలేదు. 30 సంవత్సరాల వయస్సులో రావాల్సిన ఆ ఆలోచన కాలక్రమంలో మరుగున పడిపోయింది... కాబట్టి నాకు సొంతగా పిల్లలు లేరు, అయితేనేం. ఎనిమిది పిల్లలని దత్తత తీసుకుని స్టూడియో అపార్ట్మెంట్లో నివసిస్తున్నా అని ఆనందంగా చెప్పారామె.

1990 మే 5న పదవీ విరమణ చేసారుగా... ఇంకా ఈ హడావిడి, సేవలు ఎందుకని ప్రశ్నిస్తే, లేదు పదవీ విరమణ అన్నది ఉద్యోగపమైనదే మినహా సేవలందించేందుకు విరమణ కాదని గ్రహించాలి. మనం చేసే ఏ పనిలో అయినా సంతృప్తి కలిగితే దానిని కొనసాగింపు కావాలి. అంతిమంగా సమాజంకోసం పనిచేయాలి. నాదృ‌ాఎష్టిలో నాకు పదవీ విరమణ అంటూ ప్రత్యేకంగా ఏమీ లేదు. డాక్టర్ – ఇది కేవలం వృాఎత్తి కాదు,వేల మంది జీవితాలకు మార్గం అని భావించాలి. అనిచెప్పారు అల్లహా వృత్తికి ఆమె విశ్వసనీయతకు గౌరవసూచకంగా, అల్లా ఇటీవలే రష్యాలో ఉత్తమ వైద్యుడికి బహుమతిని ప్రదానం చేసింది.









సూర్య
cinema@suryaa.com
హైదరాబాద్
బుధవారం
7 ఫిబ్రవరి 2018

సూర్య సినిమా

కాజల్ కమిటయ్యిందా?



బెల్లంకొండ శ్రీనివాస్ ప్రస్తుతం 'సాక్ష్యం' అనే సినిమా చేస్తుండడం తెలిసిందే. అయితే ఎంతవరకు నిజమో తెలియదు కానీ.. బెల్లంకొండ శ్రీనివాస్ తదుపరి చిత్రంలో క్రేజీ కాజల్‌ను తీసుకున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. నటుడిగా దాదావు పుష్కర కాలం అనుభవం కలిగిన శర్వానంద్‌తో కాజల్ చేస్తోందంటేనే.. చాలా ఆశ్చర్యంగా చూసిన జనాలు.. ఇప్పుడు బెల్లంకొండ శ్రీనివాస్‌కి జంటగా చేస్తోందంటే ముక్కున వేలేసుకుంటున్నారు. సదరు దర్శకనిర్మాతలకు కూడా కావాల్సింది బహుశా ఇదేనేమో మరి మనకు తెలియదు!

శివమెత్తిన సోగ్గాడు



అక్కినేని నాగార్జున-రాంగోపాల్ వర్మ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న నాలుగో చిత్రం రెగ్యులర్ షూటింగ్ మొదలై కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రం కొత్త షెడ్యూల్ ముంబైలో జరుగుతోంది. నాగార్జున, అజయ్, సాయాజీ షిండే కాంబినేషన్‌లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను షూట్ చేస్తున్నారు. బాలీవుడ్ యాక్షన్ కొరియోగ్రాఫర్ ఐజా షేక్ సారథ్యంలో ఈ యాక్షన్ ఎపిసోడ్ షూట్ జరుగుతోంది. ముంబైలోని ఎస్సెల్ వరల్డ్ ఎమ్యూజ్‌మెంట్ పార్క్‌లో యాక్షన్ సీక్వెన్స్‌తోపాటు ఛేజింగ్ సీన్స్ కూడా షూట్ చేస్తున్నారు. మార్చి 10 వరకూ జరగనున్న ఈ షెడ్యూల్లో కీలక సన్నివేశాలు కూడా చిత్రీకరించనున్నారు.

వణికించిన చలిలో నెచ్చెలితో..!!

ఇటీవల విడుదలైన 'రాజరథం'లోని రెండు పాటలు 'కాలేజ్ డేస్', 'నీలి మేఘమా' ప్రేక్షకుల నుండి మంచి స్పందన రాబట్టుకున్నాయి. దర్శకుడు అనూప్ సంగీతంలో రామజోగయ్య శాస్త్రి సాహిత్యంతో రూపొందిన ఈ పాటలు కనువిందైన దృశ్యాలతో వీక్షకులని విశేషంగా ఆకట్టుకున్నాయి. కలర్ ఫుల్ విజువల్స్‌తో అందంగా తెరకెక్కిన ఈ పాటల చిత్రీకరణ వెనక ఆసక్తికర విశేషాలున్నాయి. ఎన్నో అనుభూతులు గుర్తు చేసేలా, కలల్లో విహరింపచేసేలా ఉన్న ఆ పాటలు వాస్తవానికి అందులో నటించిన నిరూప్ అవంతికలను వణికించాయి.

ఆ పాటల చిత్రీకరణలో రెయిన్ సీక్వెన్స్ కోసం వాడిన నీరు చాలా చల్లగా ఉండడమే అందుకు కారణం. వణికించేంత చల్లని నీటిలో తడుస్తూ పాటకి తగ్గ ఎక్స్‌ప్రెషన్స్ ఇవ్వడానికి ఎంతో కష్టపడాల్సి వచ్చింది. 'కట్' చెప్పగానే చిత్ర బృందం నిరూప్, అవంతికల మీద వేడి నీళ్ళు పోసి, బ్లాంకెట్ కప్పాక కానీ మాములు స్థితికి వచ్చేవారు కాదు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా పెర్‌ఫెక్షనిస్ట్‌గా పేరున్న దర్శకుడు అనూప్ తాను అనుకున్న పర్‌ఫెక్ట్ షాట్ అనుకున్నట్లు వచ్చే వరకు రీటేక్‌లకి పిలిచేవారు. షూటింగ్ అయిపోయాక నిరూప్, అవంతికలు చలి దెబ్బకి హీటర్ల ముందు ఒక అరగంట కూర్చుంటే కానీ వణుకు తగ్గేది కాదు. తర్వాతి రోజున షూటింగ్ కి ఇబ్బంది రాకూడదని జ్వరంతోనే షూట్ చేశారు. సినిమా చిత్రీకరణ ఎంతో కష్టం, శ్రమతో కూడుకున్నది. ఇంత శ్రమ పడి చేశారు కాబట్టే 'రాజరథం' ట్రైలర్, పాటలు అంత అద్భుతంగా రాగలిగాయి. ప్రేక్షకులని ఇంతలా ఆకట్టుకోగలిగాయి. తమ మొదటి ప్రయత్నంలోనే ఉత్తమ నిర్మాణ విలువలతో మంచి సినిమాని ఇవ్వడానికి ప్రయత్నిస్తున్న 'రాజా రథం' టీంని అభినందించాల్సిందే. అజయ్ రెడ్డి, అంజు వల్లభనేని, విషూ దకప్పగారి, సతీష్ శాస్త్రి నిర్మాతలుగా వ్యవహరిస్తున్న 'రాజరథం' ఫిబ్రవరి 16 నుండి ప్రపంచవ్యాప్తంగా విడుదలకి సిద్ధంగా ఉంది.



భలే భలే సోగ్గాడు అనిపించే ఇంటిలిజెంట్

మస్కట్‌లో మస్తుగా ఎంజాయ్ చేశాం: లావణ్య త్రిపాఠి

సుప్రీం హీరో సాయి ధరంతేజ్ హీరోగా సెన్సేషనల్ డైరెక్టర్ వి.వి.వినాయక్ దర్శకత్వంలో సి కె ఎంటర్టైన్మెంట్స్ ప్రయివేట్ లిమిటెడ్ పతాకంపై సి.కళ్యాణ్ నిర్మించిన యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రం ఇంటిలిజెంట్. అందాల తార లావణ్య త్రిపాఠి హీరోయిన్‌గా నటించింది. సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం యు/ఏ సర్టిఫికెట్‌ని సాధించింది. ఫిబ్రవరి తొమ్మిదిన ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా హైయ్యెస్ట్ థియేటర్‌లలో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ లావణ్య త్రిపాఠి తెలిపిన ఇంటిలిజెంట్ చిత్ర విశేషాలు.



– ఈ చిత్రంలో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?

ఈ మూవీలో నా కేరెక్టర్ పేరు సంధ్య. యుఎస్‌లో చదువుకొని ఇండియాకి వచ్చి మా డాడీ బిజినెస్‌లు చూస్తుంటాను. చాలా కోపం ఎక్కువ. అలాంటి అమ్మాయి ప్రేమలో ఎలా పడింది అనేది సస్పెన్స్.

–సాయిధరంతేజ్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?

తేజ్ చాలా మంచి యాక్టర్‌తో పాటు మంచి డాన్సర్ కూడా. సెట్లో ఎప్పుడూ జోక్స్ వేస్తూ అందరిని నవ్విస్తుంటాడు. చాలా మంచి వ్యక్తి. మస్కట్‌లో షూటింగ్ అప్పుడు ఇద్దరం బాగా ఎంజాయ్ చేసాం. మా ఇద్దరి మధ్య మంచి కెమిస్ట్రీ వర్కవుట్ అయింది. లవ్ సీన్స్ అన్నీ చాలా ఫ్రెష్‌గా ఉంటాయి.

– సినిమా మెయిన్ స్టోరీ ఏంటి?

కథ చాలా ఇంటిలిజెంట్‌గా ఉంటుంది. వెరీ టిపికల్ కమర్షియల్ ఎంటర్టైనర్ మూవీ. ఒక సామాన్య వ్యక్తి తన తెలివితేటలతో సమాజానికి, పేద ప్రజలకి ఎలాంటి మేలు చేసాడు అనేది మెయిన్ కాన్సెప్ట్. ధర్మ క్యారెక్టర్‌లో తేజ్ చాలా పవర్‌ఫుల్‌గా కనిపిస్తాడు.

– డ్యాన్స్ విషయంలో ఏమైనా ప్రాక్టీస్ చేశారా?

ఫస్ట్ టైం ఈ చిత్రంలో డ్యాన్సులు బాగా ప్రాక్టీస్ చేసి చేశాను. లెజండరీ యాక్టర్ చిరంజీవి గారి "చమక్ చమక్" సాంగ్‌ని చూసాను. ఆ పాటని రీమిక్స్ చేయడం చాలా కష్టం. అయినా ఈ మూవీలో చేసాం. వెరీ బ్యూటిఫుల్ సాంగ్. సెల్ ఫోన్, కళ కళ కళామందిర్ పాటలు మాస్ ప్రేక్షకులను బాగా అలరిస్తాయి. తేజ్‌తో డాన్స్ చేయడం బాగా ఎంజాయ్ చేసాను.

– వి వి వినాయక్‌తో మీ వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్?

వెరీ హంబుల్ అండ్ వెరీ స్వీట్ డైరెక్టర్. పెద్ద డైరెక్టర్ అయినా కూడా డౌన్ టు ఎర్త్‌గా వుంటారు. చాలా కంఫర్ట్‌బుల్‌గా సెట్లో వుంటారు. ఆయనకేం కావాలో క్లియర్‌గా తెల్సు. ఏ సీన్ అయినా చాలా ఫాస్ట్‌గా తీస్తారు. నటిగా అయన దగ్గర చాలా విషయాలు నేర్చుకున్నాను.

– సినిమా హిట్ ఫ్లాప్‌లను మీరు ఎలా స్వీకరిస్తారు?

హిట్ ఫ్లాప్ అనేది కామన్. సక్సెస్‌ని ఎక్కువ ఎంజాయ్ చేస్తాం. ఫెయిల్యూర్ వచ్చినప్పుడు తప్పు ఎక్కడ జరిగిందో చూసుకొంటాం. ఫీడ్‌బ్యాక్ అనేది కచ్చితంగా తీసుకుంటాను. భలే భలే మగాడివోయ్, సోగ్గాడే చిన్ని నాయనా సినిమాలు కమర్షియల్‌గా నాకు మంచి పేరు తెచ్చి పెట్టాయి. అలాగే ఇంటిలిజెంట్ కూడా మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నాను.

– నెక్ట్స్ ఎలాంటి రోల్స్ చేయాలనుకుంటున్నారు?

డిఫరెంట్ డిఫరెంట్ క్యారెక్టర్స్ చేయాలనుకుంటాను. ఇప్పటి వరకు నేను చేసిన ప్రతి సినిమాలోనా క్యారెక్టర్‌ని ఎంతో ఇష్టపడి చేశాను.

– సి కె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌లో చేయడం ఎలా అనిపించింది?

మా నిర్మాత సి కళ్యాణ్ గారు వెరీ ప్యాషనేట్ ప్రొడ్యూసర్. క్వాలిటీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవకుండా ఈ చిత్రాన్ని బ్యూటిఫుల్‌గా నిర్మించారు. పాటలకి మాత్రమే కాకుండా ఫైట్స్‌కి కూడా భారీగా సెట్స్ వేసి తీశారు. అలాగే ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ సి వి రావు, పత్సా నాగరాజ్ ఇద్దరూ చాలా కోపరేట్ చేసి సినిమాని వండర్ ఫుల్‌గా చేశారు. సికెలో మళ్ళీ మళ్ళీ వర్క్ చేయాలని వుంది.

– ఎస్ ఎస్ థమన్ మ్యూజిక్‌కి ఎలాంటి ఫీడ్‌బ్యాక్ వచ్చింది?

చాలా హ్యూజ్ రెస్పాన్స్ వస్తుంది. రాజమండ్రిలో ప్రీ రిలీజ్ ఫంక్షన్ చాలా గ్రాండ్‌గా జరిగింది. దాదావు యాభై వేలమందికి పైగా హాజరయ్యారు. చాలా సంతోషంగా అన్పించింది. సాంగ్స్ అన్నీ చాలా పెద్ద హిట్ అయ్యాయి. థమన్ ఎక్స్‌ట్రార్డినరీ మ్యూజిక్ ఇచ్చాడు. థమన్ మ్యూజిక్ సినిమాకి చాలా ప్లస్ అవుతుంది.

– మీ క్యారెక్టర్‌కి డబ్బింగ్ చెప్పే ఆలోచన ఏమైనా ఉందా?

డెఫినెట్‌గా చెప్పాలని వుంది. ఇప్పుడిప్పుడే తెలుగు నేర్చుకుంటున్నాను. ఇంప్రూవ్ అయ్యాక డబ్బింగ్ చెప్తాను.

– నెక్ట్స్ కమిట్ అయిన మూవీస్ ఏంటి?

గీత ఆర్ట్స్ విజయ్ దేవరకొండ మూవీ చేస్తున్నాను. పరశురామ్ డైరెక్టర్. తమిళ్, మలయాళం నుండి కొన్ని ఆఫర్స్ వస్తున్నాయి. ఇంకా ఏది కమిట్ కాలేదు. నా ఫస్ట్ ప్రిఫరెన్స్ తెలుగుకే ఇస్తాను. హైదరాబాద్ అంటే నాకు చాలా ఇష్టం.

ఇప్పుడిక మణికర్ణిక వంతు



పద్మావతి విడుదలై విజయ దుందుభి మ్రోగిస్తోంది. వివాదాలు ఆ సినిమా పాలిట వరాలుగా మారాయి. ఇప్పుడు పద్మావతి స్థానాన్ని 'మణికర్ణిక' భర్తీ చేస్తోంది. ఝాన్సీ లక్ష్మీ బాయి వీరోచిత గాథ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంపై కూడా వివాదం రాజేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం రాజస్థాన్‌లో షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంలో ఝాన్సీ లక్ష్మీ బాయి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఉంటే సహించబోమని రాజపుత్ర సంఘాలు దర్శక నిర్మాతలకు అల్టిమేటం జారీ చేస్తున్నాయి. అయితే తమ చిత్రంలో అలాంటి అభ్యంతర దృశ్యాలేమీ లేవని చిత్ర బృందం చెబుతోంది!



ఇసాబెల్ కైఫ్

కత్రినా సోదరిపై కూడా కండల వీరుడి కరుణ



కత్రినా కైఫ్ ఈరోజు ఈ స్థితిలో ఉందంటే అందుక్కారణం సల్మాన్ ఖాన్ అనే విషయం తెలిసిందే. ఇప్పుడతను కత్రినా సోదరి ఇసాబెల్ కైఫ్‌పై కూడా కరుణ చూపుతున్నాడు. ఆదిత్య పంచోలి తనయుడు సూరజ్ పంచోలిని హీరోగా పరిచయం చేస్తూ సోలమన్ నిర్మిస్తున్న చిత్రం ద్వారా కత్రినా సోదరి హీరోయిన్‌గా పరిచయమవుతోంది. ఆ తర్వాత ఈ అమ్మడికి తనతో కూడా సరసాలాడే సదవకాశం ఇస్తాడేమో చూడాలి!

వాటమ్మా.. వాటీజ్ దిస్సమ్మా?



బుల్లి తెర అనుష్క అనసూయపై కేసు నమోదయింది. ఎందుకు? సెల్ఫీ అడిగిన ఒక అబ్బాయి ఫోన్‌ని విసిరి కొట్టినందుకు! ఐతే ఆ అబ్బాయి తల్లి అబద్ధం చెవుతోందంటోంది అనసూయ. ఇంతకూ ఏం జరిగింది?

తార్నాక వెళ్లిన అనసూయతో సెల్ఫీ దిగాలనుకున్నాడు ఓ పదేళ్ల బాలుడు. టీవీల్లో, సినిమాల్లో కనిపించే సెలబ్రిటీ తమ ఏరియాకి రావడంతో ఆ పిల్లాడు ఎక్సయిట్ అయి ఆమెతో ఫోటో దిగాలనుకున్నాడు. ఐతే తన మూడు బాలేదు అంటూ ఆమె నిరాకరించింది. ఐనా ఆమె తల్లి అనసూయను వీడియో తీసే ప్రయత్నం చేయడంతో అనసూయ ఆగ్రహం వ్యక్తం చేసి ఫోన్‌ని నేలకి విసిరికొట్టింది.

దాంతో ఆ బాలుడి తల్లి పోలీసులకి ఫిర్యాదు చేసింది. ఐతే అనసూయ వెర్షన్ మాత్రం మరోలా ఉంది. తన తల్లిని చూడడానికి తార్నాక వెళ్లాననీ, చూసి బయటికి వస్తున్న టైమ్‌లో వీరు వీడియో తీయడం మొదలుపెట్టారని, చికాకులో ఉన్నాను.. ఇవుడు సెల్ఫీ దిగనని చెప్పాను. ఐనా నా వీడియో తీయడం మొదలుపెట్టారు, దాంతో కార్లోకి వెళ్లి కూర్చున్నా. ఆ టైమ్‌లో ఫోన్ బ్రేక్ అయి ఉంటుందని అనసూయ అందంగా కవరింగ్ ఇచ్చే ప్రయత్నం చేసింది.

పదేళ్లు కూడా నిండని ఓ బాలుడు ఫోటో అడిగితే ఏ సెలబ్రిటీ ఐనా కాదనరు. కానీ ఈ అందాల సుందరికి మాత్రం తన ప్రైవసీ దెబ్బతీస్తున్నట్లు అనిపించిందట. ఓ సాధారణ మధ్య తరగతి మహిళకి పదివేల రూపాయల ఫోన్ పగిలితే ఎంత బాధ ఉంటుందో కూడా తెలియకుండా ఆ పిల్లాడి తల్లి అబద్దాలు ప్రచారం చేస్తోందని అనసూయ మాట్లాడడం ఆమె ఇమేజ్‌ని మసకబారుస్తోందని అభిప్రాయపడుతున్న నెటిజన్స్ 'వాటమ్మా వాటీజ్ దిస్సమ్మా' అంటూ అనసూయని ఆట పట్టిస్తున్నారు!!

సూర్య
హైదరాబాద్
బుధవారం 7 ఫిబ్రవరి 2018
11



దమ్ముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి : పాక్ సర్కార్‌కి హఫీజ్ సయీద్ సవాల్

నవాజ్ షరీఫ్ పైనా హఫీజ్ విమర్శలు

న్యూఢిల్లీ: దమ్ముంటే తనను అరెస్టు చేయాలంటూ జమాత్ ఉద్ దవా (జుద్) చీఫ్, ముంబై ఉగ్రవాద దాడుల ప్రధాన సూత్రధారి హఫీజ్ సయీద్ పాకిస్థాన్ ప్రభుత్వానికి సవాలు విసిరాడు. కశ్మీర్ ప్రజల కోసం తన పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశాడు. ఒకవేళ పాకిస్థాన్ ప్రభుత్వం నన్ను అరెస్టు చేయాలనుకుంటే వచ్చి అరెస్టు చేసుకోవచ్చు. కానీ, కశ్మీరీల కోసం నేను ఈ ఏడాదంతా అంకితం చేసి తీరుతా. దీనిని ఎవరూ అడ్డుకోలేరు అని లాహోర్‌లో ర్యాలీ సందర్భంగా ఆయన తెగేసి చెప్పాడు. తమను అణగదొక్కాలని చూస్తే మరింత మమేకమై ముందుకు సాగుతామని స్పష్టం చేశాడు. హఫీజ్ పనిలో పనిగా పాకిస్థాన్ పదవీచ్యుత ప్రధాని నవాజ్ షరీఫ్‌పై కూడా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాడు. కశ్మీర్ సమస్య పరిష్కారానికి సరైన రీతిలో నవాజ్ తన పాత్రను సమర్థవంతంగా పోషించలేదని ఆయన విమర్శించాడు. కశ్మీర్ స్వేచ్ఛ కోసం కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తే, మేమంతా నిన్ను (షరీఫ్) తిరిగి పాక్ ప్రధానిగా చేసేందుకు పాటుపడగలం అని హఫీజ్ అన్నాడు. అమెరికా, భారత్ నుండి వస్తున్న ఒత్తిళ్ల కారణంగా పాకిస్థాన్‌లో తమ మీడియా కవరేజీలు నిషేధానికి గురైనట్లు ఆయన ఆరోపించాడు. కాగా, హఫీజ్‌ను ప్రత్యేక అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించిన సంగతి తెలిసిందే. గత నవంబరులో పాకిస్థాన్‌లో గృహనిర్బంధం నుండి విముక్తి పొందిన హఫీజ్ తలపై 10 మిలియన్ డాలర్ల నజరానాని అమెరికా ప్రభుత్వం ప్రకటించిన సంగతి విదితమే.

ఇండియా- చైనా పోటాపోటీ క్షపణి పరీక్షలు

● అగ్ని-1 విజయవంతం ● స్వదేశీ పరిజ్ఞానంతో భారత్ తయారుచేసిన ఖండాంతర క్షిపణి ● 700 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను చేరుకోగల క్షిపణి ● ఒడిశాలోని డాక్టర్ అబ్దుల్ కలాం ద్వీపం నుంచి పరీక్ష ● 12 టన్నుల బరువు, 15 మీటర్ల పొడవు ఉండే క్షిపణి ● వాతావరణం ఆవల ఖండాంతర క్షిపణి కూల్చివేసిన చైనా ● తొలుత ఖండాంతర క్షిపణి ప్రయోగం ● వెంటనే రక్షణ క్షిపణి సాయంతో కూల్చివేత

న్యూఢిల్లీ: సుమారు 700 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను చేరుకోగల స్వల్ప శ్రేణి ఖండాంత్ర్ క్షిపణి అగ్ని-1ను భారత్ మంగళవారం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణిని భారత్ స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసింది. ప్రయోగం విజయవంతమైందని, దీన్ని ఇప్పటికే భారత సైన్యంలో చేర్చామని రక్షణ శాఖ ప్రకటించింది. ఈ పరీక్షను ఒడిశాలోని డాక్టర్ అబ్దుల్ కలాం ద్వీపం నుంచి చేశారు. అణ్వస్త్ర సామర్థ్యం గల ఈ క్షిపణి దాదాపు 12 టన్నుల బరువు, 15మీటర్ల పొడవు ఉంటుందని, సుమారు 1000 కేజీల వరకు పేలోడ్స్ మోసుకుపోగలదని రక్షణ శాఖ తెలిపింది. అగ్ని-1 ఉపరితలం నుంచి ఉపరితలంపై ఉన్న లక్ష్యాలను ఛేదిస్తుందని వివరించారు. ఇదిలా వుండగా చైనా దేశం వైపు దూసుకొచ్చే అణ్వాయుధ క్షిపణిని కూల్చేవేసే ప్రయోగం విజయవంతమైనట్లు చైనా ప్రకటించింది. సోమవారం జరిగిన ఈ ప్రయోగంలో చైనా తొలుత ఖండాంతర క్షిపణి(ఐసీబీఎం)ని ప్రయోగించింది.. క్షిపణి భూమి వాతావరణం దాటిన అనంతరం రక్షక క్షిపణితో దాన్ని కూల్చివేసింది. అయితే, భారత్ అగ్ని-1 అణ్వాయుధ క్షిపణిని ప్రయోగించిన అనంతరం చైనా ఈ ప్రకటన చేయడం గమనార్హం. అనుకున్న లక్ష్యాలన్నింటిని డిఫెన్స్ సిస్టమ్ అందుకున్నట్లు చైనా రక్షణ శాఖ వెల్లడించింది. ఈ ప్రయోగాన్ని దేశ రక్షణ నిమిత్తం చేసిందే తప్ప ఎవరినీ ఉద్దేశించి కాదని పేర్కొంది. శత్రుదేశాల క్షిపణిని అడ్డగించి గాల్లోనే పేల్చివేయగల సామర్థ్యం కలిగిన రక్షణ వ్యవస్థను 2010లో డ్రాగన్ దేశం అభివృద్ధి చేసింది.



బీహార్‌లో అబ్బాయిల కిడ్నాప్... బలవంతపు పెళ్లిళ్లు!

బీహార్‌లో పకడ్వా వివాహ్ సరస్కృతి



పాట్నా: బీహార్ లో పకడ్వా వివాహ్ (బలవం తవు పెళ్లిళ్లు) సంస్కృతి పెచ్చుమీరిపోయిందని అబ్బాయిల తల్లిదండ్రులు వాపోతున్నారు. పకడ్వా వివాహ్' అంటే వరుడికి ఇష్టం ఉన్నా లేకున్నా ఇలా బలవంతంగా వివాహం జరిపే పద్ధతి. బీహార్‌లో ఈ సంస్కృతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. వరకట్నం ఇబ్బందుల వల్ల పెళ్లికుమార్తె తరఫువారు అబ్బాయిని అపహరించి, తలకు గన్ను గురి పెట్టి లేదా కుటుంబ సభ్యులకు హాని చేస్తామని బెదిరించి బలవంతంగా ఇష్టం లేని అమ్మాయి మెడలో తాళి కట్టిస్తారు. 2017లో ఇలాంటి 'పకడ్వా వివాహ్'లు సుమారు 3,400 జరిగా యని బీహార్ పోలీసులు తెలిపారు. ఈ వివాహ సమయంలో వరుడు 'నాకీ పెళ్లి వద్దు బాబోయ్' అంటూ కిందపడి ఏడ్చేసిన సందర్భాలు కోకొల్లలు. వచ్చే పెళ్లిళ్ల సీజన్‌లో పకడ్వా వివాహ్‌లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లాల ఎస్పీలకు సూచించామని ఆ రాష్ట్ర పోలీసు శాఖ ఉన్నతాధికారులు తెలిపారు. బీహార్‌లో రోజుకు సగటున తొమ్మిది బలవంతపు వివాహాలు జరుగుతున్నా యని పోలీసు గణాంకాలు చెబుతున్నాయి. 18 ఏళ్లకు పైబడిన అబ్బాయిలను అపహరించడంలో దేశంలో బీహారే నెంబర్ వన్ గా కొనసాగుతోంది.

న్యాయస్థానాన్ని చేపల మార్కెట్ చేయొద్దు!

● న్యాయవాదులపై సుప్రీం ఆగ్రహం
● లోయ మృతి కేసు విచారణ సందర్భంగా వాదోపవాదాలు
● ఇద్దరు సీనియర్ లాయర్ల మధ్య వాగ్వాదంపై కోర్టు ఆగ్రహం
● కేసు తదుపరి విచారణ ఈ నెల 9కి వాయిదా



న్యూఢిల్లీ: న్యాయస్థానాన్ని చేపల మార్కెట్ స్థాయికి దిగజార్చవద్దని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సీబీఐ ప్రత్యేక న్యాయమూర్తి బిహెచ్ లోయ మృతికి సంబంధించిన కేసుల విచారణ సందర్భంగా న్యాయవాదుల మధ్య వాదోపవాదనలు చోటుచేసుకున్నాయి. కేసు విచారణ సందర్భంగా ఇద్దరు సీనియర్ న్యాయవాదులు దుశ్యన్ దవే, పల్లవ్ శిసోడియా మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరుకుంది. ఇలా వాదించుకోవడం ఆమోదయోగ్యం కాదంటూ ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేసింది. కోర్టు గదిలో వాదనలను మనం చేపల మార్కెట్ స్థాయికి తగ్గించరాదు. న్యాయమూర్తి చెబుతున్న మాటలను మీరు పెడచెవిన పెట్టరాదు. మిస్టర్ దవే... మీరు నా మాటను ఆలకించాలి. మీకు అవకాశం ఇచ్చినప్పుడే మాట్లాడండి అంటూ బాంబే న్యాయవాదుల సంఘానికి ప్రాతినిధ్యం వహించిన న్యాయవాది దవేకి ధర్మాసనంలోని న్యాయమూర్తుల్లో ఒకరైన జస్టిస్ డివై చంద్రచూడ్ సూచించారు. ఇలాంటి వాదన క్షమార్హం కాదని, ఇద్దరు న్యాయవాదుల భాష చేపల మార్కెట్టును తలపించడం సిగ్గుచేటని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎంత వారించినా న్యాయవాదుల మధ్య వాదనలు సద్దుమణగకపోవడంతో ఈ కేసు తదుపరి విచారణను సుప్రీం బెంచ్ ఈ నెల 9వ తేదీకి వాయిదా వేసింది.

ఆసుపత్రికి తరలించగా కాల్పులు..
తప్పించుకు పారిపోయిన పాకిస్థాన్ ఖైదీ



శ్రీనగర్: జమ్ముకశ్మీర్లోని శ్రీనగర్లోని శ్రీ మహారాజా హరిసింగ్ ఆసుపత్రి వద్ద కలకలం చెలరేగింది. వైద్య పరీక్షల కోసం పాకిస్థాన్ ఖైదీ నవీద్తో పాటు పలువురు ఖైదీలను ఆ ఆసుపత్రికి తీసుకు రాగా.. ఆసుపత్రి వెలుపల ఉగ్రవాదులు కాల్పులకు పాల్పడ్డారు. అంతేగాక, ఆ సమయంలో ఖైదీ నవీద్ కూడా పోలీసుల నుంచి ఓ తుపాకీ లాక్కొని కాల్పులకు పాల్పడ్డాడు. దీంతో తీవ్రగాయాలపాలైన ఓ పోలీసు చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరొక పోలీసులు గాయాలతో చికిత్స పొందుతున్నాడు. కాల్పుల సమయంలో పాకిస్థాన్ ఖైదీ నవీద్ తప్పించుకు పారిపోయాడని, గాలింపు కొనసాగుతోందని శ్రీనగర్ పోలీసులు మీడియాకు తెలిపారు.

అనుపమ్ ఖేర్ ట్విట్టర్ ఖాతా హైజాక్

ఐ లవ్ పాకిస్థాన్ అంటూ సందేశాలు



ముంబై: ప్రముఖ బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ ట్విట్టర్ ఖాతాను సైబర్ నేరగాళ్లు హైజాక్ చేశారు. మంగళవారం మధ్యాహ్నం ఈ ఘటన చోటు చేసుకుంది. ఖాతాను హ్యాక్ చేసిన వారు టర్కీకి చెందిన వారిగా, తమను టర్కిష్ సైబర్ ఆర్మీగా ప్రకటించుకున్నారు. అనుపమ్ ఖేర్ ఖాతాను హ్యాక్ చేసిన ఈ సైబర్ ముఠా వింత సందేశాలను పోస్ట్ చేసింది. మీ అకౌంట్ ను టర్కిష్ సైబర్ ఆర్మీ అయిలిడ్జ్ టీమ్ హ్యాక్ చేసింది. మీకు సంబంధించిన కీలక డేటాను సొంతం చేసుకున్నాం, ఐ లవ్ పాకిస్థాన్ అని ట్విట్లు పెట్టేసింది. దీనిపై అనుపమ్ ఖేర్ స్పందించారు. నా ట్విట్టర్ ఖాతా ఇప్పుడే హ్యాక్ అయింది. భారత్ లోని నా స్నేహితుల నుంచి ఇదే విషయమై కాల్స్ వచ్చాయి. నేను లాస్ ఏంజెలెస్‌లో ఉన్నాను. ఇక్కడి సమయం అర్ధరాత్రి ఒంటిగంట. దీని గురించి ట్విట్టర్ తో ఇప్పటికే మాట్లాడాను అని అనుపమ్ ఖేర్ ఏఎన్ఐ వార్తా సంస్థకు తెలిపారు. తొలుత అనుపమ్ ఖేర్ ఖాతాను సస్పెండ్ చేసిన ట్విట్టర్ ఆ తర్వాత రిలీజ్ చేసింది.

అమ్మాయిల అందాల పోటీల్లో ఫైనల్స్‌కు అబ్బాయి

● 2018 మిస్ వర్చ్యువల్ కజకిస్తాన్ అందాల పోటీ ఫైనలిస్ట్‌గా ఎంపికైన ఎలీ డయాగ్లేవ్ ● ఫైనల్స్ ముందు తాను అబ్బాయినని ప్రకటించిన ఎలీ డయాగ్లేవ్ ● స్నేహితులతో తన వాదన నిజమని నిరూపించేందుకు అమ్మాయిలా మారిన డయాగ్లేవ్



ఆస్తానా : 2018 మిస్ వర్చ్యువల్ కజకిస్తాన్ అందాల పోటీ ఫైనలిస్ట్ అయిన అరినా (22) అందానికి కజికిస్థాన్ కు ర్రాళ్లు ఫిదా అయిపోయారు. అందాల కిరీటం ఆమెదేనని అంతా భావించారు. అయితే, ఇక్కడే ఎవరూ ఊహించని ట్విస్ట్ వచ్చింది. చివరి అంచె పోటీలు మొదలు కావడానికి ముందు తన సోషల్ మీడియా అకౌంట్ లో తాను అమ్మాయిని కాదని, అబ్బాయినని చెబుతూ ఎలీ డయాగ్లేవ్ (అరినా అసలు పేరు) ఒక వీడియో పోస్ట్ చేశాడు. ఆ వీడియోలో తానెందుకు అమ్మాయిల అందాల పోటీల్లో పాల్గొనాల్సి వచ్చిందో తెలిపాడు. ఎలీ డయాగ్లేవ్ ఒక మోడల్.. ఓ రోజు తన ఫ్రెండ్స్ తో కాఫీ షాపులో కూర్చుని ఉండగా, వారి మధ్య అమ్మాయిల సౌందర్యంపై ఒక చర్చ మొదలైంది. ఒకప్పుడు మహిళలు అంతర్గత సౌందర్యానికి ప్రాధాన్యత ఇచ్చేవారని, దీంతో ఉన్నత వ్యక్తిత్వంతో ఉండేవారని, ఆధునిక మహిళలు బాహ్యసౌందర్యానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని, దీంతో వ్యక్తిత్వం కోల్పోయి, ట్రెండ్ ఎటు ఉంటే అటు పోతున్నారని వాదించాడు. ఫ్యాషనబుల్ గా దుస్తులు ధరించడం, మేకప్ వేసుకుంటే చాలు, తాము అందంగా ఉంటామని అనుకుంటున్నారని పేర్కొన్నాడు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక పద్ధతులతో ఓ మగాడు కూడా అందమైన మహిళగా మారిపోవచ్చని అన్నాడు. అతని వాదనను అతడి స్నేహితులు వ్యతిరేకించారు. అయితే తన వాదన సరైనదేనని నిరూపించాలని నిర్ణయించుకున్నాడు. దీంతో మేకప్ ఆర్టిస్టు సాయం తీసుకున్నాడు. ఎలీ కాస్తా అందమైన అరినాగా మారిపోయాడు. వర్చ్యువల్ కజకిస్తాన్ అందాల పోటీలో భాగంగా ఆన్ లైన్లో తన ఫోటోలను పెట్టాడు. తన ఫోటోలకు నెటిజన్ల స్పందన అదిరిపోయింది. దీంతో ఈ పోటీల్లో ఫైనలిస్టుగా ఎంపికయ్యాడు. తన మాట నెగ్గింది. ఇక నిజం చెప్పాల్సిన టైమొచ్చిందని భావించిన ఎలీ తాను అమ్మాయిని కాదని, తన పేరు కూడా అరినా కాదని చెబుతూ ఒక వీడియో పోస్టు చేసి, కొంత మంది అమ్మాయిలు ఈ మధ్య బాహ్య సౌందర్యానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు. ఆ బాహ్య సౌందర్యాన్ని ఓ మగాడు కూడా సాధించగలడు. వ్యక్తిత్వం, అంతః సౌందర్యం అన్నవి అన్నింటికన్నా ముఖ్యం. నా ఈ పని కొంతమందైనా అమ్మాయిలను ఆ దిశగా ఆలోచించేలా చేస్తుందని భావిస్తున్నాను అంటూ పేర్కొన్నాడు. దీంతో అంతా షాకయ్యారు. ఇక అతని ఫోటోలు చూసి ప్రేమలో పడిన అబ్బాయిలు మాత్రం విషాదగీతాలు పాడుకుంటున్నారు.

మాల్దీవుల్లో ముదిరిన సంక్షోభం

● రెండు వారాలపాటు ఎమర్జెన్సీ ● సుప్రీం న్యాయమూర్తుల అరెస్ట్! ● దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన అధ్యక్షుడు ● భారత్ జోక్యం చేసుకోవాలి: మాల్దీవ్స్ మాజీ అధ్యక్షుడు ● రాయబారులను, మిలటరీని వెంటనే పంపాలి



మాలె: మాల్దీవుల్లో రాజకీయ సంక్షోభం ముదిరింది. సుప్రీంకోర్టుపై ఇప్పటికే యుద్ధం ప్రకటించిన ఆ దేశాధ్యక్షుడు అబ్దుల్లా యమీన్ సోమవారం రాత్రిఇ ఎమర్జెన్సీ ప్రకటించారు. 15 రోజుల పాటు అత్యాయిక స్థితి కొనసాగుతుందని ఆదేశాలు జారీ చేశారు. 12 విపక్ష ఎంపీలపై అనర్హత పేరుతో వేసిన వేటు చెల్లదని, జైల్లో ఉన్న వారందరినీ విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే సుప్రీం వ్యాఖ్యలను యమీన్ బేఖాతరు చేశారు. న్యాయవాదులను తొలగించేందుకు ప్రయత్నించారు. దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో పరిస్థితిని చక్కదిద్దేందుకు దేశంలో 15 రోజులపాటు అత్యవసర స్థితిని విధిస్తున్నట్టు రాత్రిఇ పొద్దుపోయాక ప్రకటించారు. ప్రతిపక్ష నేతలను విడుదల చేయాలంటూ సుప్రీం ఆదేశించిన తర్వాత మాజీ అధ్యక్షుడు నషీద్ పార్టీకి చెందిన కార్యకర్తలు ఆందోళనలు చేపట్టారు. దీంతో రాజధాని మాలిలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు కోర్టు ఆదేశాలను పాటిస్తామన్న పోలీస్ చీఫ్ అహ్మద్ అరిఫ్‌ను ప్రభుత్వం తొలగించింది. కాగా, దేశంలో అత్యవసర స్థితిని విధించిన ప్రభుత్వం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అబ్దుల్లా సయీద్, అలీ హమీద్‌లను ఈ తెల్లవారుజామున అరెస్ట్ చేసింది. మాల్దీవుల్లో ప్రస్థితులు అదుపు తప్పుతున్న విషయం తెలిసిందే. రాజకీయ సంక్షోభం ఏర్పడిన నేపథ్యంలో దేశ వ్యాప్తంగా 15 రోజుల పాటు ఎమర్జెన్సీ విధిస్తున్నట్లు ప్రకటించిన మాల్దీవ్స్ అధ్యక్షుడు అబ్దుల్లా యమీన్.. తమ దేశ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ అబ్దుల్లా సయీద్‌తో పాటు మరో జడ్జి అలీ అహ్మద్‌ను అరెస్టు చేయించారు. దీంతో ఆ దేశ బహిష్కృత మాజీ అధ్యక్షుడు మహ్మద్ నషీద్ భారత్ సాయాన్ని కోరారు. తమ దేశ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని భారత్ తక్షణమే జోక్యం చేసుకోవాలని, రాయబారులను, మిలటరీని వెంటనే పంపాలని అన్నారు. కాగా, రాజకీయ రెబల్స్‌ను విడిచిపెట్టాలని కొన్ని రోజుల క్రితం మాల్దీవుల అత్యున్నత న్యాయస్థానం ఆదేశించగా, కోర్టు తీర్పును ధిక్కరిస్తూ ఆ ఆదేశాలను తిరిగి రాయాలని ఆ దేశ అధ్యక్షుడు ఆదేశిస్తూ పలువురిని అరెస్టు చేయిస్తుండడంతో కలకలం చెలరేగుతోంది.


యూపీలో దారుణం... అందరికీ ఒకటే సూది... 40 మందికి హెచ్ఐవీ!



ఉన్నావో: ఉత్తరప్రదేశ్‌లో మరో ఘోరం వెలుగులోకి వచ్చింది. ఉన్నావో జిల్లా పరిధిలోని బంగర్ మావ్ ప్రాంతంలో నడుస్తున్న ఓ క్లినిక్ లో ఇంజక్షన్లు చేసేందుకు ఒకటే సూదిని వాడుతూ ఉండటంతో కనీసం 40 మంది హెచ్ఐవీ బారినపడ్డారు. గత సంవత్సరం చివర్లో ఈ ప్రాంతంలో ఓ హెల్త్ క్యాంప్ నిర్వహించగా విషయం వెలుగులోకి వచ్చింది. ఆ వెంటనే సదరు క్లినిక్ కు వెళ్లిన అందరి రక్త నమూనాలను పరీక్షించాలని నిర్ణయించారు. దాదాపు 40 హెచ్ఐవీ కేసులు బయటకు వచ్చాయి. ప్రతి ఒక్కరినీ పరీక్షిస్తే దాదాపు 500 మందికి ఈ వ్యాధి సోకినట్టు తేలవచ్చు. తమకున్న రోగాలను నయం చేసుకునేందుకు ఆసుపత్రికి వెళితే, అక్కడి డాక్టర్ ఒకే సిరంజిని అందరికీ వాడటమే దీనికి కారణం అని బంగార్ మావ్ సిటీ కౌన్సిల్ సునీల్. తాము హెల్త్ క్యాంపులు పెట్టిన వేళ ఈ విషయం బయటకు వచ్చిందని, నిందితులపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా మెడికల్ సూపరింటెండెంట్ ప్రమోద్ కుమార్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే ఆసుపత్రి వైద్యుల లైసెన్స్ లను రద్దు చేశామని, విచారణ కొనసాగుతోందని, ఆసుపత్రికి వచ్చిన కొందరు ట్రక్ డ్రైవర్ల నుంచి వైరస్ వ్యాపించి ఉండవచ్చని ఆరోగ్య మంత్రి సిద్ధార్ధ నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు.

పాక్ సైనికుల చేతుల్లో దుర్మరణానికి ముందు జవాను పోస్టు

● రగిలిపోతున్న చదివిన వారి హృదయాలు! ● ఇప్పటికే మరణశిక్ష విధించబడ్డ జాదవ్‌పై మరో కేసు పెట్టిన పాకిస్థాన్ ● జాదవ్‌పై తాజాగా మోసం, విద్రోహం కేసులు ● చార్జ్ షీట్ దాఖలు చేసిన పాక్ పోలీసులు



న్యూఢిల్లీ: పాకిస్థాన్ సైనికులు కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ, విచక్షణారహితంగా సరిహద్దుల్లో కాపలాగా ఉన్న జవాన్లపై కాల్పులు జరపగా, ఆ దాడిలో వీర మరణం పొందిన కెప్టెన్ కపిల్ కుందు తన ఫేస్ బుక్ ఖాతాలో చివరిసారిగా పెట్టిన ఓ పోస్టు, ఇప్పుడు వైరల్ అవుతూ, పాకిస్థాన్ పై తీవ్ర ఆగ్రహం పెల్లుబికేట్లు చేస్తోంది. కపిల్ కుందు తన ఫేస్ బుక్ పోస్టులో 'ఎన్నేళ్ళు బతికామన్నది కాదు.. ఎంత గొప్పగా బతికామన్నదే ముఖ్యం' అంటూ బయోలో రాసుకున్నారు. ఆయన మరణం తరువాత ఈ మాటలను చూసిన వారు పాక్ పై రగిలిపోతున్నారు. వెంటనే పాకిస్థాన్ పై మరోసారి లక్ష్యిత దాడులు జరపాలని డిమాండ్ చేస్తున్నారు. వీర సైనికుడి త్యాగాన్ని వృ ఎథాపోనివ్వమని తమలోని దేశభక్తిని చాటుతూ పోస్టులు పెడుతున్నారు. కాగా, ఆదివారం రాత్రి ఒంటిగంటకు కూడా తన కుమారుడితో మాట్లాడిన కపిల్, తెల్లారేసరికి దుర్మరణం పాలయ్యారు. పాకిస్థాన్ ఒక మోర్టార్ ను పేల్చగా, అది సరిహద్దుల్లో కపిల్ తో పాటు రామావతార్, శుభమ్ సింగ్, రోషన్ లు ఉన్న బంకర్ ను తాకింది. ఈ నెల 10న తన 23వ పుట్టిన రోజును జరుపుకునేందుకు సెలవు కూడా పెట్టిన ఆయన, అంతలోనే ఇలా ప్రాణాలు కోల్పోవడం హోం మంత్రి రాజ్ నాథ్ సింగ్ నూ కలచి వేసింది. ఈ మరణాలకు సైన్యం ప్రతీకారం తీర్చుకోవాలని కోరారు. మరో సర్జికల్ దాడి చేయాలని భారత ప్రజలు కోరుతున్నారని, ఏం చేయాలో మీరే నిర్ణయించుకోవాలని ఆయన సైన్యానికి సూచించడం గమనార్హం. తమ దేశానికి భారత్ తరఫున గూఢచారిగా వచ్చాడని ఆరోపిస్తూ, కుల్ భూషణ్ జాదవ్ ను అక్రమంగా నిర్బంధించి, మరణదండన వేసిన పాకిస్థాన్, ఇప్పుడాయనపై మరో కేసును నమోదు చేసింది. అంతర్జాతీయ న్యాయస్థానం నుంచి ఒత్తిడితో జాదవ్‌కు విధించిన మరణశిక్ష అమలును తాత్కాలికంగా వాయిదా వేసిన పాక్, ఇప్పుడు జాదవ్ పై ఉగ్రవాదం, మోసం, విద్రోహం కేసులు పెట్టి విచారణ ప్రారంభించింది. ఈ విషయాన్ని 'డాన్' పత్రిక ప్రచురిస్తూ, ఈ కేసులో చార్జ్ షీట్ కూడా వేసినట్టు వెల్లడించింది. కాగా, గత సంవత్సరం మార్చిలో జాదవ్ ను ఇరాన్ లో పట్టుకుని, పాక్ కు తీసుకొచ్చి, తమ దేశంలో ఉగ్రవాద కార్యకలాపాల కోసం ఆయన వచ్చాడని, తమ సైన్యం అతన్ని అరెస్ట్ చేసిందని చెబుతూ, సైనిక కోర్టు ముందు నిలిపి, హడావుడిగా మరణశిక్ష వేయించిన సంగతి తెలిసిందే.

పాకిస్థాన్‌ను వదిలి వెళ్లిపోయిన ఇమ్రాన్ ఖాన్ మాజీ భార్య!




లాహోర్: పాకిస్థాన్ క్రికెట్ దిగ్గజం, తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్ మాజీ భార్య రెహం ఖాన్ ఆ దేశాన్ని వీడి వెళ్లిపోయారు. ఆదివారం సాయంత్రం ఆమె పాక్ నుంచి వెళ్లిపోయారని ఓ ప్రైవేట్ న్యూస్ ఛానల్ వెల్లడించింది. ఫోన్ల ద్వారా బెదిరింపు కాల్స్ వస్తున్న నేపథ్యంలో ఆమె దేశాన్ని వీడారు. గత ఏడాది సెప్టెంబర్ నుంచి ఆమెకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయట. తనకు ఎవరి నుంచి కానీ, ఏ రాజకీయ పార్టీ నుంచి కూడా సపోర్ట్ దొరకలేదని... ఈ నేపథ్యంలో పాఠశాల విద్యను చదువుతున్న తన కుమార్తెను తీసుకుని, వెళ్లిపోతున్నానని ఆమె తెలిపారు. అయితే, తనకు బెదిరింపు కాల్స్ ను ఎవరు చేస్తున్నారు? ఎందుకు చేస్తున్నారు? అనే విషయాన్ని మాత్రం ఆమె బయటపెట్టలేదు. శనివారంనాడు ఇస్లామాబాద్ నుంచి 'ఇండియా టీవీ'తో ఆమె మాట్లాడుతూ, బుస్రా మనేకాతో ఇమ్రాన్ ఖాన్ మూడో వివాహం సంగతి తనకు తెలుసని చెప్పారు. అయితే, కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల ఇమ్రాన్ ఆ విషయాన్ని అధికారికంగా బహిర్గతం చేయడం లేదని అన్నారు. ఈ విషయాన్ని వెల్లడించడంలో ఆయనకు కొన్ని ఇబ్బందులు ఉండవచ్చని, లేదా మూడో పెళ్లి గురించి బయటకు చెప్పడానికి ఇది సరైన సమయం కాదని ఆయన భావిస్తుండవచ్చని తెలిపారు. పలు విషయాలపై ఇప్పటిదాకా తాను మౌనంగానే ఉన్నానని... త్వరలోనే అన్ని విషయాల గురించి మాట్లాడతానని చెప్పారు. తొలుత ఓ టీవీ ఛానల్ లో యాంకర్ గా ఉన్న రెహం ఖాన్... ఇమ్రాన్ ను పెళ్లాడి రాజకీయ రంగంలోకి అడుగుపెట్టారు. అయితే, ఆమె పోటీ చేయకుండా ఇమ్రాన్ అడ్డుకున్నారు. దీంతో, వీరి మధ్య అగాధం పెరిగి, చివరకు విడాకులతో ముగిసింది.

ధనవంతులో.. పేదలో చెప్పే ఫేస్‌బుక్

పేటెంట్ కోసం దరఖాస్తు

● వ్యాపార వర్గాలను యూజర్లకు దగ్గర చేసేందుకే ● నెటిజన్ల దెబ్బకు దారెత్తి... ఫేస్ బుక్ ఖాతాలో రేటింగ్, డిస్ లైక్ ఆప్షన్లు బ్లాక్ చేసిన బీజేపీ! ● బీజేపీ ఫేస్ బుక్ పేజ్ కి డిస్ లైక్ లు, సింగిల్ స్టార్ రేటింగ్ ల హోరు



న్యూఢిల్లీ: మీరేపాటి ధనవంతులో ఇక ఫేస్‌బుక్ చెప్పేస్తుంది. ఇందుకు సంబంధించిన టెక్నాలజీ పేటెంట్ కోసం ఫేస్‌బుక్ దరఖాస్తు చేసుకుంది. వర్కింగ్ క్లాస్, మిడిల్ క్లాస్, అప్పర్ క్లాస్ అనే మూడు క్లాస్‌ల ద్వారా ఫేస్‌బుక్ ఆటోమెటిక్‌గా ఈ విషయాన్ని గుర్తిస్తుంది. పేటెంట్ కోసం చేసుకున్న దరఖాస్తు ప్రకారం.. ఫేస్‌బుక్ ప్రత్యేకంగా ఓ సాంకేతికతను సిద్ధం చేసింది. యూజర్ల నుంచి విద్యార్హతలు, ఇంటి వివరాలు, ఇంటర్నెట్ వినియోగం తదితర వివరాలను సేకరించి వారి సామాజిక స్థితిగతులను చెప్పనుంది. యూజర్ల వయసు ఆధారంగా ఓ ప్రశ్న పత్రాన్ని రూపొందించిన ఫేస్‌బుక్ వాటిని యూజర్ల ముందు పెట్టి వివరాలు సేకరిస్తుంది. 20-30 ఏళ్ల మధ్య యువకులైతే ఇంటర్నెట్ వినియోగంపైనా, 30-40 ఏళ్ల మధ్య వారైతే సొంతింటికి సంబంధించిన ప్రశ్నలు, సందర్శించిన పర్యాటక ప్రదేశాలు తదితర వాటిపై ప్రశ్నలు సంధిస్తుంది. తమ వేతనానికి సంబంధించిన ప్రశ్నకు జవాబును మాత్రం యూజర్లకే వదిలేస్తోంది. ఈ ప్రశ్నకు ఇష్టం ఉంటే సమాధానం చెప్పవచ్చు, లేదంటే లేదు. సోషల్ మీడియా దిగ్గజమైన ఫేస్‌బుక్ తమ యూజర్లు ఎటువంటి వారో ఎందుకు తెలుసుకోవాల్సి వస్తోందన్న ప్రశ్నకు కూడా సమాధానం చెప్పింది. వ్యాపార వర్గాల ఉత్పత్తులను యూజర్ల స్థాయిని బట్టి వారి చెంతకు చేరవేసేందుకే ఈ సరికొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు పేర్కొంది. ఇలా చేయడం వల్ల వ్యాపార వర్గాలు తమ ఉత్పత్తులను చాలా సులభంగా ప్రజలను చేరుకునే అవకాశం ఉందని ఫేస్‌బుక్ అభిప్రాయపడింది. సోషల్ మీడియాతో అద్భుతాలు సృష్టించిన బీజేపీని ఇప్పుడా సోషల్ మీడియానే బెంబేలెత్తిస్తోంది. గత ఎన్నికల్లో సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించుకుని ప్రజల్లోకి దూసుకెళ్లి అధికారం చేపట్టిన బీజేపీ పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత విమర్శల పరంపర ఎదుర్కొంటోంది. విపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొడుతున్న ఆ పార్టీకి సోషల్ మీడియాలో నెటిజన్లను ఎలా ఎదుర్కోవాలో తెలియక సతమతమవుతోంది. బీజేపీ అధికార ఫేస్ బుక్ పేజ్ కు డిస్ లైక్ లు కొడుతూ నువ్వు మాకు నచ్చలేదు అని నెటిజన్లు సూటిగా చెబుతున్నారు. ఆ పార్టీ రేటింగ్ ను కోరగా ఫైవ్ స్టార్ నుంచి సింగిల్ స్టార్ కు పడిపోయింది. బడ్జెట్ కు ముందు ఆ పార్టీ ఫేస్ బుక్ పేజ్ కి ఫైవ్ స్టార్ రేటింగ్ ఇచ్చిన వాళ్లు 17 వేల మంది ఉండగా ఇప్పుడు సింగిల్ స్టార్ రేటింగ్ ఇచ్చిన వారి సంఖ్య 35 వేలు దాటింది. దీంతో వ్యతిరేకతను అర్థం చేసుకున్న బీజేపీ సోషల్ మీడియా విభాగం అప్రమత్తమై, తమ ఫేస్ బుక్ పేజీలో డిస్ లైక్ ఆప్షన్ ను, రేటింగ్ కోరడాన్ని బ్లాక్ చేశారు. దీంతో నెటిజన్లు హోదా ఇవ్వలేదు... ప్యాకేజీ అంటూ ఆ నిధులూ మంజూరు చేయలేదు. రైల్వే జోన్ ప్రకటించలేదు. చివరికి.. తాజా బడ్జెట్ లో మొండిచేయి చూపారు అంటూ కామెంట్లతో నెటిజన్లు విరుచుకుపడుతున్నారు.

ఆ క్రెడిట్ అంతా యువీదే



ముంబయి : అండర్-19 ప్రపంచకప్ ద్వారా భారత ఆటగాడు శుభ్‌మన్ గిల్ ఎంతో పేరు సంపాదించుకున్నాడు! తాను ఈ మెగా టోర్నీలో రాణించానంటే ఆ క్రెడిట్ అంతా సిక్సర్ల హీరో యువరాజ్ సింగ్‌దే అంటున్నాడు శుభ్‌మన్. న్యూజిలాండ్ పర్యటన ముగించుకుని సోమవారం భారత జట్టు ముంబయి చేరుకుంది. ఈ నేపథ్యంలో శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ..ప్రపంచకప్ టోర్నీకి వెళ్లే ముందు బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో శిక్షణ తీసుకున్నాం. ఆ సమయంలో యువరాజ్ సింగ్ అక్కడికి వచ్చాడు. బ్యాటింగ్‌లో ఎన్నో విలువైన సలహాలు, సూచనలు ఇచ్చాడు. నాతో కలిసి బ్యాటింగ్ కూడా చేశాడు. మైదానం లోపల, వెలుపల పరిస్థితుల గురించి వివరించాడు. అతని మార్గదర్శకాలు నాకెంతో ఉపయోగపడ్డాయి. ఈ టోర్నీలో నేను బాగా రాణించానంటే ఆ ఘనత అంతా యువీకే చెందుతుంది అని తెలిపాడు. సెమీఫైనల్లో పాక్‌తో మ్యాచ్ సమయంలో కొంత ఒత్తిడికి గురయ్యాం. మన ఓపెనర్లు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. కానీ, ఆ తర్వాత వికెట్లు కోల్పోయాం. ఆ సమయంలో కోచ్ రాహుల్ ద్రవిడ్ నా వద్దకు వచ్చి చివరి వరకు బ్యాటింగ్ చెయ్యాలని సూచించారు. ఆయన చెప్పినట్లే అనుకుల్ రాయ్‌తో కలిసి మంచి భాగస్వామ్యం నెలకొల్పాను అని శుభ్‌మన్ వివరించాడు.

జులన్ గోస్వామి మరో రికార్డు



కింబర్లే : భారత మహిళా క్రికెటర్ జులన్ గోస్వామి మరో అరుదైన ఘనతను అందుకుంది. దక్షిణాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్ కోసం ప్రస్తుతం మిథాలీ రాజ్ నాయకత్వంలోని భారత మహిళల జట్టు సఫారీ గడ్డపై పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరు జట్ల మధ్య సోమవారం తొలి వన్డే జరిగింది. లక్ష్యఛేదనలో జులన్ గోస్వామి (4/24), శిఖా పాండే (3/23), పూనమ్ యాదవ్ (2/22) ధాటికి దక్షిణాఫ్రికా 43.2 ఓవర్లలో 125 పరుగులకే కుప్ప కూలింది. దీంతో 88 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. అంతకుముందు 8 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన జులన్ గోస్వామి వెయ్యి పరుగుల మైలు రాయిని అందుకుంది. దీంతో అంతర్జాతీయ మహిళల వన్డే క్రికెట్‌లో వెయ్యికి పైగా పరుగులతో పాటు 150కి పైగా వికెట్లు తీసిన ఏకైక క్రికెటర్‌గా జులన్ గోస్వామి రికార్డు సృష్టించింది. ఇప్పటి వరకు 165 వన్డేలాడిన జులన్ 97 ఇన్నింగ్స్‌ల ద్వారా 1003 పరుగులు సాధించింది. అలాగే 164 ఇన్నింగ్స్‌ల ద్వారా 199 వికెట్లను తన ఖాతాలో వేసుకుంది. మహిళల వన్డే క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన క్రీడాకారిణిగా 35 ఏళ్ల జులన్ అగ్రస్థానంలో ఉన్న సంగతి తెలిసిందే.

చరిత్రకు అడుగు దూరమే

- ద్వైపాక్షిక సీరీస్‌లో రెండు మ్యాచ్‌లకు మించి గెలవని భారత్
- నేటి మ్యాచ్ గెలిస్తే... ఆ రికార్డును బ్రేక్ చేయనున్న కోహ్లీ సేన
- కేప్‌టౌన్‌లో నేడు భారత్, దక్షిణాఫ్రికా మధ్య మూడో వన్డే



కేప్‌టౌన్ : సఫారీలపై వరుసగా రెండు వన్డేల్లో విజయ దుందుభి మోగించిన కోహ్లీసేన మూడో మ్యాచ్‌పై కన్నేసింది. కీలక పోరులో గెలిచి చరిత్ర సృష్టించాలని ఉవ్విళ్లూరుతోంది. దక్షిణాఫ్రికాలో ఇప్పటి వరకు భారత్ ఒక్క ద్వైపాక్షిక సిరీస్‌లోనూ రెండు మ్యాచ్‌లు మించి గెలిచింది లేదు. ఇప్పుడు ఆ సదవకాశం టీమిండియా ముందు నిలిచింది. ఆతిథ్య జట్టులో అనుభవజ్ఞులు గాయాలపాలై దూరమైన వేళ కోహ్లీసేనకు ఈ విజయం నల్లేరుపై నడకే! అతి విశ్వాసానికి పోకుండా ఆడితే గెలువు సులభమే.

ప్రస్తుతం జరుగుతున్న ఆరు వన్డేల సిరీస్‌లో భారత్ తన సత్తా ఏంటో చూపించింది. మణికట్టు స్పిన్ ద్వయం చెలరేగడంతో దర్బన్‌లో 6, సెంచూరియన్‌లో 9 వికెట్ల తేడాతో ఘన విజయాలు సాధించింది. ఇప్పుడు జరుగుతున్న కేప్‌టౌన్‌లోనూ గెలిచి తీరాలని పర్యాటక జట్టు కసితో ఉంది. సిరీస్ గెలిచి టెస్టు సిరీస్ ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని పట్టుదలతో ఉంది.

ఇదీ చరిత్ర

దక్షిణాఫ్రికాలో 1992-93, 2010-11లో పర్యటించిన భారత జట్టు ద్వైపాక్షిక సిరీసుల్లో రెండు మ్యాచులు గెలిచింది. రెండో పర్యటనలో 2-1తో ఆధిక్యంలో ఉన్న టీమిండియా వరుసగా మూడు మ్యాచులు ఓడి చివరికి 2-3తో సిరీస్ చేజార్చుకుంది. రెండో సారి 2-7తో వెనకబడ్డారు. అయితే ప్రస్తుతం ఆతిథ్య జట్టు ఉన్న పరిస్థితుల్లో భారత్ సిరీస్ గెలవడం పెద్ద కష్టమేమీ కాదు! ఇప్పటికే మిస్టర్ 360 డిగ్రీ బ్యాట్స్‌మన్ ఏబీ డివిలియర్స్, తొలి వన్డేలో శతకం సాధించిన సారథి డుప్లెసిస్ వేలి గాయాలతో జట్టును వీడారు. తాజాగా మరో సీనియర్ ఆటగాడు, కోహ్లీసేనపై అద్భుత రికార్డు ఉన్న వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ క్వింటన్ డికాక్ మణికట్టు గాయంతో సిరీస్‌కు దూరమయ్యాడు. అతడి స్థానంలో కొత్త కుర్రాడు హెన్రిచ్ అరంగేట్రం చేసే అవకాశాలు ఉన్నాయి.

మణికట్టు ద్వయం దెబ్బకు విలవిల

అనుభవజ్ఞులు లేని దక్షిణాఫ్రికాను భారత మణికట్టు స్పిన్ ద్వయం యజువేంద్ర చాహల్, కుల్‌దీప్ యాదవ్ చావుదెబ్బ కొడుతున్నారు. మిస్టరీ బంతులతో ఇబ్బంది పెడుతున్నారు. వీరిద్దరూ తొలి రెండు మ్యాచుల్లో 13 వికెట్లు తీశారు. అటువైపు తాత్కాలిక సారథి అయిడెన్ మార్క్రమ్ జట్టును నడిపించడంలో విఫలం అయ్యాడు. జేపీ డుమిని మాత్రమే కాస్త రాణిస్తున్నాడు. డేవిడ్ మిల్లర్ స్పిన్ ఆడడంలో ఇబ్బంది పడుతున్నాడు. ఆమ్లా సైతం తనస్థాయికి తగిన ఆటను ఇంకా ప్రదర్శించలేదు. రెండో మ్యాచులో అరంగేట్రం చేసిన కొత్త కుర్రాడు జొండొ 25 పరుగులు చేసినా తుది జట్టులో అతడికి చోటు కష్టమేనని తెలుస్తోంది. మిడిలార్డర్‌లో అనుభవజ్ఞుడైన బెహార్డీన్‌ను తీసుకోవాలని మార్క్రమ్ యోచిస్తున్నాడు. జొండొ, బెహార్డిన్ ఇద్దర్నీ తీసుకొని మిల్లర్‌ను పక్కనపెట్టొచ్చని వినిపిస్తోంది.

ప్రతీకారం దిశగా కోహ్లీసేన

మరోవైపు కోహ్లీసేన ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఉంది. మూడో మ్యాచ్ గెలిచి సిరీస్ విజయానికి మరింత దగ్గరవ్వాలని పట్టుదలతో ఉంది. రోహిత్‌ను మినహాయిస్తే ధావన్, కోహ్లీ, రహానె ఫామ్ కనబరిచారు. మిడిలార్డర్‌లో ధోనీ, కేదార్ జాదవ్ ఉండనే ఉన్నారు. ఇక పేసర్లకు తోడు మణికట్టు స్పిన్ ద్వయం వికెట్లను తీస్తూ మ్యాచ్‌లను నిలబెడుతోంది. జట్టు ఎంపిక పరంగానూ కోహ్లీకి ఇబ్బంది లేదు. పాత జట్టుతోనే బరిలోకి దిగొచ్చు. ప్రస్తుతం 2-0తో ఆధిక్యంలో ఉన్న టీమిండియా నిలకడగా ఆడితే దక్షిణాఫ్రికాలో సిరీస్ గెలిచి చరిత్ర సృష్టించవచ్చు. మ్యాచ్ జరిగే న్యూలాండ్స్ పిచ్ స్వింగ్‌కు, బౌన్స్‌కు అనుకూలిస్తుంది. 1992 నుంచి భారత్ ఇక్కడ నాలుగు వన్డేలు ఆడగా రెండు గెలిచి రెండు ఓడింది.

ఇరుజట్ల వివరాలు - భారత్ : విరాట్ కోహ్లీ (సారథి), శిఖర్ ధావన్, రోహిత్ శర్మ, అజింక్య రహానె, శ్రేయస్ అయ్యర్, మనీశ్ పాండే, దినేశ్ కార్తీక్, కేదార్ జాదవ్, ఎంఎస్ ధోనీ, హార్దిక్ పాండ్య, యజువేంద్ర చాహల్, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్, భువనేశ్వర్ కుమార్ ; జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమి, శార్దూల్ ఠాకూర్
దక్షిణాఫ్రికా : అయిడెన్ మార్క్రమ్ (సారథి), హషీమ్ ఆమ్లా, జేపీ డుమిని, ఇమ్రాన్ తాహిర్, డేవిడ్ మిల్లర్, మోర్నీ మోర్కెల్, క్రిస్ మోరిస్, లుంగి ఎంగిడి, ఫెహ్లుక్‌వాయో, రబాడ, షంషి, జొండొ, బెహార్డిన్, హెన్రిచ్ (వికెట్ కీపర్). *(మ్యాచ్ : భారత కాలమానం ప్రకారం ఈ సాయంత్రం 4.30 నిమిషాలకు మ్యాచ్ ప్రారంభం)*

సింధు అదుర్స్

- సింగిల్స్, డబుల్స్‌లోనూ అదరగొట్టిన తెలుగమ్మాయి
- ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో బోణీ



అలోర్ సెటార్ (మలేసియా) : ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు మహిళల విభాగంలోని సింగిల్స్‌తో పాటు డబుల్స్‌లోనూ అదరగొట్టే ప్రదర్శన చేసింది. దీంతో ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 3-2 తేడాతో హాంకాంగ్‌పై విజయం సాధించింది. మొదటి సింగిల్స్‌లో సింధు 21-12, 21-18 తేడాతో యిప్ పూ ఇన్‌పై విజయం సాధించి భారత్‌కు ఆధిక్యాన్ని అందించింది. అనంతరం మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప- ప్రజక్త సావంత్ జోడీ 22-20, 20-22, 10-21తో వింగ్ యుంగ్-టింగ్ చేతిలో పరాజయం పాలైంది. ఆ తర్వాత జరిగిన మరో మహిళల సింగిల్స్ మ్యాచ్‌లో శ్రీ కృష్ణప్రియ కూడా 19-21, 21-18, 20-22 తేడాతో ఓటమి పాలైంది. దీంతో భారత్ 1-2తో వెనుకబడింది. మరో మహిళల డబుల్స్‌లో సిక్కిరెడ్డితో జట్టుకట్టిన సింధు 21-15, 15-21, 21-14తో విజయం సాధించి 2-2తో సమం చేసింది. ఇక చివరిదైన మరో మహిళల సింగిల్స్‌పైనే అందరి దృష్టి. హోరాహోరీగా సాగిన మూడు సెట్ల పోరులో భారత క్రీడాకారిణి రుత్విక గద్దె 16-21, 21-16, 21-13తో విజయం సాధించింది. దీంతో భారత్‌కు 3-2 ఆధిక్యం లభించింది. ఇక టోర్నీలో భాగంగా గురువారం భారత మహిళల జట్టు జపాన్‌తో తలపడనుంది. యమగూచి, ఒకుహారాతో సింధు సేన తలపడనుంది. ఈ టోర్నీని మే 20 నుంచి జరిగే ప్రతిష్టాత్మక థామస్ అండ్ ఉబెర్ కప్‌కు క్వాలిఫయర్‌గా పరిగణిస్తారు.

అక్కడ బౌలింగ్ చేయడమే సులువు



కేప్‌టౌన్ : ఆతిథ్య దక్షిణాఫ్రికాతో సెంచూరియన్‌లో జరిగిన రెండో వన్డేలో భారత విజయంలో కీలకపాత్ర పోషించారు స్పిన్ ద్వయం చాహల్, కుల్‌దీప్. సొంత గడ్డపై బౌలింగ్ చేయడం కంటే సఫారీ గడ్డపై బౌలింగ్ చేయడమే సులువని అంటున్నారు వీరు. దక్షిణాఫ్రికా పర్యటన కోసం చాలా కష్టపడ్డాం. ఇక్కడి వికెట్లు వేగవంతమైనవి. స్పిన్నర్లకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. మన పిచ్‌లపై బంతులు నెమ్మదిగా వెళ్తాయి. బ్యాట్స్‌మెన్ వాటిని ఎదుర్కొనేందుకు సమయం పడుతోంది. కానీ, ఇక్కడ అలా కాదు. బంతులు వేగంగా బ్యాట్స్‌మెన్ వైపు దూసుకెళ్తాయి. వాటిని ఎదుర్కొనేందుకు వారికి ఎక్కువ సమయం ఉండదు. ఇక్కడ పిచ్‌లపై బౌలింగ్ చేసే సమయంలో మేము చాలా ఎంజాయ్ చేస్తున్నాం అని చాహల్, కుల్‌దీప్ తెలిపారు. సెంచూరియన్‌లో జరిగిన వన్డేలో 8.2 ఓవర్లు వేసిన చాహల్ కేవలం 22 పరుగులిచ్చి ఐదు వికెట్లు తీసిన సంగతి తెలిసిందే. ఆరు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇరు జట్ల మధ్య మూడో వన్డే రేపు కేప్‌టౌన్‌లో జరగనుంది.

నజరానాపై ద్రవిడ్ నారాజ్



ముంబయి : అండర్-19 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులోని ఆటగాళ్లతో పాటు కోచ్ రాహుల్ ద్రవిడ్, సహాయ సిబ్బందికి బీసీసీఐ నజరానా ప్రకటించిన విషయం తెలిసిందే. ఐతే ఈ నజరానాపై కోచ్ రాహుల్ ద్రవిడ్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. జట్టులోని ఒక్కో ఆటగాడికి రూ. 30లక్షలు, కోచ్ ద్రవిడ్‌కి రూ.50లక్షలు, ఒక్కో సహాయ సిబ్బందికి రూ.20లక్షల చొప్పున బీసీసీఐ ప్రకటించింది. తనకు రూ.50లక్షలు, సహాయ సిబ్బందిలో ఒక్కొక్కరికీ రూ.20 లక్షలు ప్రకటించడంపై ద్రవిడ్ అసహనం వ్యక్తం చేశాడు. అందరూ కలిసి సమష్టిగా కష్టపడితేనే ఈ ప్రపంచకప్ దక్కింది. అంతేకానీ, నేనేమీ వారి కంటే ఎక్కువ కష్టపడలేదు. నాకంటే వారు తక్కువ కష్టపడలేదు. మన జట్టు ప్రపంచకప్ గెలిచినప్పటి నుంచి ఈ విషయం నేను చెబుతూనే ఉన్నా. అలాంటప్పుడు బీసీసీఐ నజరానా విషయంలో ఎందుకు వ్యత్యాసం చూపించిందో తెలియడం లేదు అని ద్రవిడ్ అన్నట్లు సమాచారం. మరి బీసీసీఐ ద్రవిడ్ వ్యాఖ్యలను పరిగణనలోనికి తీసుకుంటుందో లేదో వేచి చూడాలి మరి.

నేను పాక్ డ్రస్సింగ్ రూమ్‌లోకి వెళ్లలేదు : ద్రవిడ్

తాను పాక్ ఆటగాళ్ల డ్రస్సింగ్ రూమ్‌కి వెళ్లినట్లు వస్తున్న వార్తలను అండర్-19 భారత క్రికెట్ జట్టు కోచ్ రాహుల్ ద్రవిడ్ కొట్టి పారేశాడు. న్యూజిలాండ్‌లో అండర్-19 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు సోమవారం ముంబయి చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాహుల్ ద్రవిడ్, జట్టు సారథి పృథ్వీ షా మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఓ విలేకరి టోర్నీలో భాగంగా పాకిస్థాన్‌తో సెమీఫైనల్ అనంతరం మీరు ఆ జట్టు డ్రస్సింగ్ రూమ్‌లోకి వెళ్లి ఆటగాళ్లు, టీమ్ మేనేజర్‌తో మాట్లాడినట్లు వార్తలు వస్తున్నాయి. ఎందుకు వెళ్లారు? అని అడగ్గా.. నేను పాక్ డ్రస్సింగ్ రూమ్‌లోకి వెళ్లలేదు. ఆ జట్టులో ఒక ఎడమచేతి వాటం బౌలర్ టోర్నీలో బాగా రాణించాడు. అతన్ని అభినందించడానికి డ్రస్సింగ్ రూమ్ వద్దకు వెళ్లాను. కానీ, రూమ్‌లోకి వెళ్లలేదు అని ద్రవిడ్ క్లారిటీ ఇచ్చాడు. టోర్నీలో భాగంగా భారత్-పాక్ మధ్య రెండో సెమీఫైనల్ జరిగింది. ఈ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లిన సంగతి తెలిసిందే. ఫైనల్లో ఆసీస్‌ను చిత్తు చేసిన పృథ్వీ షా సేన ప్రపంచకప్ ట్రోఫీని సొంతం చేసుకుంది. 4సార్లు అండర్-19 ప్రపంచకప్ గెలిచిన తొలి జట్టుగా భారత్ రికార్డులకెక్కిన సంగతి తెలిసిందే.

ఐపీఎల్‌లో మణికట్టు స్పిన్నర్‌గా
మన అశ్వినే



న్యూఢిల్లీ : భారత స్పిన్ మాంత్రికుడు రవిచంద్రన్ అశ్విన్ తన అమ్ములపొదిలోకి మరో అస్త్రాన్ని సిద్ధం చేసుకుంటున్నాడు. ఈ ఏడాది ఐపీఎల్‌లో ఈ అస్త్రంతోనే బౌలింగ్‌కు దిగబోతున్నట్లు సమాచారం. ఇంతకీ ఈ కొత్త అస్త్రం ఏమిటంటే.. మణికట్టు స్పిన్. ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో అశ్విన్ ఈ దిశగానే బంతులేస్తున్నాడు. టోర్నీలో తమిళనాడుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు అశ్విన్. ఇందులో భాగంగా సోమవారం గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో అశ్విన్ కొత్త తరహా బౌలింగ్ యాక్షన్‌తోనే బరిలోకి దిగాడు. 9.1ఓవర్లు వేసిన అశ్విన్ 38 పరుగులిచ్చి రెండు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో తమిళనాడు 76 పరుగుల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం అశ్విన్ మాట్లాడుతూ.. ఈ ఏడాది ఐపీఎల్‌లో కొత్త బౌలింగ్ యాక్షన్‌తో బరిలోకి దిగాలనుకుంటున్నా. అందులో భాగంగానే మణికట్టు స్పిన్ ప్రాక్టీస్ చేస్తున్నాను అని తెలిపాడు. ప్రస్తుత భారత జట్టులో మణికట్టు స్పిన్నర్ల హవా కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. చాహల్, కుల్‌దీప్ దక్షిణాఫ్రికా ఆటగాళ్లను ముప్పుతిప్పలు పెడుతున్నారు. వీరిద్దరి రాకతో వన్డే, టీ20 జట్టులో అశ్విన్‌కు స్థానం దక్కడం లేదన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తిరిగి వన్డే, టీ20 జట్టులో స్థానమే లక్ష్యంగా అశ్విన్ అడుగులేస్తున్నాడన్నది కూడా అతని వ్యూహంలో భాగమే.

కోహ్లీ.. ఎల్లప్పుడు గెలుపే కోరుకుంటాడు : అశ్విన్

టీమిండియా సారథిగా కోహ్లీ ఎక్కువ కాలం కొనసాగలేడేమోనని మాజీ క్రికెటర్ గ్రేమ్ స్మిత్ చేసిన వ్యాఖ్యలను భారత స్పిన్ మాంత్రికుడు రవిచంద్రన్ అశ్విన్ కొట్టిపారేశాడు. ఆ విషయంపై తాజాగా అశ్విన్ మాట్లాడుతూ.. "కెప్టెన్‌గా విరాట్ కోహ్లీకి ఇదే పూర్తి స్థాయి తొలి విదేశీ పర్యటన. భారత జట్టుకు గతంలో సారథిగా వ్యవహరించిన వారు సొంతగడ్డపై తామేంటో నిరూపించుకున్నారు. అలాగే కోహ్లీ కూడా సొంత గడ్డపై తానేంటో రుజువు చేశాడు. ఇప్పుడు విదేశీ పర్యటనలో ఉన్నాడు. ఎంతో సమర్థవంతంగా జట్టును ముందుకు నడిపిస్తున్నాడు. కోహ్లీ ఎప్పుడూ జట్టు గెలవాలనే కోరుకుంటాడు. అతని మాటల్లో ఓటమి అనే పదమే ఉండదు. అసలు ఆ ఆలోచనే ఉండదు. ఆ మాటలు మిగతా జట్టు సభ్యుల్లో స్ఫూర్తిని నింపుతాయి అని అశ్విన్ తెలిపాడు. దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ అనంతరం భారత్ చేరుకున్న అశ్విన్ ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో తమిళనాడుకు ప్రాతినిధ్యం వహిస్తోన్న సంగతి తెలిసిందే.

ఐపీఎల్ నాటికి షేన్‌వార్న్ వస్తాడా..?



జైపూర్ : ఆస్ట్రేలియా మాజీ సారథి షేన్‌వార్న్ ఆదివారం చేసిన ట్వీట్ ఇంటర్నెట్‌లో దుమారం రేపుతోంది. అతడు తిరిగి రాజస్థాన్ రాయల్స్ తరఫున ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో తిరిగి అడుగు పెడుతున్నాడా అన్న అనుమానాలు రేకెత్తిస్తోంది. 2008లో ఐపీఎల్ ప్రారంభ ఎడిషన్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను విజేతగా నిలిపాడు సారథి షేన్‌వార్న్. తన స్పిన్ మాయాజాలంతో తిరుగులేని విజయాలు అందించాడు. చివరికి 2011లో ఐపీఎల్‌కు వీడ్కోలు పలికాడు. ఆడిన నాలుగు సీజన్లలోనే వార్న్ 50 వికెట్లు తీయడం గమనార్హం. ఈ వారంలో కీలకమైన ప్రకటన చేయాలని ఎదురుచూస్తున్నా. చాలా ఆత్రుతగా ఉన్నా. అవును అది ఐపీఎల్ 2018కి సంబంధించిందే! అని వార్న్ ట్వీట్ చేశాడు. అంతే.. వెంటనే అభిమానులు రాజస్థాన్ రాయల్స్‌కు కోచ్‌గా లేదా మార్గనిర్దేశకుడిగా రానున్నారా అని రీట్వీట్లు చేసేశారు. నిజంగానే ఆయన కోచ్‌గా వస్తే బాగుంటుందని చాలా మంది అభిమానులు కోరుకుంటున్నారు. అదే విషయాన్ని ట్వీట్లలో తెలియజేశారు. రెండేళ్ల నిషేధం తర్వాత ఐపీఎల్‌లో అడుగుపెడుతున్న రాజస్థాన్ రాయల్స్ వేలంలో నాణ్యమైన ఆటగాళ్లను ఎంపిక చేసింది. ఆస్ట్రేలియా సారథి స్టీవ్‌స్మిత్‌ను అట్టిపెట్టుకుంది. ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్‌ను రూ.12.50 కోట్లు, బౌలర్ జయదేవ్ ఉనద్కత్‌ను రూ.11.50 కోట్లు, కుర్రాడు సంజు శాంసన్‌ను రూ.8 కోట్లు, జోఫ్రా ఆర్చర్‌ను రూ.7.2 కోట్లు, కర్ణాటక బౌలర్ కృష్ణప్ప గౌతమ్ రూ.6.2 కోట్లు పెట్టి కొనుగోలు చేసింది. కృష్ణప్ప కనీస ధర రూ.20 లక్షలుగా 31 రెట్లు అధికంగా ధర పెట్టి కొనడం విశేషం. స్టీవ్‌స్మిత్ లేదా అజింక్య రహానెను సారథిగా ఎంపిక చేసే అవకాశాలున్నాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·